మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | సోమవారం | 21.09.2026 | సంపుటి : 01 | సంచిక : 262 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | MONDAY | 21.09.2026 | Volume : 01 | Issue :262 | Pages : 12 | Cost : 2/-

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

ప్రకృతితో మమేకమైన అభివృద్ధికే భవిష్యత్తు

గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు పడాలి

అభివృద్ధి ఆగకూడదు.. పర్యావరణానికి గాయం చేయకూడదు

బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభంలో సీఎం చంద్రబాబు

చంద్రబాబుకు మరో నగరం నిర్మించే అవకాశం: కర్ణాటక సీఎం డీకే



**బెంగళూరు , సెప్టెంబర్ 20:** ప్రకృతికి ప్రాధాన్యమిస్తూ భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఇల్లూ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రం కావాలని, అప్పుడే సాధారణ విద్యుత్ ఉత్పత్తిపై భారం తగ్గనుందని అన్నారు. ఆదివారం బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన విస్తా స్పేసెస్ ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్మించిన 'ది ఎర్త్ సెంటర్' భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి ఎర్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ ది ఎర్త్ సెంటర్‌ను నిర్మించారు. సుస్థిర నిర్మాణం, ప్రకృతి అనుసంధానం, రీ సైకిల్ చేసిన పదార్థాల వినియోగం వంటి అంశాలకు ఈ భవనంలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ భవనం ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం చంద్రబాబు మిగతా2లో...




## ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు

● పశ్చిమ బెంగాల్‌లో 38.2 లక్షల అప్పీళ్లలో 22.2 లక్షలు తొలగించిన ఓటర్లవే ● విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చిన ట్రిబ్యునళ్లు : కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 20:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సందర్భంగా తొలగించిన ఓటర్లలో 82 శాతం మంది తమ పేర్లను తిరిగి చేర్చాలని అప్పీల్ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం.. సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎన్నికల జాబితా నుంచి పేర్ల తొలగింపు, తిరిగి చేర్పు ప్రక్రియపై కొనసాగుతున్న న్యాయపరమైన పరిశీలనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఎన్నికల సంఘం సమర్పించిన గణాంకాల ప్రకారం.. ప్రత్యేక ట్రైబ్యునళ్ల ముందు మొత్తం 38.2 లక్షల అప్పీళు దాఖలయ్యాయి. వీటిలో 22.2 లక్షల అప్పీళ్లు ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన నిర్ణయాలకు వ్యతిరేకంగా దాఖలైనవే. సవరణ ప్రక్రియలో తొలగించి విచారణకు ఉంచిన 27 లక్షల మంది ఓటర్లతో పోలిస్తే ఇది సుమారు 82 శాతానికి సమానం. మరోవైపు, ఓటర్లను జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ కనీసం 16.1 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. ఈ అప్పీళ్లను మిగతా2లో...

## అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

ఎన్నికల కమిషనర్ సంధు, ఆర్మీ మాజీ చీఫ్ ద్వివేది, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు కూడా

జాబితాలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎంపీ సిబల్ తదితర ప్రముఖులు



2లో

## దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌దే...

ఆ భూములకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం

విషప్రచారాన్ని నమ్మొద్దు : రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** దళిత, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దళితులకు సంబంధించిన అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోబోదని భరోసా ఇచ్చారు. దళితుల భూములకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోందని తెలిపారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిగతా2లో...

## ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

● అజీజ్‌నగర్ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

● కేటీఆర్ లీజు డ్రామాలు, బినామీ ఆస్తుల బాగోతం

● కాంగ్రెస్ క్షేత్రస్థాయి పర్యటనలు..రాజకీయ ఉద్రిక్తతలు



**మొయినాబాద్, సెప్టెంబర్ 20:** తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందని, అజీజ్‌నగర్‌లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో అనేక అక్రమాలు, రేవ్ పార్టీలు జరిగాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'ఫామ్‌హౌస్ ఫైల్స్' నడుస్తున్నాయని, రంగనాయక సాగర్ నుంచి మొదలుపెట్టి ఎర్రవెల్లి, జన్వాడ, అజీజ్ నగర్ వరకు ఉన్న ఫామ్‌హౌస్‌ల బాగోతాలను ప్రజల మిగతా2లో...



2లో

## ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

## కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు



**హైదరాబాద్: సెప్టెంబర్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మిగతా2లో...

## నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

- 1500 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- రేపు కాకినాడలో జనసేన ఎన్నికల సన్నాహక సమావేశం



2లో

## నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత



**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆదివారం కొడంగల్‌లో నిర్వహించిన 'పాంచజన్య మిగతా2లో...

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. నగరాలు పూర్తిగా కాంక్రీట్‌మయంగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే విధానం వస్తోందన్నారు. కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణహిత నిర్మాణాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు వేయాలని సూచించారు. భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి సాగాలని స్పష్టం చేశారు.

**పర్యావరణ సమస్యలను అధిగమిద్దాం**

వాతావరణ మార్పులతో కలిగే దుష్పరిణామాలు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య కాదని, ఇప్పటికే మన ముందున్న సవాల్ అని చంద్రబాబు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. భవన నిర్మాణాల్లో నెట్ జీరో విధానాన్ని అవలంబించాలని, సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యమివ్వాలని, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తను కంపోస్టుగా మార్చడంతోపాటు రీయూజ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ది ఎర్త్ సెంటర్ నిర్మాణం జరిగిందని కొనియాడారు. ఇలాంటి పర్యావరణహిత భవనాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. దశాబ్దాలుగా నగరాల అభివృద్ధి గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా సాగిందని... ఇకపై గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజనరేటివ్ గ్రోత్ విధానాలు అవసరమని సూచించారు. స్వచ్ఛమైన విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేలా భవనాలను రూపొందించాలని సూచించారు. ప్రతి ఇంటి పైకప్పును ఒక పవర్ ప్లాంట్‌గా మార్చవచ్చని, ప్రతి నీటి చుక్కను తిరిగి వినియోగించుకోవచ్చని, ప్రతి వ్యర్థ ప్రవాహాన్ని ఒక వనరుగా మార్చుకోవచ్చన్నారు. నీటిని, నేలను కాపాడటం అంటే సంపదను సృష్టించడమేనన్నారు. వ్యవసాయంలో జీరో బడ్జెట్ నేచరుల్ ఫార్మింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఇదే స్ఫూర్తిని పట్టణాభివృద్ధిలోనూ అవసరమని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 'ది ఎర్త్ సెంటర్' ప్రాజెక్టును రూపొందించిన రఘువీర్ వీరమాచినేని, ప్రవీణ్‌కుమార్, విస్టా స్పేసెస్ బృందం, వెంకరమణన్ అసోసియేట్స్ ప్రతినిధుల్ని చంద్రబాబు అభినందించారు.

**అమరావతి ల్యాండ్ పూలింగ్ అద్భుతం: డీకే ప్రశంసలు**

మరావతిలో అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీంపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. ది ఎర్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో వివిధ ప్రాంతాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, కొత్త నగరాలు, కొత్త ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ ప్రస్థానంలో ఎదురయ్యే ఇబ్బందులకు చంద్రబాబు అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీం మార్గనిర్దేశం చేసిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌ను చంద్రబాబే తొలిసారి అమలుచేశారని ప్రశంసించారు. ఈ విధానాన్ని చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో భూములిచ్చిన వారిని భాగస్వాములను చేయడమనేది చాలా మంచి ఆలోచనగా పేర్కొన్నారు. చంద్రబాబు ముందుచూపు, నిబద్ధత కలిగిన నేత అని కొనియాడారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబుదే కీలక భూమిక అన్నారు. మరో అందమైన అమరావతి నగరం నిర్మించే అవకాశం ఆయనకు దక్కిందన్నారు. బెంగళూరు పరిధి దాటి అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ 1.4 కోట్ల మంది జనాభా ఉంటే... 1.3 కోట్ల వాహనాలు ఉన్నాయని చెప్పారు. ఇక్కడి రోడ్లను మరింత బలోపేతం చేయాల్సి ఉందన్నారు. దక్షిణ భారత్‌లో మేధస్సుకు కొదవలేదన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది కీలకమన్నారు. సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన భవన నిర్మాణానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విస్టా స్పేసెస్ జాయింట్ ఎండీ రఘువీర్ వీరమాచనేని, శ్వేత, రవికుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

(మొదటి పేజీ తరువాయి)

పేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నో చారిత్రాత్మక మైన నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములిచ్చి ఆ భూమిపై హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూపంపిణీ, సుమారు రెండు లక్షల ఎకరాల పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు.

**భూమిలేని పేదలకు హక్కులు కల్పించాం**

భూమిలేని పేదలకు భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని విమర్శించారు. 'దళితులకు సంబంధించిన ఒక అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' మంత్రి భరోసా ఇచ్చారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని స్పష్టం చేశారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ... విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

(మొదటి పేజీ తరువాయి)

ముందుంచు తున్నామని తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ నేతలు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో పర్యటించి, ఫామ్‌హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజీజ్‌నగర్‌లోని ఆ ఫామ్‌హౌస్ అసైన్డ్ భూమి అని, 111 జీఓ పరిధిలో ఉన్న ఆ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకునే అధికారం రోహిత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరోజు ఆగర్భ శ్రీమంతులం అంటారని, మరొక రోజు తమకు హైదరాబాద్‌లో ఇల్లు కూడా లేదని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్.. సత్యం రామలింగరాజు కంపెనీ భూముల్లో ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, నార్సింగిలో ఉంటున్నానని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కేటీఆర్ బావమర్ది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో ఈగల్ ఫోర్స్ దాడులు చేసి ఏం జరిగిందో అందరికీ తెలుసని, అమెరికాలో చదువుకుని వచ్చి కేటీఆర్ తెలంగాణలో నేర్పిన సంప్రదాయం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చిలో పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో డ్రగ్స్ వ్యవహారం బట్టబయలైందని తెలిపారు. అక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ తాగినట్టు తేలిందని, పైలట్ రోహిత్ రెడ్డి తమ్ముడు రితేష్ రెడ్డి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు చెందిన కేదార్ అనే వ్యక్తికి రూ.25 లక్షలు చెల్లించారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ కేదార్ 2025లో దుబాయ్‌లో డ్రగ్ ఓవర్ డోస్‌తో మరణించాడని తెలిపారు. నార్త్ ఇండియాకు చెందిన ఆ వ్యక్తులతో వారికి ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్, రేవ్ పార్టీలకు అడ్డాలుగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తన ఫామ్‌హౌస్‌ను ప్రదీప్ రెడ్డి పేరు మీద రాయించి, ఆ భూములను తన భార్య, అత్త కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్చుకున్నారని ఆరోపించారు. ఫామ్‌హౌస్ దందాల అసలు బాగోతం తెలంగాణ ప్రజలకు తెలియాలనే తాము క్షేత్రస్థాయి పర్యటనలకు వచ్చామని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని ఫామ్‌హౌస్‌ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకుల అసలు బండారం త్వరలోనే ప్రజల ముందు పూర్తిగా బయటపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసుల బందోబస్తు**

షాబాద్ మండలం మద్దూర్ గ్రామ శివారులోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసులు ఆదివారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్కడికి వస్తారన్న సమాచారంతో ఇన్‌స్పెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు ఫామ్‌హౌస్ వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారు. అయితే ఈ సమయంలో కాంగ్రెస్ నేతలు ఎవరూ అక్కడికి రాకపోవడంతో పోలీసులు తిరిగి షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.

# ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ నేతలు కెసిఆర్ ఫాంహౌస్ భూముల సందర్శనకు వెళ్లడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. "ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?.. అధికార పార్టీ నేతలు అక్కడికి వెళ్లడమేంది?.. ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి వెళ్లే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎవరిచ్చారు?.. పాంహౌస్‌లో సర్కార్ భూములుంటే తక్షణమే వాటిని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది.. ఆ విషయాన్ని వదిలేసి ఈ రాజకీయ డ్రామాలేంది?" అని మండి పడ్డారు. కెసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ నేతలు రూ.లక్ష కోట్ల భూదోపిడీ చేసినట్లు ఆధారాలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు భయపడి కాంగ్రెస్ పార్టీ అనర్హత కేసులో స్టే కోసం సుప్రీంకోర్టుకు వెళ్లిందని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలొస్తే కాంగ్రెస్‌ను రాజకీయ ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ట్రైసైకిల్స్, ఫాగ్ మిషన్స్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్‌లో చెత్త సేకరణ కోసం ప్రతి డివిజన్‌కు ఒక ట్రై సైకిల్‌ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నా మన్నారు. రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు మొదలు కాబోతున్నాయన్నారు. రూ.80 యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులు చేపట్టబోతున్నామన్నారు. 16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులను ప్రారంభించబో తున్నామన్నారు. కాంగ్రెస్ నేతల ఫాంహౌజ్ సందర్శన పెద్ద జోక్ అని అన్నారు. ప్రైవేట్ భూములను సందర్శించడానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులకు అధికారం ఎక్కడిదన్నారు. ఫాంహౌస్‌లో ప్రభుత్వ భూములుంటే అధికారులను పంపి స్వాధీనం చేసుకోవాలని, వాటికి సంబంధించిన ఆధారాలను సిఎం బయటపెట్టాలన్నారు. 22ఏ జాబితాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏను తమకు అనుకూలంగా వాడుకున్నారన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు. ఉప ఎన్నికలో పోటీ బిజెపి, బిఆర్ఎస్ మధ్యనే ఉంటుందన్నారు. కాంగ్రెస్‌ను జనం అసహ్యించుకుంటున్నారన్నారు. దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యమన్నారు. వినాయుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని దానం నాగేందర్ గుర్తుంచుకొని జాగ్రత్త పడితే మంచిదన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యమన్నారు.

# ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు దాఖలు చేశారనే విషయాన్ని ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించలేదు.

**విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం చేర్పులు**

మొత్తం 38.2 లక్షల అప్పీళ్లలో సుమారు 1.2 లక్షల కేసులను మాత్రమే అప్పటికి ట్రైబ్యునళ్లు పరిష్కరించాయి. అంటే మొత్తం అప్పీళ్లలో 3.1 శాతం కేసులపై మాత్రమే నిర్ణయం వెలువడింది. ఏప్రిల్‌లో ట్రైబ్యునళ్లు అప్పీళ్ల విచారణ ప్రారంభించాయి. కోర్టుకు సమర్పించిన అనుబంధ గణాంకాల ప్రకారం.. విచారణ పూర్తయిన అప్పీళ్లలో 93 శాతం కేసుల్లో ఓటర్లను తిరిగి ఎన్నికల జాబితాలో చేర్చారు.

**లక్షలాది ఓటర్లపై సవరణ ప్రభావం**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టారు. ఫిబ్రవరిలో విడుదలైన తుది జాబితాలో తొలుత 61 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు చేర్చబడలేదు. అనంతరం అనుబంధ జాబితాలు, విచారణ ప్రక్రియ ద్వారా సుమారు 60 లక్షల అనుమానాస్పద, పెండింగ్ కేసులను పరిశీలించే ప్రక్రియ కొనసాగింది. ఏప్రిల్ 6 నాటికి సుమారు 91 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడ్డాయని నివేదికలు పేర్కొన్నాయి. ఇది సవరణ ప్రారంభానికి ముందు ఉన్న పశ్చిమ బెంగాల్ మొత్తం ఓటర్ల సంఖ్యలో దాదాపు 11.9 శాతం. దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తొలగింపుల ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడిందా అనే అంశంపైనా పలు విశ్లేషణలు వెలువడ్డాయి.

# అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్నికల సంఘం పలువురు పౌరులతో పాటు ప్రముఖుల పేర్లను ఎడాపెడా తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రధాన లక్ష్యంగా 'సర్' నిర్వహించాల్సి ఉండగా, అది పూర్తిగా దారితప్పుతున్నట్టు కనిపిస్తున్నది. తాజాగా సాక్షాత్తూ ఎన్నికల కమిషనర్ ఎస్ఎస్ సంధు, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్, ఆయన భార్య క్యోకో జైశంకర్, బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి 'సర్' నోటీసులు జారీ అయ్యాయి. వీరు కాక, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, అతని కుటుంబ సభ్యులు, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, అతని కుటుంబం, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, అతని భార్య, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రంజన దేశాయ్, కుటుంబ సభ్యులు, ఎంపీ కపిల్ సిబల్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరు కాక ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, అతని కుటుంబ సభ్యులు, అద్వానీ కుమార్తె ప్రతిభా అద్వానీకి కూడా ఈసీ ఇప్పటికే నోటీసులు అందజేసింది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ప్రకాశ్ రాజ్, ఎంపీ రాఘవ్ చద్దా, న్యూఢిల్లీ ఎంపీ బాన్సురి స్వరాజ్, బీజేపీ ఢిల్లీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ సచ్‌దేవా తదితరులకు నోటీసులు జారీ అవ్వడం వివాదాస్పదమైంది.

# నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

**పిఠాపురం, సెప్టెంబర్ 20:** కేరళంలో చికిత్స అనంతరం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గానికి రానున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడంతో పాటు రూ.1500 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంగళవారం పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం ఆవరణలో నిర్వహించే బహిరంగ సభలో పవన్ ప్రసంగిస్తారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.

# నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత

(మొదటి పేజీ తరువాయి)

సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.."నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే కోడంగల్ వచ్చానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, రాష్ట్రంలో విద్యా బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

# తెలంగాణలో 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు..

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తెలంగాణలో విద్యార్థులకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు 13 రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ సెలవులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు వర్తిస్తాయి. సెలవులకు ముందు అక్టోబర్ 1 నుంచి 9 వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ఈ నెల 22 నుంచి రైతు రిజిస్ట్రేషన్..

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** రాష్ట్రంలో రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించ నున్నారు. రైతులు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసే శిబిరాలకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపింది.



విత్తనాలు, పత్తి, మొక్కజొన్న తదితర పంటల కొనుగోళ్లకు, ఎరువుల విక్రయాల కోసం, బ్యాంకుల ద్వారా రుణాల పొందేందుకు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు పొందేందుకురైతు ఐడీ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, భూమి వివరాలు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ వంటి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు తమకు కేటాయించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఇఓ) వద్ద లేదా సంబంధిత సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 22 నుంచి - 30 వరకు గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఫార్మర్ ఐడీ నమోదు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# దళిత జర్నలిస్ట్ ఫోరమ్ 11వ రాష్ట్ర సభలను విజయవంతం చేద్దాం

- సంక్షేమ పథకాల్లో దళిత జర్నలిస్ట్ లకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అక్టోబర్ 7న చలో సంగారెడ్డి
- సిద్ధిపేట జిల్లా జర్నలిస్ట్ నాయకులు పాకాల జాకబ్



**మద్దూరు సెప్టెంబర్ 20, ప్రజా వాణి,** అక్టోబర్ 7న సంగారెడ్డి పట్టణంలోని ఫంక్షన్ హాల్లో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగే 11వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేద్దాం అని సిద్దిపేట జిల్లా దళిత జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు పాకాల జాకబ్ అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోని దళిత జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత 11ఏళ్లుగా దళిత జర్నలిస్ట్ ల హక్కుల కోసం వివిధ రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న దళిత జర్నలిస్ట్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డిలో నిమజ్జనం ఎలా?

- వినాయకులకు మోక్షమా..? విగ్రహ ధ్వంసమా..?
- నిమజ్జన ఏర్పాట్లపై భక్తుల్లో ఆసక్తి.. అధికారుల ప్రణాళికపై చర్చ



**ప్రజావాణి సెప్టెంబర్ :20కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి: వినాయక నవరాత్రులు ముగింపు దశకు చేరుకోవడంతో కామారెడ్డి పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లపై అందరి దృష్టి పడింది. ఈసారి వినాయక విగ్రహాలకు ఎలాంటి నష్టం కలగకుండా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నిమజ్జన ప్రక్రియను నిర్వహించాల్సిన అవసరం ఉంది.నిమజ్జన మార్గంలో ఉన్న లోపాలను ముందుగానే గుర్తించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించినట్లు

విగ్రహాలు పగలకుండా చర్యలు అవసరం

భారీ విగ్రహాలను ట్రాక్టర్లు, వాహనాలపై తరలించే సమయంలోనే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జన ప్రదేశంలో క్రేన్ల సహాయంతో నెమ్మదిగా, నియంత్రితంగా నీటిలోకి దింపే విధానం ఉండాలి. విగ్రహాన్ని ఒక్కసారిగా నీటిలోకి తోసేయడం లేదా పడేయడం వల్ల చేతులు, తొండం, కిరీటం వంటి భాగాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది.

"నిమజ్జనం అంటే విగ్రహాన్ని ధ్వంసం చేయడం కాదు.. భక్తి భావంతో గణనాథుడికి వీడ్కోలు పలకడం" అనే విధంగా అధికారులు, ఉత్సవ కమిటీలు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

భక్తుల ప్రశ్న ఇదే...

కామారెడ్డిలో ఈసారి నిమజ్జనం పద్ధతి ఎలా ఉండబోతోంది?

విగ్రహాలకు పూర్తి రక్షణ కల్పిస్తారా?

క్రేన్లతో సురక్షితంగా నిమజ్జనం చేస్తారా?

లేక నిమజ్జనం పేరుతో విగ్రహాలు ధ్వంసమయ్యే పరిస్థితి వస్తుందా?

నిమజ్జనానికి ముందే మార్గాలు, వాహనాల రాకపోకలు, క్రేన్ల ఏర్పాటు, నీటిలో భద్రత, పోలీస్ బందోబస్తు తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణను అధికారులు ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.రాష్ట్రస్థాయిలోనూ ఈసారి నిమజ్జన మార్గాలు, రహదారులు, వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ సూచించిందివినాయకుడికి ఘనమైన వీడ్కోలు...విగ్రహానికి ఎలాంటి నష్టం లేకుండా నిమజ్జనం...ఇదే భక్తుల ఆకాంక్షలు

# దేవాంగ సంఘం జిల్లా విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం

- విద్య, చేనేత, సామాజిక రంగాల్లో సేవలకు గుర్తింపు
- శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానం





**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 20 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని రాజారాం నగర్‌లో దేవాంగ సంఘం, జిల్లా విద్యా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెనికి గంగామోహన్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ, చేనేత కార్యదర్శి కొంగి రాము, డైరెక్టర్ రేగుల కవిత, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పసుపుల రఘులను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెనికి గంగామోహన్ మాట్లాడుతూ.. దేవాంగ సమాజానికి చెందిన పలువురు వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. దేవాంగ యువత విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులను గుర్తించి సత్కరించడం యువతకు స్ఫూర్తినిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం అధ్యక్షుడు కామిని చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి గుపాల మధు, జిల్లా సభ్యుడు కొండుక రాజేందర్, జిల్లా విద్యా కమిటీ అధ్యక్షుడు గుపాల వినాయక్, పసుపుల రఘునాథ్, బోనికి రాములు, పసుపుల భూమేశ్వర్, కొంగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

- రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి






**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 4 (ప్రజావాణి)** ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్క్ పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని రెడ్డి సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి, వివిధ గ్రామాల రెడ్డి సంఘాల అధ్యక్షులు, నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు రెడ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8వ తేదీన ధర్నా చౌక్, ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు మండలంలోని రెడ్డి బాంధవ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఈసీ సభ్యులు కంకనాల శ్రీనివాస్ రెడ్డి, మండల రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ కేతిరెడ్డి మల్లారెడ్డి, ఈసీ సభ్యులు గురిజాల కిషన్ రెడ్డి, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, ఉప్పుల సంజీవ రెడ్డి, పండుగ ఎల్లారెడ్డి, గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు తూముకుంట తిరుపతి రెడ్డి, మిర్యాల కిషన్ రెడ్డి, ఒరేం శివా రెడ్డి, పండుగ రాజిరెడ్డి, కట్నాపెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.అలాగే నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, చల్ల నవీన్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, కేతిరెడ్డి నవీన్ రెడ్డి, తూముకుంట రాజేందర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల రెడ్డి సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# శాయంపేట మండల వాస్తవ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





**ప్రజావాణి శాయంపేట** మండల వాస్తవ్యులు,పార్టీ సీనియర్ నాయకులు దైనంపల్లి కరణ్ బాబు అనారోగ్యంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న తనని ఓదార్చారు అదేవిధంగా ప్రమాదవశాత్తు కాలికి గాయమై చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ దైనంపల్లి సుమన్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.అదే క్రమంలో ఆరెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు అంబరగొండ రాజేశ్వరరావు సతీమణి సుజాత మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శాయంపేట గ్రామ మాజీ అధ్యక్షుడు గాజె రాజేందర్, మండల మాజీ యువజన అధ్యక్షుడు మారపల్లి మోహన్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ,ఆరెపల్లి గ్రామానికి చెందిన నాయకులు మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.ద

# ఘనంగా రియాద్‌లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు






**రాయికల్; సెప్టెంబర్ 20(ప్రజావాణి)** సౌదీ అరేబియా తెలుగు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రియాద్‌లో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ 5వ విడత వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు సౌదీలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది తెలుగు కుటుంబాలు,తెలుగు సంఘాల ప్రతినిధులు, సాంస్కృతిక బృందాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాయబార కార్యాలయ రెండవ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గడ్డకు వేల మైళ్ల దూరంలో ఉంటూ కూడా తమ పిల్లలకు తెలుగు భాషను నేర్పిస్తూ ఇంత పెద్ద ఎత్తున భాషా దినోత్సవాన్ని నిర్వహించడం నిజంగా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సౌదీలోని తెలుగు సమాజం క్రమశిక్షణకు, ఐక్యతకు మారుపేరుగా నిలుస్తోందని, తెలుగు ప్రజలంతా ఇదే స్ఫూర్తితో ఐక్యంగా ఉండి సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు మల్లేశన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు భాషను, సంస్కృతిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రియాద్ విభాగ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ తెలుగు భాష కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. గ్రాంథిక భాషను వదిలి వ్యావహారిక తెలుగును మనకు అందించిన ఆయన కృషిని స్మరించుకోవాలని అన్నారు. విదేశాల్లో జీవిస్తున్న తెలుగు ప్రజలు ఒకరికొకరు అండగా నిలవాలని, కష్టాల్లో ఉన్నవారికి సహాయం అందిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా విభాగ అధ్యక్షురాలు శర్వాణి విద్యాధరాణి మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు కుటుంబాలు ఒకే వేదికపై కలిసి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో జిద్దా విభాగ అధ్యక్షుడు అంజాద్ ఆలపించిన అందమైన పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, జానపద గీతాలు, సంగీత విభావరి అందరినీ అలరించాయి. చివరగా తెలుగు సంప్రదాయ రుచులతో ఏర్పాటు చేసిన విందు భోజనం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సౌదీలో ఉన్నప్పటికీ స్వదేశంలో పండుగ జరుపుకున్న అనుభూతి కలిగిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రధాన బృందం, నిర్వహణ బృందం, సేవా బృందం, సాంస్కృతిక బృందాలు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన తెలుగు కుటుంబాలకు రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ, ప్రధాన బృంద సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా టీచర్స్ కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

- ఏడో రోజు ప్రత్యేక పూజలు.. ఘనంగా అన్నప్రసాద వితరణ..
- ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించిన కౌన్సిలర్లు తోట జ్యోతి, జిల్లేపల్లి నాగేశ్వరరావు..



**కోదాడ, సెప్టెంబర్ 20/ ప్రజావాణి** "మట్టి విగ్రహాలను పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే ఆదర్శవంతమైన ఉద్దేశంతో స్థానిక టీచర్స్ కాలనీలో నిర్వహిస్తున్న రెండో వార్షికోత్సవ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు కాలనీలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ అన్నప్రసాద వితరణ మహోత్సవంలో 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీనివాస్, 20వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్టి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి, సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నందుకు గణేష్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు కోడుమూరి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు చెన్నకేశవరావుతో పాటు కమిటీ సభ్యులను కౌన్సిలర్లు ప్రత్యేకంగా అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.

# ప్రేమ, ఈర్ష్యతో యువతి హత్య.. ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం

- గోదావరిఖని యువతి మృతి కేసును ఛేదించిన పోలీసులు.. ఇద్దరు నిందితుల అరెస్ట్




**మన సమగ్ర ప్రజావాణి రామగుండం సెప్టెంబర్ 20గోదావరిఖని, సెప్టెంబర్ 20:** గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన యువతి అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. ప్రేమ, ఈర్ష్య నేపథ్యంలో యువతిని హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్ జెట్టి నవీన్ కుమార్ (38), సింగరేణిలో ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న బొమ్మకంటి రవికుమార్ (35)ను పోలీసులు అరెస్ట్ చేశారు.

ప్రేమ వ్యవహారమే హత్యకు కారణం!

పోలీసుల వివరాల ప్రకారం.. నవీన్ కుమార్‌కు గతంలోనే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2022లో సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న యువతితో అతనికి పరిచయం ఏర్పడి, అది ప్రేమ సంబంధంగా మారింది. యువతి అనంతరం హైదరాబాద్‌లోని ఓయూ పరిధిలో బీటెక్ మైనింగ్ చదువుతున్న సమయంలో శిక్షణ కోసం గోదావరిఖనికి వచ్చింది. ఈ క్రమంలో ఆమెకు బొమ్మకంటి రవికుమార్‌తో పరిచయం ఏర్పడింది.యువతి తనకు దూరంగా ఉంటూ రవికుమార్‌తో సన్నిహితంగా మెలగడాన్ని నవీన్ కుమార్ తట్టుకోలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో యువతిని హత్య చేయాలని ముందస్తుగా పథకం రచించినట్లు వెల్లడించారు.

పురుగుల మందు బలవంతంగా తాగించి హత్య

సెప్టెంబర్ 12న విధులు ముగించుకుని ఆటోలో వెళ్తున్న యువతిని ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్స్ వద్ద నవీన్ తన కారులో ఎక్కించుకున్నాడు. అనంతరం వివిధ ప్రాంతాల్లో కారులో తిప్పుతూ ఆమెతో గొడవపడి, ముందుగా సిద్ధం చేసుకున్న పురుగుల మందును బలవంతంగా తాగించినట్లు పోలీసులు తెలిపారు.యువతితో బలవంతంగా సూసైడ్ నోట్ రాయించి, ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యువతి అపస్మారక స్థితికి చేరుకున్నప్పటికీ వెంటనే ఆసుపత్రికి తరలించకుండా జాప్యం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం

యువతి తండ్రికి ఆమె ఫోన్ నుంచే కాల్ చేసి, ఆత్మహత్యకు పాల్పడినట్లు నమ్మించే ప్రయత్నం చేశాడని పోలీసులు తెలిపారు. అనంతరం రాత్రి సమయంలో యువతిని ఇంటికి తీసుకెళ్లి, ఆమె తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడి నుంచి నవీన్ కుమార్ పరారైనట్లు వెల్లడించారు. చికిత్స పొందుతూ మరుసటి రోజు యువతి మృతి చెందింది.

ఆధారాల ధ్వంసానికి యత్నం

నేరం బయటపడుతుందనే భయంతో నిందితుడు కారును కడగడం, సూసైడ్ నోట్, పురుగుల మందు బాటిల్, మొబైల్ సిమ్‌లను తొలగించడం వంటి చర్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌కు పారిపోయినట్లు వెల్లడించారు.

సాంకేతిక ఆధారాలతో నిందితుల అరెస్ట్

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీలు, కాల్ డేటా, కాల్ రికార్డింగ్స్ తదితర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించారు.

ప్రధాన నిందితుడు నవీన్ కుమార్‌ను గోదావరిఖని బ్రిడ్జి, గంగానగర్ ప్రాంతంలో, మరో నిందితుడు రవికుమార్‌ను ఓసీపీ-5 మైన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రవికుమార్‌పై ఆరోపణలపైనా దర్యాప్తు

మృతురాలు శిక్షణ కోసం గోదావరిఖనికి వచ్చిన సమయంలో రవికుమార్ ఆమెతో పరిచయం పెంచుకుని, ఆమె ఇష్టానికి విరుద్ధంగా శారీరక సంబంధానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. అలాగే మృతురాలు సింగరేణి అధికారులకు సమర్పించిన దరఖాస్తు, అందులోని ఆరోపణలు, అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరుగుతోందని వెల్లడించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు

- నేరానికి ఉపయోగించిన ఎకోస్పోర్ట్ కారు
- నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు
- ట్యాబ్

# ఉచిత వీదీమీ సీటు సాధించిన వినాయకపురం దళిత విద్యార్థి మణిదీప్‌కు BRS నాయకుల ఘన సన్మానం

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 20(మన సమగ్ర ప్రజా వాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన దళిత (SC మాల) విద్యార్థి కొయ్య మణిదీప్ ఎంబీబీఎస్ (MBBS) ఉచిత సీటు సాధించి రికార్డు సృష్టించాడు. శ్రీనివాస్, లక్ష్మిల కుమారుడైన మణిదీప్, నీట్–2026 (NEET–2026) ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 1,59,399 ర్యాంకు, స్టేట్ మెరిట్ విభాగంలో 3,007 ర్యాంకు సాధించి నాగర్ కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు కైవసం చేసుకున్నాడు.
ఈ సందర్భంగా ఆదివారం వినాయకపురం గుడ్ సపోర్ట్ ఎవాంజికల్ లూథరన్ చర్చి మందిరంలో అశ్వారావుపేట మండల దీ=ూ పార్టీ ఆధ్వర్యంలో మణిదీప్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చర్చి సంఘ సభ్యుల ఘన స్వాగతం, ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థిని శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి



ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ విద్యార్థి మణిదీప్‌తో వీడియో కాల్ ద్వారా మాట్లాడి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే దీ=ూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడుతూ, మణిదీప్ విజయం అశ్వారావుపేట మండలానికే గర్వకారణమని, ప్రతిభావంతులైన విద్యార్థులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు శ్రీనివాస్, లక్ష్మి మరియు దీ=ూ నాయకులు ఉదయ జ్యోతి, కాసాని చంద్రమోహన్, జుజ్జూరి శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ మాట్లాడుతూ.. దేవుని దయ, తల్లిదండ్రుల త్యాగం, గురువుల కృషి వల్లే మణిదీప్ ఈ స్థాయికి చేరాడని కొనియాడారు. పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపించిన మణిదీప్‌ను ఆదర్శంగా తీసుకుని మరికొందరు విద్యార్థులు ముందుకు రావాలని, భవిష్యత్తులో గొప్ప వైద్యుడిగా ఎదిగి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు జక్కుల రాంబాబు, మోటూరి మోహన్, ఆరేపల్లి గోవిందం, జక్కుల నాగేశ్వరావు, ఉప్పల ప్రసాద్, కౌలూరి నరేష్, కాటూరి నాగు, ఉప్పల మురళి, తగరం జగన్నాథం, తూంపాటి రమేష్, బంతు శ్రీనివాస్, దైవజనులు బెంజిమెన్, స్థానిక సంఘ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ మండల కన్వీనర్ గా బుడమ వెంకన్న




**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 20 ప్రజావాణి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కురవి మండల కన్వీనర్ గా బుడమ వెంకన్న ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యవర్గ సమావేశంలో కురవి గ్రామానికి చెంది నాలుగు దశాబ్దాలుగా సిపిఐ లో పని చేస్తూ,సొసైటీ డైరెక్టర్ గా పనిచేసి, రైతు సంఘం మండల అధ్యక్షులుగా పనిచేస్తున్న బుడమ వెంకన్న ను పార్టీ కన్వినర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరావు కి, పార్టీ మండల నాయకత్వానికి ధన్యవాదములు తెలియజేసారు మండలంలో బలమైన ప్రజా పోరాటాలు నిర్మిస్తూ, పార్టీ విస్తరణకు తోడ్పడతానని అన్నారు

# దమ్మపేటలో రూ. 5.6 లక్షల భూమి పట్టా మోసం

**దమ్మపేట, సెప్టెంబర్ 20(మన సమగ్ర ప్రజావాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజక వర్గం లోని దమ్మపేట గ్రామానికి చెందిన అత్తులూరి వెంకట రామారావు అనే వ్యక్తి నుండి వ్యవసాయ భూమికి పట్టా చేయిస్తానని నమ్మబలికి మోసం చేసిన ఘటన దమ్మపేట మండలంలో చోటుచేసుకుంది. కొత్తపల్లి సురేష్ ,బొంతల శంకర్ అనే ఇద్దరు వ్యక్తులు బాధితుడిని మాయమాటలు చెప్పి, రెవెన్యూ అధికారులతో తమకు పరిచయాలు ఉన్నాయని, తక్కువ సమయంలోనే భూమికి పట్టా చేయించి ఇస్తామని నమ్మించారు. దీనిని నమ్మిన బాధితుడు వారు అడిగిన విధంగా ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా దశలవారీగా మొత్తం రూ. 5,60,000/- (ఐదు లక్షల అరవై వేల రూపాయలు) వారి ఖాతాలకు పంపించారు. డబ్బులు తీసుకున్న తర్వాత కూడా పట్టా చేయించకుండా కాలయాపన చేస్తూ, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతుండటంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.







బాధితుడి ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆన్ లైన్ లావాదేవీల ఆధారంగా నిందితుల బ్యాంక్ ఖాతాలను పరిశీలిస్తున్నట్లు, నిందితులైన కొత్తపల్లి సురేష్, బొంతల శంకర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. భూముల పట్టాలు, ప్రభుత్వ పనుల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దమ్మపేట పోలీసులు సూచించారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక పూజ

**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 20 ప్రజావాణి:** కురవి మండల కేంద్రంలోని గణపతి నవరాత్రుల సందర్భంగా బిల్డింగ్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్--రమాదేవి దంపతులు స్థానిక వార్డు సభ్యురాలు అవిరె సంధ్య--దామోదర్ దంపతులు, కొదుమూరి శ్రీనివాస్--నవ్యశ్రీ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అవెరా మోహన్ రావు గణపతికి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు కాలనీవాసులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి** ఈరోజు మంథని మున్సిపల్ రావుల చెరువుకట్టలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు లిమాట్లాడుతూ మా నియోజకవర్గ ప్రజలందరికీ, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా వాసులందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరీ శుభాకాంక్షలు తెలియజేస్స ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా సంకల్పంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకెళ్తూ ముందుకు నడిపిస్తున్నాం ఈరోజు సంక్షేమంతో పాటు అభివృద్ధిని ఈ ప్రయత్న భాగంలోనే మొన్న ఈ



మధ్య గౌరవ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి చాలామందికి రేగులరైజేషన్ చేయడం జరిగింది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకంగా మా ప్రాంతం గోదావరిఖని మంచిర్యాల్ మందమర్రి గాని అదేవిధంగా కొత్తగూడెం గాని ఇల్లందు గాని ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి మరియు ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెనివెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి గారు బట్టి విక్రమార్క ఆదేశించడం జరిగింది వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇంకా కూడా సింగరేణి కార్మికులకు గాని ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి కార్యక్రమం ఎక్కడ కూడా విఘ్నం కలగకుండా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సమావేశం అనే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆ గణేశుని ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి రాష్ట్ర కల్యాణం గురించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వరికోల్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 20, ప్రజావాణి పత్రిక:** వరికోల్‌కు చెందిన కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# దేవేందర్‌నగర్ కాలనీలో ఘనంగా కూచిపూడి నాట్యం,అన్నప్రసాద వితరణ

- శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు

**మేడిపల్లి సెప్టెంబర్ 20( మన ప్రజావాణి)** దేవేందర్‌నగర్ కాలనీలో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా అక్షర,చైత్రలు కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం అన్నదాత రేపాల మణిదీప్,స్వప్న సాయి, బోడ దివ్య బాలరాజు,పాతకోటి దేవరాజు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదానం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతను సామాజిక,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు,భారతీయ సంస్కృతి,సంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి,దయ్యల అలివేలు,శ్రీనివాస్,





యూత్ సభ్యులు జోగు నరేష్,మైల మల్లేష్,హనుమంతుల రాజు, బండ మహేందర్,తుప్పతి నరేష్,దయ్యాల సాయి,బండ రవీందర్,జోగు రమేష్,మరాటి చంద్ర ప్రసాద్,దయ్యాల క్రాంతి



కుమార్,మరాటి యశ్వంత్,జెట్ట శివ,గుడు గుండ్ల అనీల్ కుమార్,రేగు కుమార్,సాయి తేజ,బండ మోక్షిత్,రేవంత్,సుశాంత్ యూత్ సభ్యులు,కాలనీ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.
- జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు ఎలుగుబెల్లి నాగరాజుని పరామర్శించిన నల్లమోతు సిద్ధార్థ





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 20** మిర్యాలగూడ పట్టణానికి చెందిన బీ.ఆర్.ఎస్ నాయకులు ఎలుగుబెల్లి నాగరాజు కు రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణంలోని వర్షిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న సిద్ధార్థ,నాగరాజు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి. ఇలియాస్ ఖాన్,సందేశీ అంజన్ రాజు,యర్రమళ్ళ దినేష్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎండి. గయాస్,షైక్ మస్తాన్,తుమ్మల ఫణి కుమార్,రమావత్ వినోద్‌నాయక్,యూనుస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణం

- అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..
- ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవరెడ్డి





**అమీన్పూర్, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమీన్పూర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ యువ నాయకుడు గోక అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చందానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ పురోహితులు సాయి పంతులు ఆధ్వర్యంలో శ్రీనివాస స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనిరుద్‌రెడ్డి దంపతులు కల్యాణ వేడుకలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన కల్యాణోత్సవంతో ఓడీఎఫ్ కాలనీ భక్తిభావంతో మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీవాసులతో మమేకమై వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిపో వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ఏర్పాటు

- ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం ఏర్పాటు



**మేడిపల్లి సెప్టెంబర్ 20( మన ప్రజావాణి)** ఉప్పల్ డిపో వద్ద ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం,వారి హక్కుల పరిరక్షణ లక్ష్యంగా మేడ్చల్ జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి బెజ్జల కృష్ణమూర్తి అధ్యక్షుతన నూతన ఆటో యూనియన్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ జెండాను రాష్ట్ర ఎఐటియుసి అధ్యక్షుడు ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పార్కింగ్,ట్రాఫిక్, ప్రయాణికుల రవాణా తదితర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సౌకర్యాలు అందేలా కృషి చేయడంతో పాటు,వారి హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో మీటర్ ఛార్జిలను పెంచాలని అక్రమంగా నడుపుతున్న ఓలా, ఉబెర్ క్యాబ్ లను అరికట్టి ప్రభుత్వము ద్వారా ఒక యాప్ తీసుకొచ్చి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.కార్మికులందరు ఐక్యమైత్యంతో ఎఐటియుసి యూనియన్ ద్వారా ముందు కెలుకుతూ సంఘటితంగా పోరాడి ఆటో కార్మికుల డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్,దండు రమేష్,ఐలయ్య,మదార్, బాపిరాజు,ఏఐటీయూసీ నాయకులు బాలు,ఆటో యూనియన్ ప్రతినిధులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 20వ యజ్ఞ మహోత్సవం శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని హెచ్‌బీ కాలనీ డివిజన్ ఫేజ్-1 గ్రౌండ్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ యజ్ఞ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణుల సాంప్రదాయాలు, కళలు, వృత్తి నైపుణ్యాలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేసోజు లక్ష్మీనారాయణ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సద్గుణ చారి, కేసోజు శ్రీనివాస చారి, సమ్మని మురళీ చారి, శ్యాంసుందర్ చారి, సమ్మని సత్యనారాయణ చారి, మునుగంటి రాంప్రదీప్, అమ్మనబోలు శ్రీనివాస చారి, బ్రహ్మచారి, పాండు చారి, శంకర్, వెంకటాద్రి, వాసుచారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విహారిక కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్.. భక్తులకు అన్నదానం





**మేడిపల్లి సెప్టెంబర్ 20 ( మన ప్రజావాణి)**విహారిక కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్, కాలనీ అధ్యక్షులు స్వర్ణలత రమణారెడ్డి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు,యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 20 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువును జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు ఆదివారం రోజు పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలు , పారి శుద్ధ్యం , విద్యుత్ , తాగునీరు , బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని , ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పొలంలో ఫామ్ ఫండ్ ఉంటే.. కరువుకు చింత లేదు!

**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** "ఇకపై రైతు ఆకాశం వైపు చూడాల్సిన పని లేదు, తన పొలంలోనే తన నీటి భద్రతను తానే ఏర్పాటు చేసుకోవచ్చునని" మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి పేర్కొన్నారు. వాతావరణం అనిశ్చితంగా మారిన వేళ కురిసిన వర్షపు నీటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకమే పంట సంజీవని కుంట (ఫామ్ ఫండ్) అని ఆయన తెలిపారు.పంట పొలంలోనే ఫామ్ ఫండ్ ను తవ్వుకోవడం వల్ల రైతుకు కలిగే మేలు అంతా ఇంతా కాదని ఆయన వివరించారు. పంటకు పూత, గింజ తయారయ్యే కీలక దశలో వర్షం అందకపోతే రైతు తీవ్రంగా నష్టపోతాడు. అలాంటి సమయంలో ఈ ఫామ్ ఫండ్ లో నిల్వ ఉన్న నీటితో ఒక్క తడి ఇస్తే చాలు ఎండిపోతున్న పంట తిరిగి బతుకుతుందని, దీంతో దిగుబడి 30 నుంచి 40 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.అంతేకాకుండా ఈ ఫామ్ ఫండ్ లోని నీరు నెమ్మదిగా భూమిలోకి ఇంకడం వల్ల 200 నుంచి 300 మీటర్ల పరిధిలోని బోర్లు, బావుల్లో నీటి మట్టం 2 నుంచి 3 మీటర్ల వరకు పెరుగుతుందని, భూమిలో తేమ శాతం పెరిగి రెండో పంటకు కూడా ఆసరా అవుతుందని వివరించారు.ఈ పంట సంజీవని కుంట(ఫామ్ ఫండ్)కేవలం నీటి గుంత మాత్రమే కాదని, అది ఆదాయపు వనరు అని ఆయన పేర్కొన్నారు. ఈ కుంటలో 6 నెలల పాటు నీరు నిలిచి ఉంటుందని, అందులో చేప పిల్లలను



వదిలితే పెద్దగా మేత ఖర్చు లేకుండానే 20 వేల నుంచి 30 వేల రూపాయల వరకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. అలాగే కుంట తవ్విన మట్టితో ఏర్పడిన గట్టుపై నేపియర్ గడ్డి, సొర, బీర, కాకర వంటి కూరగాయలు పండించవచ్చని, ఇది పశువులకు మేతగా, ఇంటి అవసరాలకు, మార్కెట్లో అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. వేసవిలో పశువులు, గొర్రెలు, మేకలకు తాగునీటి కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పని లేకుండా ఈ కుంట ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ ఫామ్ ఫండ్ తవ్వకానికి రైతు ఒక్క రూపాయి కూడా పెట్టాల్సిన అవసరం లేదని, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలతోనే



తవ్విస్తామని,కూలీ డబ్బును ప్రభుత్వమే నేరుగా చెల్లిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రైతు కేవలం తన పొలంలో స్థలం చూపిస్తే చాలునని, ఆసక్తి గల రైతులు తమ భూమి పత్రం నకలుతో పంచాయతీ కార్యదర్శి/ఫీల్డ్ అసిస్టెంట్ లేదా ఏపీవో ను సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఆరుట్లలో నిషేధిత కూల్‌డ్రింక్ బాటిళ్లు ప్రత్యక్షం

- పరిశీలించిన ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్
- సంబంధిత కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రంగారెడ్డి జిల్లా మంచాల: సెప్టెంబర్ 20. (ప్రజావాణి)** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారి పక్కన ఉన్న పడమటి చెరువు కట్టపై గుర్తుతెలియని వ్యక్తులు పరావెసిన నిషేధిత కూల్‌డ్రింక్ బాటిళ్లు ప్రత్యక్షమయ్యాయి. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ కుప్పలుగా పడి ఉన్న బాటిళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తులు పెద్ద సంఖ్యలో చిన్న కూల్‌డ్రింక్ బాటిళ్లను అక్కడ పడవేశారని తెలిపారు. బాటిళ్లపై ప్రభుత్వ అనుమతి లేదా ఆమోదానికి సంబంధించిన స్పష్టమైన గుర్తులు కనిపించడం లేదని పేర్కొన్నారు. బాటిళ్లపై ఉన్న వివరాలను పరిశీలిస్తే అవి పంజాబ్ రాష్ట్రంలో తయారైనట్లు



తెలుస్తోందని అన్నారు.ఇలాంటి అనుమానాస్పద కూల్‌డ్రింక్ బాటిళ్లను ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు వినియోగిస్తే ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగే అవకాశం ఉందని భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత గ్రామ సిబ్బంది, పోలీసు శాఖ, ఇతర ప్రభుత్వ అధికారులు స్పందించి బాటిళ్లను అక్కడి నుంచి తొలగించాలని కోరారు.అలాగే బాటిళ్లను అక్కడ పడవేసిన వ్యక్తులను గుర్తించి, వాటి తయారీ సంస్థకు సంబంధించిన వివరాలను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత సంస్థపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి




ముప్పు కలిగించే ఇటువంటి ఉత్పత్తుల విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండిగ

# బోరిగాం పరిసరాల్లో చిరుత సంచారం

- మహాదేవ్ వెంకటస్వామి ఆలయ గుట్ట వద్ద ప్రత్యక్షం.. అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సూచన

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, తానూర్, సెప్టెంబర్ 20:--**నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోరిగాం.కె సమీపంలోని మహాదేవ్ వెంకటస్వామి దేవాలయం గుట్ట ప్రాంతంలో శనివారం రాత్రి చిరుతపులి కనిపించినట్లు ప్రయాణికులు తెలిపారు. రాత్రి సుమారు 8.45 గంటల సమయంలో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు చిరుత కనిపించడంతో వారు వాహనాలను నిలిపి బిగ్గరగా కేకలు వేయగా, అది సమీపంలోని గుట్ట ప్రాంతం వైపు వెళ్లిపోయినట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలోని అటవీ పరిసరాల్లో చిరుత సంచారం ఉన్నట్లు స్థానిక గ్రామస్థులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు, పశువుల కాపరులు, రాత్రివేళ ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ విషయంపై అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శంకర్ మాట్లాడుతూ భైంసా, తానూర్ మండలాల పరిధిలోని బడగం సిరాల, ఎలేగాం, ఉమ్రి, రామ్‌టెక్, మచ్కల్, హంగీర్గ, ఎల్వి, హిప్పెల్లి, హిప్పెల్లి తండా, బోరిగాం.కె, బెంబర్, బోల్సా, వదఝురి, ఝురి.బి, ఝురి తండా తదితర గ్రామాల శివారులోని అటవీ ప్రాంతాల్లో చిరుత సంచారం ఉన్నట్లు తెలిపారు. ఆడ చిరుతతో పాటు రెండు పిల్లలు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు



గుర్తించినట్లు తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుంచి ఈ చిరుత కుటుంబం ఆయా అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

అటవీ ప్రాంతాలు, పంట పొలాలు, గుట్ట ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకూడదని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులను అటవీ ప్రాంతాల వైపు ఒంటరిగా వదిలేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిరుత కనిపించిన సమయంలో దాని వద్దకు వెళ్లడం, గుంపుగా వెంబడించడం, రాళ్లు వేయడం, కేకలు వేస్తూ రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడకూడదని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. చిరుత కనిపిస్తే సురక్షితమైన






ప్రదేశానికి చేరుకుని వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. చిరుత సంచారంపై ప్రజలు వదంతులను నమ్మకుండా అటవీశాఖ సూచనలు పాటించాలని అధికారులు కోరారు.

# బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రజాక్

- పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్తకు కీలక బాధ్యత.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా గుర్తింపు

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 20:--**భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేశ్ రాథోడ్ సూచనల మేరకు ప్రకటించారు. ఇందులో భాగంగా భైంసా మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ కార్యకర్త, భైంసా మండల మాజీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ను జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. పార్టీలో పదవుల కోసం ఆశించకుండా, ఎన్నో సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న అబ్దుల్ రజాక్‌కు కీలక బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌కు విశ్వసనీయ కార్యకర్తగా ఉంటూ, ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయానికి



తనవంతు కృషి చేశారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా అబ్దుల్ రజాక్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించే తత్వం, పార్టీ కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ వారికి అండగా నిలవడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని పేర్కొన్నారు.మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరించడం, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పనిచేయడం వంటి అంశాలు ఆయనకు ఈ బాధ్యత దక్కడంలో కీలకంగా నిలిచాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు రితేశ్ రాథోడ్, స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌తో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి అబ్దుల్ రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# వీబీజీ రామ్ జీ కార్యాలయంలో అరకొర వసతులు - అధికారుల నిర్లక్ష్యం

**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** పేదలకు ఉపాధి కల్పించి ఆదుకోవాల్సిన కార్యాలయమే నేడు ప్రమాదాలకు నిలయంగా మారింది. రాయికల్ పట్టణంలోని వీబీజీ రామ్ జీ కార్యాలయ దుస్థితి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. నిధులు లేక, పట్టించుకునే నాథుడు లేక భవనం పూర్తిగా అధ్వాన్న స్థితికి మారింది.

**విరిగిన తలుపులు.. జారుడు మెట్లు:**
కార్యాలయ ప్రధాన ద్వారం, గదుల తలుపులు విరిగిపోయి వేలాడుతున్నాయి. పై అంతస్తుకు వెళ్లే మెట్లపై కప్పిన ఇనుప రేకులు గాలికి కొట్టుకుపోయాయి. దీంతో వర్షం నీరు నేరుగా మెట్లపై పడి పాకురు, నాచు పట్టి మెట్లు జారుడుగా మారాయి. పై అంతస్తులోని కార్యాలయానికి వెళ్లాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని సిబ్బంది వాపోతున్నారు.

**పాములు, తేళ్లకు అడ్డా:**
భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ఆవరణమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దీంతో ఆ ప్రాంతం పాములు,తేళ్లకు నిలయంగా మారింది. కార్యాలయ ఆవరణలోకి అడుగు పెట్టాలంటేనే మహిళా సిబ్బంది భయంతో వణికిపోతున్నారు.

**ఒకే భవనంలో వివక్ష:**
ఇదే భవన సముదాయంలో ఐకేపీ, వీబీజీ రామ్ జీ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. ఐకేపీ గదులకు, తలుపులకు రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దిన అధికారులు,పైన ఉన్న వీబీజీ రామ్ జీ



కార్యాలయాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారు.ఒకే భవనంలో ఒక వైపు కొత్త కళతో, మరో వైపు పాడుబడిన బంగ్లాలా కనిపిస్తుండటం అధికారుల వివక్షకు పరాకాష్ట అని పలువురు చర్చించుకుంటున్నారు.లక్షలాది రూపాయల ఉపాధి హామీ లెక్కలు, కీలక రికార్డులు, కంప్యూటర్లు ఈ అభద్రత కలిగిన భవనంలోనే ఉన్నాయి. గదుల తలుపులు కూడా సరిగా లేకపోవడంతో రికార్డులు,కంప్యూటర్ల పై వర్షపు నీరు పడి చెడిపోయే ప్రమాదం ఉందని, కంప్యూటర్లు కూడా చోరీకి గురయ్యే అవకాశం ఉందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శిథిలమైన వీబీజీ రామ్ జీ కార్యాలయానికి మరమ్మతులు చేయించి, ప్రహరీ గోడ నిర్మించి కనీస వసతులు కల్పించాలని



సిబ్బంది,ప్రజలు కోరుతున్నారు.

# విద్యారంగంలో విశిష్ట సేవ..

● "సంతోష్ కుమార్"కు జాతీయ పురస్కారం






**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రత్తిరామ్ తండా పరిధిలోని సింగ్య తండకు చెందిన గుగులోతు సంతోష్ కుమార్ కు ప్రతిష్టాత్మక జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. అవార్డును హనుమకొండలో ఆదివారం ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి లతోపాటు తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ (టిఎపిటిఏ)చందర్లాల్ నాయక్,చౌహాన్ చిదం ప్రకాష్,వాళ్లలా ముకుందం చేతుల మీదుగా పొందారు. మారుమూల సింగ్య తండాలో గిరిజన కుటుంబం గుగులోతు వెంకన్న నమ్మి దంపతుల ప్రథమ పుత్రుడు సంతోష్ కుమార్ హనుమకొండ లోని ప్రముఖ విద్యాసంస్థలో ఉపాధ్యాయునిగా విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ విశిష్ట నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సంతోష్ కుమార్ దక్కిన పురస్కారం పై హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యపై ఆసక్తిని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచారని అభినందించారు.
అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది..జాతీయ అవార్డు గ్రహీత సంతోష్ కుమార్ మాట్లాడుతూ సంబంధిత పురస్కారంతో ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని వినమ్రతాపూర్వకంగా తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా టిఎపిటిఏ కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సంతోష్ కుమార్‌కు పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ 4వ, మహాసభలను విజయవంతం చేయండి

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,సెప్టెంబర్ 20:** అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ 4వ,మహాసభలు సెప్టెంబర్ 28,29,30 ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని అట్టి మహాసభలకు రైతులు, రైతు కూలీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ కోరారు.నేడు జాతీయ మహాసభ పోస్టర్లను ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌ఆ,జిల్లా కార్యదర్శి బి మల్లేశ్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వై మహేందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని అమెరికా యూరోపియన్ దేశాలతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి ఒప్పందాల మూలంగా సంపన్న దేశాలు ఆహార ఉత్పత్తులను ఎలాంటి సుంకాలు లేకుండా మనదేశంలో కుప్పలు, కుప్పలుగా.దిగుమతి అవుతాయని మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తే అధిక సుంకాలు విధిస్తారని వారన్నారు.ఈ




విధంగా రైతు పంటలకు ధరలు లేక పెట్టుబడి ఖర్చులు పెరిగి మన దేశ రైతులను నిలువు దోపిడీకి మరియు అప్పుల చక్రబంధంలో చిక్కుకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీసం ఎం ఎస్ పి మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుక రావడంలో తీవ్రంగా విఫలమయ్యారని వారు అన్నారు ఇటీవల విద్యుత్ చట్టం,విత్తన చట్టం,వి రామ్ జి, చట్టాలను తీసుకువచ్చిన ఈ చట్టాల వల్ల రైతులు తమ భూముల నుండి కూలీలు ఉపాధి నుండి దూరమవుతారని కావున నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి సంక్షోభ సమయంలో ఈ మహాసభలకు ప్రత్యేకత ఉన్నదని రాబోయే రోజుల్లో కేంద్రంలో,రాష్ట్రంలో, పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులందరినీ ఐక్యపరిచి బలమైన రైతాంగ ఉద్యమాలను నిర్మించడానికి తగిన కర్తవ్యాలను ప్రణాళికను ఈ సభలో రూపొందించుకుంటామని వారు తెలిపారు.కావున ఈ మహాసభలు విజయవంతం చేయడానికి జిల్లా నుండి రైతులు, రైతు- కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఏం ఎస్ జిల్లా నాయకులు రాములు,గోపాల్,జైపాల్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# దమ్మక్కపేట్ లో విషాదం..

● అనారోగ్యంతో ఆశా కార్యకర్త శ్రీలత కన్నుమూత.



**హుజురాబాద్ రూరల్ ( ప్రజావాణి ) సెప్టెంబర్ : 20** "ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రెండు దశాబ్దాలుగా విశేష సేవలందించిన ఆశా కార్యకర్త గూడెల్లి శ్రీలత (40) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. హుజూరాబాద్ పట్టణ పరిధిలోని దమ్మక్కపేట గ్రామానికి చెందిన శ్రీలత గత 20 ఏళ్లుగా గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభించిన క్లిష్ట సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ తిరిగి ప్రజలకు సేవలందించి, అందరి మన్ననలు పొందారు. గర్భిణులకు వైద్య సేవలు అందించడం, చిన్నారులకు సకాలంలో వ్యాక్సినేషన్ ఇప్పించడంలో ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు.గత కొంతకాలంగా తీవ్రమైన కామెర్ల(జాండిస్) వ్యాధితో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చేర్పించి మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె తుదిశ్వాస విడిచారు. శ్రీలత అకాల మరణంతో దమ్మక్క పేట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతి పట్ల చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తోటి ఆశా కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ఆమె అంత్యక్రియలకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సింగరేణిలో మహిళలకు రక్షణ కరువా.....?

- వేధింపుల ఆరోపణలపై యాజమాన్యం సమాధానం చెప్పాలి.
- మహిళలకు భద్రత కల్పించాలి.. ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
- బీజేపీ నేత ములుమూరి శ్రీనివాస్ డిమాండ్.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 20** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, కార్మికులు,శిక్షణార్థులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ అన్నారు.మహిళలపై వేధింపుల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో యాజమాన్యం తక్షణమే స్పందించి భద్రతా చర్యలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. గనులు,కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళలకు అధికారిక ఒత్తిళ్లు, వేధింపులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని, ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలోనూ మహిళలకు సంబంధించిన



ఫిర్యాదులు, ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల గోదావరిఖనిలో శిక్షణ పొందుతున్న 23 ఏళ్ల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ తండ్ర అక్షిత ఆత్మహత్య ఘటనపై కుటుంబ సభ్యులు సింగరేణి ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన విషయం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నందున,విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎవరినీ ముందుగానే దోషిగా నిర్ధారించరాదని, అయితే మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండకూడదన్నారు. సింగరేణి పరిధిలోని అన్ని ఏరియాలు, కార్యాలయాలు,శిక్షణ కేంద్రాల్లో మహిళా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహిళలకు ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేసి, ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించి సత్వరమే పరిష్కరించే విధానం తీసుకురావాలని కోరారు. పోలీస్ హెల్ప్‌లైన్,షీ టీమ్స్ తదితర భద్రతా వ్యవస్థల వివరాలను మహిళలకు అందుబాటులో ఉంచాలని సూచించారు మహిళల భద్రతకు సంబంధించిన అంశాన్ని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారుసింగరేణి యాజమాన్యం మహిళా ఉద్యోగులు, కార్మికులు, శిక్షణార్థుల్లో భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్,సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ,మెరుగు శ్రీకాంత్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్ పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ నుంచి ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

● తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోత్కపల్లి పోలీసుల కేసు నమోదు..



● దర్యాప్తు ప్రారంభం

**ఓదెల, సెప్టెంబర్ 20:** ఓదెల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలిక అదృశ్యమైన ఘటనపై పోత్కపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 20వ తేదీ తెల్లవారు జామున సుమారు 3:40 గంటల నుంచి ఉదయం 9:00 గంటల మధ్య బాలిక హాస్టల్ ఆవరణ నుంచి కనిపించకుండా పోయింది. ఉదయం 3:40 గంటల సమయంలో బాలిక స్నానానికి వెళ్తుండగా చివరిసారిగా చూసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఉదయం 9:00 గంటల సమయంలో టిఫిన్ సమయంలో విద్యార్థినుల హాజరు పరిశీలించగా సదరు బాలిక కనిపించక పోవడంతో హాస్టల్ సిబ్బంది ఆరా తీశారు.బాలిక ఆచూకీ కోసం హాస్టల్ పరిసర ప్రాంతాలతో పాటు సాధ్యమైన ప్రదేశాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు. బాలిక అదృశ్యానికి సంబంధించిన వివరాలను సేకరిస్తూ, ఆమె ఆచూకీ కోసం దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మహిళా పొదుపు సంఘాలకు కుట్టు యంత్రాల సర్టిఫికెట్ల పంపిణీ

- సుందిల్ల గ్రామంలో ఘనంగా కార్యక్రమం.
- మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 20** మహిళా పొదుపు సంఘాల సభ్యులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో కుట్టు యంత్రాల శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మెప్మా,అలిప్ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి,వారిని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అందిస్తున్న సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వివిధ స్వయం ఉపాధి కార్యకలాపాల వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సుందిల్ల




గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి హాజరయ్యారు.మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అందిస్తున్న ప్రోత్సాహం స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆర్ల ప్రణిత మనోజ్ కుమార్,బోగిరి స్వప్న తిరుపతి,రామగిరి స్టాలిన్,విజయగిరి సదాశివచారి,దేవాలయ ధర్మకర్తలు రేకుంట్ల రవి, మాటూరి సమ్మయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు



గడ్డం సది,మాజీ సర్పంచ్ మార్క స్వామి,మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్, కొరకొప్పుల తిరుపతి గౌడ్, కొరకొప్పుల లక్ష్మణ్ గౌడ్, మారం నారాయణ, మాటూరి లక్ష్మణ్,దాసరి పృథ్వి,ఆర్ల సాయికుమార్, వి.శ్రావణ్ రెడ్డి,ఎస్. సందీప్,సీహెచ్.సాయి చరణ్,బి.అశోక్,ఇందిరమ్మ కమిటి సభ్యులు పేగ నాగేందర్,జునగరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.శిక్షకులు రజిత,అంజలి, కీర్తన,షబానా సేవలందించారు.మహిళల ఆర్థిక సాధికారతతోనే కుటుంబ,గ్రామాభివృద్ధి సాధ్యమని,స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి సూచించారు.

# నాచారం లో శ్రీ సౌభాగ్య చీరల కలెక్షన్స్ గ్రాండ్ ఓపెనింగ్

● హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నాచారం రాఘవేంద్ర నగర్‌లోని జాన్సన్ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్స్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల చీరలు, ఫ్యాన్సీ సారీస్‌తో పాటు నూతన డిజైన్లు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెట్టిన శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్స్ మంచి ఆదరణ పొందాలని, నిర్వాహకులు వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ , మారయ్య దుకాణం నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారులు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపేటలోగణనాథులను దర్శించిన బీసీ జేఏసీ నాయకులు.

- పోతిరెడ్డి పేటగ్రామ పౌరుడు బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో.
- ప్రజలందరూ భక్తి భావంతో అందరి కొరకు మనం మన కొరకు అందరూ అనేవిధంగా మెదిలి ఒకరికి ఒకరు తోడు నీడ.





హుజురాబాద్ ( ప్రజావాణి ), సెప్టెంబర్ 20..హుజురాబాద్ మండలం లోని పోతిరెడ్డిపేట గ్రామంలో గల గణనాథులను పోతిరెడ్డి పేటగ్రామ పౌరుడు బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ నాయకులు ఆదివారం రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న మాట్లాడుతూ, పోతిరెడ్డిపేట గ్రామంలోని గణనాథులను దర్శించు కోవడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజల యొక్క భక్తి భావాన్ని అభినందించినారు. వినాయకుని ఆశీస్సులతో పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యములతో సుభిక్షంగా జీవించాలని ఆ గణనాధుని మనసారా కోరుకుంటున్నట్లు తెలియ జేసినారు. గ్రామ ప్రజలందరూ భక్తి భావంతో అందరి కొరకు మనం మన కొరకు అందరూ అనేవిధంగా మెదిలి ఆ వినాయకుని కృపాకటాక్షముతో ఒకరికి ఒకరు తోడు నీడగా ఉంటూ ఆదర్శవంతమైన పౌరులుగా పోతిరెడ్డి పేట గ్రామానికి గొప్పకీర్తి ప్రతిష్టలను తీసు కొని రావాలని కోరినారు. ఇదేవిధంగా పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలలోభక్తి భావంతో కూడిన స్ఫూర్తి భవిష్యత్తులో కూడా వెలుగొందాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల సాగర్, హుజురాబాద్ మండలం బిఆర్ఎస్ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయకులు మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్,పోగు సమ్మయ్య,తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు అందజేసినారు.

# దొమ్మాట శ్రీకాంత్ గౌడ్ కు "సాహిత్య మిత్ర" ప్రశంసా పత్రం





చిలిపిచెడ్, మెదక్ జిల్లా, సెప్టెంబర్ 20 (తెలుగు ఫ్రెండ్ న్యూస్)హైదరాబాద్ లోని కూకట్ పల్లి ప్రగతి నగర్ లో గల సుందరయ్య భవన్ లో భవాని సాహిత్య వేదిక వ్యవస్థాపకులు వైరాగ్యం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత స్థాయి కవి సమ్మేళనం మరియు "యుద్ధం మొదలయ్యింది" కవితా సంకలన పుస్తకావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, యువత పెడదోవ పట్టడంపై చిలిపిచెడ్ మండలం జగ్గంపేట గ్రామానికి చెందిన యువ కవి దొమ్మాట శ్రీకాంత్ గౌడ్ రాసిన చైతన్యవంతమైన కవిత ఎంతో ఆకట్టుకుంది. సామాజిక స్పృహతో, యువతలో జాగృతి కలిగించే విధంగా రాసినందుకు గాను ఆయనకు వేదికపై "సాహిత్య మిత్ర ప్రశంసా పత్రం" అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శతాధిక గ్రంథకర్త, తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డా. పి.ఎస్. రాములు, నేటి నిజం దినపత్రిక సంపాదకులు పైసా దేవదాసు, తంగేడు సాహిత్య మాస పత్రిక సంపాదకులు కాంచనపల్లి గోవర్ధన రాజు, ప్రముఖ సినీ గీత రచయిత, ఆంధ్రప్రదేశ్ బంగారు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకట స్వామి నాయుడు, ప్రముఖ కవయిత్రి వనజ బలుసాని, తొలి మహిళా సినీ దర్శకురాలు నాగశ్రీ బాలధరి తదితర సాహితీ ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, దొమ్మాట శ్రీకాంత్ గౌడ్ లాంటి యువ కవులు సమాజంలోని రుగ్మతలపై కలం ఎత్తడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రశంసా పత్రం అందుకున్న అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, తనను ప్రోత్సహించిన భవాని సాహిత్య వేదికకు, తనకు అండగా నిలిచిన గురువులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘనత సాధించిన శ్రీకాంత్ గౌడ్ కు చిలిపిచెడ్ మండల ప్రజలు, జగ్గంపేట గ్రామస్తులు, యువకులు మరియు సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.

# సాయిపేటలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- కాంగ్రెస్ గ్రామ యువజన అధ్యక్షుడు కొర్పోల్ విష్ణు ఆధ్వర్యంలో కార్యక్రమం





సాయిపేట్ సెప్టెంబర్ 21 మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సాయిపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు కొర్పోల్ విష్ణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

**ప్రజా సంక్షేమమే ధ్యేయం**

ఈ సందర్భంగా కొర్పోల్ విష్ణు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పారదర్శకంగా, సక్రమంగా అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.క్యూఆర్ కోడ్, ఆధార్ అనుసంధానం వంటి సదుపాయాలతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకతకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా పార్టీ శ్రేణులు, స్థానిక యువత సమన్వయంతో పనిచేస్తున్నట్లు విష్ణు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి లడ్డూ వేలంలో బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైవసం

- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన లడ్డూ వేలం

మేడిపల్లి సెప్టెంబర్ 20 ( మన ప్రజావాణి) బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శుభోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలం భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను వేలం నిర్వహించగా, మాజీ కార్పొరేటర్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ పోటీలో పాల్గొని 401116/- లడ్డూను కైవసం చేసుకున్నారు.వేలం కార్యక్రమంలో భక్తులు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి లడ్డూను దక్కించుకోవడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తూ,వేలంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ లడ్డూను కైవసం చేసుకోవడంతో నిర్వాహకులు,భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఏడాది వినాయక నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా,ఈసారి కూడా కార్యక్రమం సందడి వాతావరణంలో కొనసాగింది.ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,భక్తులు



పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలకు గణనాథుని ఆశీస్సులు బోడుప్పల్ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శుభోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు బొమ్మక్ బాలయ్య,బొమ్మక్ రమేష్, బొమ్మక్ శ్రీనివాస్,శ్రవణ్, శ్రీశైలం,వివిఎస్ విశ్వనాథ్,పాండు,పసుల మల్లేష్,బాలి, రవి,బాలు,సాయి కుమార్,పసుల భాను ప్రకాష్,నితీష్ కుమార్, అజయ్,ధీరజ్ కుమార్,శివ,రాహుల్,రాజ్ కుమార్,నితీష్ కుమార్,



ఎల్ల జానీ కుమార్,బొమ్మక్ నీరజ్,శశి,చరణ్,భాస్కర్, వికాస్,పసుల శివ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు

- సీఎం సభను విజయవంతం చేయాలి
- చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, ప్రజావాణి నేతన్నలకు అండగా నిలుస్తూ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సిరిసిల్ల చేనేత రంగానికి, నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు.చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ,నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పం తో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

గతంలో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.

**రూ.49 కోట్ల నేతన్నల రుణమాఫీ**

రైతు రుణమాఫీ తరహాలోనే నేతన్నల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సుమారు రూ.49 కోట్ల మేర నేతన్నల రుణాలను మాఫీ చేసిందని పేర్కొన్నారు. నేతన్నలకు నిరంతరం ఉపాధి లభించేలా, చేనేత



రంగం తిరిగి బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.గత ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి సంబంధించిన విద్యుత్ బకాయిల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినా, ఆచరణలో నేతన్నలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రభుత్వం జీవో జారీ చేసిన తర్వాత కూడా కొంతకాలం విద్యుత్ సంస్థల పరిధిలో నేతన్నలు సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు.

**విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**

నేతన్నల విద్యుత్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆది శ్రీనివాస్ అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోకి వచ్చిన 48 గంటల్లోనే నేతన్నలు కోరిన 25 హెచ్పీ విద్యుత్ కనెక్షన్లలో మార్పు చేయడం జరిగిందని తెలిపారు. నేతన్నల నుంచి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు తక్కువ ధరలకు విద్యుత్ స్తంభాలు అందించే చర్యలు కూడా కొనసాగుతున్నాయని వివరించారు.

**నేతన్నల జీవన విధానానికి ప్రతిరూపంగా 'జోట నాడే' స్టాచ్యూ**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్ల కలెక్టర్ చౌరస్తా వద్ద నేతన్నల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా 'జోట నాడే' స్టాచ్యూ ఏర్పాటు చేసిన విషయాన్ని ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. సిరిసిల్లకు చేనేత రంగం, నేతన్నల జీవితం ఎంతగా ముడిపడి ఉందో ఈ ఏర్పాటు ప్రతిబింబిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమం, చేనేత పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన సహకారం అందిస్తూ, వ్యాపారులు, కార్మికులు, నేతన్నల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**సీఎం సభను విజయవంతం చేయాలి**

ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా చేనేత రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.నూతన కార్యవర్గం చేనేత వస్త్ర వ్యాపారులు, నేతన్నలు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా.. ఓదెల మండలంలో అల్పాహార పథకం ప్రారంభం

- రేపు ఓదెల మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే, విప్ చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ప్రారంభం
- ఓదెల మండల విద్యాధికారి వై రమేష్

ఓదెల, సెప్టెంబర్ 20:విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకం ఓదెల మండలంలో సోమవారం, సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం కానుంది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రతిరోజూ రుచికరమైన, ఆరోగ్యకరమైన అల్పాహారం అందించనున్నారు.

ఆరోగ్యకరమైన శరీరంలోనే ఆరోగ్యకరమైన ప్రజ్ఞ ఉంటుంది అనే లక్ష్యంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, పాఠశాలల్లో విద్యార్థుల



హాజరు, ఏకాగ్రత, విద్యా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనం అందిస్తున్న ప్రభుత్వం, తాజాగా అల్పాహార పథకాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

ఈ పథకాన్ని సోమవారం ఉదయం 8:30 గంటలకు ఓదెల మోడల్ స్కూల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు.అదేవిధంగా ఓదెల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8:00 గంటలకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ (AAPC) సభ్యుల ఆధ్వర్యంలో అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నారు.విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మరియు రోగ్యకరమైన అల్పాహారం అందించడం ద్వారా వారు ఉత్సాహంగా పాఠశాలకు హాజరై, చదువుపై మరింత ఏకాగ్రత కనబరిచేలా ఈ పథకం దోహదపడుతుందని మండల విద్యాధికారి వై. రమేష్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయ మిత్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యాశాఖ తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు

## గణపతి పూజలో పాల్గొన్న మాజీ హైకోర్టు న్యాయమూర్తి నరసింహారెడ్డి ఎస్పై వంశీకృష్ణ

- భక్తిశ్రద్ధలతో గణపయ్యకు అన్నదానం





సెప్టెంబర్ 20.ప్రజావాణి.న్యూస్/ సంగెం సంగెం మండలం గవిచర్ల లో.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణపయ్య సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వస్తిక్ యూత్ ఆధ్వర్యంలో రామచంద్రపురం లో పలు గ్రామాలలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.చిన్నారులు, మహిళలు, యువతతో పాటు వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులు సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ,గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అన్నదానంలో పాల్గొన్న భక్తులు స్వచ్ఛందంగా సేవలందిస్తూ ప్రసాద వితరణలో సహకరించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంతో హైకోర్టు మాజీ నరసింహారెడ్డి. ఎస్పై వంశీకృష్ణ.గ్రామ సర్పంచ్ బాష్పాక. సదయ్య. ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్. శివాలయ చైర్మన్ సరిత భాస్కర్ రెడ్డి. స్వస్తిక్ యూత్. అచ్చ బాలరాజు కూనూర్ సతీష్. రవీందర్ రెడ్డి. పుప్పాల ఏకాంతం. తిరుమల తిరుపతి దేవస్థాన సేవాసమితి మహిళలు శివాలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు అందరూ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.అన్నదానం నిర్వహించిన నిర్వాహకులను భక్తులు అభినందించారు.

మన ప్రజావాణి
ప్రజావాణి
తెలుగు డైలీ
సోమవారం,
సెప్టెంబర్ 21, 2026



# కూకట్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా దుర్గ ప్రసాద్ రావు







**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):**కూకట్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన దుర్గ ప్రసాద్ రావుకు శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మార్గదర్శి వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నేతృత్వంలో దుర్గ ప్రసాద్ రావు పార్టీకి మరింత సేవలందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారు:మునిపల్లి నరేష్ యాదవ్, చైతన్య కుమార్, మొలుగు రాఘవేంద్రరావు, అనిల్ గౌడ్.

# కొండాయిగూడెంలో ఘనంగా మహా అన్నదానం



**కొండాయిగూడెం, సెప్టెంబరు 20 (ప్రజావాణి):**కొండాయిగూడెం గ్రామం లోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి--రవణమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ--కోటిరెడ్డి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గణేష్ భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు కర్ణ దామోదర్ రెడ్డి, దొంగరి శోభన్ బాబు, కర్నే రామ నర్సిరెడ్డి, కేతిరెడ్డి గోపిరెడ్డి, కర్నే ఓబిరెడ్డి, అద్దంకి రాంబాబు, కేతిరెడ్డి చెన్నారెడ్డి, అంబటి మోహన్ రెడ్డి, కర్నే మోహన్ రెడ్డి, కుందూరు వీరారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రెడ్డి, కేతిరెడ్డి నాగిరెడ్డి, కర్నే నాగిరెడ్డి, కర్నే రాజశేఖర్ రెడ్డి, వంట మాస్టర్ మలికంటి కోటేశ్వరరావు, అంబటి సుధాకర్ రెడ్డి, కందుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గణేష్ భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురువులకే గురువు..శ్రీ నారాయణ గురు జ్ఞానమాల కార్యదర్శి మద్దెల గిరి



**కూకట్ పల్లి న్యూస్ (20సెప్టెంబర్ 2026)ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి** దయర్ గూడా అంబేద్కర్ పార్క్ లో శ్రీ నారాయణ గురు 98వ వర్ధంతి కార్యక్రమని ఘనంగా నిర్వహించి ఘన నివాళు లు అర్పించడం జరిగింది. అనంతరం కన్వినర్ సింగూరు పాండు మాట్లాడుతు ఆ రోజుల్లో ఎంతో సహసం చేసి తను నివసిస్తున్న ఊళ్ళో గుడినే బడిగా మార్చిన మహనీయులు నారాయణ గురు ఒకానొక్కా సందర్భంలో రవీంద్ర నాథ్ ఠాగూర్ గారు వారి గురించి చెప్తూ నేను ప్రపంచంలో అనేక ప్రాంతాలలో పర్యటిస్తూ వస్తున్నాను నా పర్యటన సందర్భంగా ఎందరో యోగులను కలుసుకునే అవకాశం లభించింది, అయితే కేరళకు చెందిన స్వామి శ్రీ నారాయణ గురువును మించిన గొప్ప ఆధ్యాత్మిక తత్వవేత్త నాకు ఎక్కడ తరసపడలేదని వారి చిత్ర పటానికి జ్ఞానమాలలు వేసి నివాళులు అర్పించరు. కార్యక్రమంలో ఏ.ఈ విశ్రాంతి ఉద్యోగి గుంటురు రేణు కుమార్, అంబేద్కర్ సంఘం సభ్యులు పి.యాదగిరి బి.వినోద్ రావు బి.హరిబాబు మరియు జ్ఞానమాల నిర్వహణ సలహాదారులు బి.నర్సింలు పి.రమేష్ పి.లక్ష్మమ్మ రాములు రాజేష్ పాశ్వాన్, తదితరులు పాల్గొని నారాయణ గురువు గార్కి నివాలి అర్పించరు.

# గణేష్ మండపాలను సందర్శించిన తుప్పత్ ఆనంద్

- వినాయకుడితోపాటు వీరశివాజీ,బాల గంగాధర్ తిలక్ లకు పూజలు
- సనాతన ధర్మం,మన సాంస్కృతి, సాంప్రదాయాలకు యువత పెద్దపీట
- మండపం నిర్వాహకులను అభినందించిన తుప్పత్ ఆనంద్





**మేడిపల్లి సెప్టెంబర్ 20 ( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్లో ఆరవ రోజు గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. సి సి ఎం బి కాలనీ,ఎం ఎల్ కాలనీ,ఎస్ ఎస్ ఎన్ సి కాలనీ,భీం రెడ్డి కాలనీ గణపతి మండపాలను బిజెపి నాయకులు తుప్పత్ ఆనంద్-ఉమాదేవి దంపతులు దర్శించి ఆ గణనాథుని దీవెనలను అందు కున్నారు. ఒక్కొక గణపతి ఒక ప్రత్యేకతతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఎంఎల్ కాలనీలో పసుపుతో చేసిన గణపతి భక్తులను ఆకర్షిస్తుంది, ఎస్ ఎస్ ఎన్ సి కాలనీ లో యువకులు ఏర్పాటు చేసిన మండపంలో వినాయక విగ్రహంతో పాటు వీర శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం,శివాజీ కూడా పూజలు అందుకోవడం విశేషం,సి సి ఎం బి కాలనీ మండపంలో నిర్వాహకులు బాల గంగాధర్ తిలక్,వీర శివాజీ చిత్ర పాటలను ఏర్పాటు చేసారు. బీమ్ రెడ్డి నగర్లో 15 అడుగుల 6 హస్తాల గణపతి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. ఈ మండపాలను సందర్శించిన తుప్పత్ ఆనంద్ మాట్లాడుతూ ఆయా కాలనీలలో యువకులు ప్రతిఏటా ఉగాది పండుగనుండే వినాయక విగ్రహ నమూనా,తయారీ పనులు ప్రారంభించడం,అంతే కాకుండా వినాయకుడి విగ్రహంతో శివాజీ మహారాజు లాంటి వీరులకు పూజలు చేయడం,సనాతన ధర్మం, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విష్ణు, ఉపాధ్యక్షుడు శంకర్, సంపత్,నాగరాజు, సురేందర్,పాండు,ప్రవీణ్, రమేష్,నవీన్,మనోజ్ రామకృష్ణ,రాజిరెడ్డి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం మండల అధ్యక్షునిగా సంగెం రామచంద్రు

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సభ్యులు
- అభినందించిన నియోజకవర్గ, జిల్లా నాయకులు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 20 ప్రజావాణి** చెన్నారావుపేట మండల రజక సంఘం అధ్యక్షునిగా జల్లి గ్రామానికి చెందిన సంగెం రామచంద్రు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన రజక సంఘం సర్వసభ్య సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పొదిల రామచందర్, రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ పరిశీలకులుగా హాజరై ఈ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా లింగాపురం గ్రామానికి చెందిన ఆరేల్లి కుమారస్వామి,ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఉప్పుల వీరస్వామి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా నీలగిరి రవి, గుడేలి యాకయ్య, నాగేల్లి సాంబయ్య, కొత్తపెల్లి ప్రభాకర్, నరసయ్యలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రజక బంధువులందరికీ రామచంద్రు ధన్యవాదాలు తెలిపారు. సమాజంలోని రజకులకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా ముందుండి పోరాడతానని, సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి అశోక్, పలువురు కార్యవర్గ సభ్యులు, కుల సంఘ నాయకులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నోటీసులు.. మరి చర్యలు ఎప్పుడు?

- అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణం..
- మూడు నోటీసులు ఇచ్చినా.. తదుపరి చర్యలపై నిశ్శబ్దం?
- నేడు సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం అంటున్న పంచాయతీ కార్యదర్శి







**కొండాపూర్ ప్రజావాణి(సెప్టెంబర్)20**మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామం గ్రామ శివారులో లక్ష్మారెడ్డి గూడ సమీపంలో భారీ ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్న నేపథ్యంలో.. మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా అసలు చర్యలు ఎప్పుడు..

మూడు నోటీసులు.. అయినా కథ ఎక్కడికి?

మన్సాన్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 36, 37, 40, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 80, 81, 82, 83, 84, 85, 86 ప్రాంతాల్లో మూడు నోటీసులు జారీ చేసిన కానీ ప్రహరీ గోడ పనులు యథావిధిగా పంచాయతీ అధికారులను లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

భారీ ప్రహరీ గోడకు పంచాయతీ అనుమతులు లేవు.

ఈ నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సంబంధిత వారికి మూడు నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ అధికారులు వెల్లడించారు.

పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ

"ప్రహరీ గోడకు ఎలాంటి అనుమతులు లేవు. ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేశాం. సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం.

అయితే మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా తదుపరి చర్యలు ఏమిటి? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

నోటీసులతోనే సరిపెట్టుకుంటారా?

అనుమతులు లేవని అధికారులు చెబుతున్న నిర్మాణంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయా? లేక మరోసారి నోటీసులతోనే వ్యవహారం ముగుస్తుందా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది."నోటీసులు ఇవ్వడం మాత్రమేనా.. నిబంధనల అమలు ఎక్కడ?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఎకరా విలువ సుమారు రూ.5 కోట్లు..

ఈ ప్రాంతంలో భూముల విలువ ఎకరాకు సుమారు రూ.5 కోట్ల వరకు ఉంటుంది. ఇంతటి విలువైన భూముల్లో నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలను సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

మూడు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేవని అధికారులే చెబుతున్నారు..

మరి చర్యలు ఎప్పుడు?

సోమవారం చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు మాట నిలబెట్టుకుంటారా?

లేక.. ఈ వ్యవహారం కూడా "నోటీసులు జారీ చేశాం" అనే దశలోనే ఆగిపోతుందా?

మనసాన్పల్లి ప్రహరీ గోడలపై పంచాయతీ అధికారుల తదుపరి చర్యల కోసం స్థానికులు ఎదురుచూపులు.

# చిన్నంబావి కేజీబీవీ వద్ద వెయిటింగ్ షెడ్డు కరువు.. నేలపైనే పిల్లలతో ముచ్చట్లు

- నీడ కరువై ఎండలోని నిరీక్షణ!
- ఎంపీ నిధులతో వెయిటింగ్ షెడ్డు నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 20** చిన్నంబావిమండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థుల తల్లిదండ్రులకు కనీస వసతులు కరు వయ్యాయి. ప్రతి ఆదివారం పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు ఎండలోనే, నేలపైనే కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా షెడ్డు లేకపోవడంతో ఖాళీ ప్రదేశాల్లో పిల్లలతో ముచ్చటిస్తున్నారు. ఇంటి నుంచి తీసుకొచ్చిన ఆహారాన్ని పిల్లలకు అందించి అక్కడే కలిసి తింటున్నారు. చెత్తాచెదారం.. దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. తల్లిదండ్రులు కూర్చునే ప్రదేశంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు ఉండటంతో పాటు దోమల బెడద ఉందని వారు వాపోతున్నారు. ఎండ, వాన నుంచి రక్షణ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేకుల షెడ్డు నిర్మించాలి కేజీబీవీ వద్ద తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం వెయిటింగ్ షెడ్డు నిర్మించాలని కోరుతున్నారు. కేజీబీవీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రజాప్రతినిధులు నిధులతో షెడ్డు నిర్మాణానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సుల్తానా



**సిద్దిపేట్ సెప్టెంబర్ 20(ప్రజావాణి) శ్రీనివాస్** డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సామాజిక ప్రజాసేవకురాలు, సోషల్ రీఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.మహమ్మద్ సుల్తాన ఉమర్ నియమితులయ్యారు. ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీలను నియమించారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలుగా సుల్తానను ఎన్నుకోవడం జరిగిందని డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలకు స్పందిస్తూ రాజ్యాంగబద్ధ, చట్టబద్ధ మార్గాల్లో సేవ చేయడమే డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు న్యాయం, హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సంస్థాగత బలోపేతం, ప్రజాసేవకు సంబంధించిన పలు తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం డా. సుల్తాన మాట్లాడుతూ డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ మహిళ విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షరాలుగా నియమిం చినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాసేవ కోసం మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. డా.సుల్తాన ఉమర్‌కు ఇటీవల గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దేవుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా బాధ్యులు మహిపాల్, వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లు దాటిన గొర్రెల పెంపకందారులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి - ప్రభుత్వానికి GMPS డిమాండ్



**నడికూడ, సెప్టెంబర్ 20 (ప్రజావాణి ):** 50 సంవత్సరాలు దాటిన గొర్రెలు, మేకల పెంపకందారులకు నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని జీఎంపీఎస్ డిమాండ్ చేసింది. నడికూడ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బలుగు కిరణ్, మండల కన్వీనర్ కోరే రమేష్ మాట్లాడుతూ.. రోజూ 20-30 కి.మీ నడిచి మేత కోసం కష్టపడుతున్నామని, చిన్న వయస్సులోనే మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మేత, నీరు, వైద్యం సమస్యలు పరిష్కరించాలని, గొర్రెల పంపిణీకి రూ.2 లక్షల నగదు హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆరే ప్రశాంత్, గౌడ లింగన్న, గోపు కొమరయ్య, అమ్మ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహజ కవి బమ్మెర పోతన జయంతి వేడుకలు





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజావాణి):** సహజ కవి బమ్మెర పోతన జయంతి వేడుకలను బమ్మెర పోతన స్మారక కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోతన రచించిన భాగవతం ద్వారా అందించిన సందేశం అందుకోని ముందుకు సాగితే ఆయనకు మనం అందించే ఘన నివాళి అని ముఖ్య అతిథిగా వచ్చిన కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యులు, అర్చకులు కె.వి.జి.కె.ఆచార్య అన్నారు. ఆత్మీయ అతిథులుగా పాల్గోన్న వ్యవస్థాపక అధ్యక్షులు సౌదామని సాహిత్య సంస్థ (కామారెడ్డి గూడెం) చింత ప్రసాద్ మాట్లాడుతూ పోతన చరిత్రను నేటి తరానికి అందించాలని, పోతన స్మారక కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలని, పోతన ఆనవాళ్లను పరిరక్షించుకోవాలన్నారు. రామాలయ పూజారి బట్టర్ రామాచార్యులు మాట్లాడుతూ పోతన వారసత్వాన్ని పరిరక్షించాలని, పోతన పద్యాలను నేటి యువతకు, భావితరాలకు అందించేలా అడుగేయాలని పేర్కోన్నారు. వచ్చే సంవత్సరం ఘనంగా పోతన జయంతి నిర్వహిస్తామని, కవి సమ్మేళనం ఏర్పాటు చేసి పోతన వైభవం అందరికి తెలిసెలా ముందుకు సాగుతామని గ్రామ సర్పంచ్ రమ్య ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పేర్కోన్నారు. మధురమైన పద్యాలను అందించిన పోతన గ్రామంలో మేము ఉండటం మా భాగ్యమని పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, శ్రీ రామదాసు భజన మండలి మండల అధ్యక్షులు సోమ సత్యం పేర్కోన్నారు. పోతన వైభవం అందరికి అందేలా ప్రభుత్వం పోతన జయంతిని అధికారికంగా నిర్వహించాలని పోతన సాహిత్యకళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భజన మండలి సభ్యులు, వార్డు సభ్యులు వంగాల భాస్కర్, ఉపాధ్యాయుడు కొంగ సురేష్, యువ నాయకుడు ఉడుత నరేష్, ఉప్పలయ్య, కొమురయ్య, పెంతల బిక్షం, సోమ నారాయణ, మారం వెంకన్న, అంజమ్మ, సోమేశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు కోరిన మండల కాంగ్రెస్ యువజన నాయకులు

- శ్రీరామ యూత్ వినాయక మండపానికి కాంగ్రెస్ యువజన నేతల రాక..



**టేక్మాల్ సెప్టెంబర్ 20: (మన ప్రజావాణి)** శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి పుష్పాలు సమర్పించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం అన్నదాత ఫర్టిలైజర్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీరామ యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. యువత ఐక్యంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి సిద్దు, కుసంగి గ్రామ ఉపసర్పంచ్ సుబ్బారావు,వార్డ్ మెంబర్ వెంకట్ గౌడ్,రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్,శ్రీరామ యూత్ సభ్యులు, అంతయ్య,దత్తు,రమేష్, వెంకటేశం, అశోక్,రమేష్, యువజన నాయకులు, స్థానిక యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతాలు వేరైనా.. మానవత్వం ఒకటే.. అన్నదానంతో ఐక్యత బాటలు

- పోత్కపల్లి లో కులమతాలకు అతీతంగా అన్నప్రసాదం..
- మానవత్వమే మహోన్నతమని చాటిన అంబేద్కర్ యూత్





**ఓదెల, సెప్టెంబర్ 20:** కులమతాలకు అతీతంగా మానవత్వమే ప్రధానమనే సందేశాన్ని చాటుతూ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవా దృక్పథాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి షరీఫ్ రూ.5,000 విరాళంగా అందించగా, పాల వెంకటేష్ కూరగాయలను అందించి తన వంతు సహకారం అందించారు. అలాగే సభ్యులు శనిగారపు రాంచందర్, శనిగారపు నర్సయ్య, కొర్రి కుమార్ తదితరులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగాలని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అన్నదానం వంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంతో పాటు సోదరభావాన్ని చాటిచెప్పేందుకు దోహదపడతాయని తెలిపారు.
కార్యక్రమానికి సహకరించిన దాతలు, కమిటీ సభ్యులు, యువతకు అంబేద్కర్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.

# వేల్పుగొండలో చారిత్రక వైభవాన్ని పరిచయం చేసిన హెరిటేజ్ వాక్

- నాటి చరిత్రకు నేటి పర్యాటకుల చూపు
- చరిత్ర వైభవాన్ని తిలకించిన పర్యాటకులు



**టేక్మాల్ సెప్టెంబర్ 20 (మన ప్రజావాణి)** మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో కాకతీయుల కాలం నాటి శ్రీ తుమ్మరేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం 'మెతుకుసీమ వైభవం' ఆధ్వర్యంలో బుర్ర సంతోష్ పర్యవేక్షణ లో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయంలో వెలిసినటువంటి స్వయంభు లింగేశ్వరుని విగ్రహానికిఅర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ తుమ్మరేశ్వర స్వామి ఆలయ చారిత్రాత్మకమైన ప్రాదన్యాన్ని పర్యాటక బృందానికి వివరించి ప్రాంతంలోని చారిత్రాత్మక పురావస్తు సాంస్కృతిక సంపదను భావితరాలకు పరిచయం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుడి దాసు, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, పర్యాటక బృందం సభ్యులు, గ్రామ పెద్దలు లింగమయ్య, తుపాకీ ఆంజనేయులు, అబ్బనీ ప్రకాష్, మోహన గారి యాదగిరి, చకినాల రాజు, కళాలి సాకేత్ గౌడ్, మూడ వెంకటేశం, అంజయ్య, జట్టిగారి సాయిలు, మూడ అంజయ్య, బోయిని శ్రీకాంత్, దాసరి నాగరాజు, రాములు, దుర్గయ్య తదితరులు ఉన్నారు

# సర్పంచ్ నేతృత్వంలో సిద్దూర్‌లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

- వర్షాన్ని లెక్కచేయకుండా భక్తుల సందడి.. గణనాథుడికి ఘనంగా వీడ్కోలు







**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, బైంసా, సెప్టెంబర్ 20:--** నిర్మల్ జిల్లా బైంసా మండలం సిద్దూర్ గ్రామంలో ఏడవ రోజు గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాలేపు దుర్పతి బాయి (సుధాకర్) ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించారు. ఉదయం గణనాథుడికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం భక్తుల నడుమ శోభాయాత్ర ప్రారంభమైంది. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గణపతి నామస్మరణలతో శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి.
నిమజ్జన సమయంలో కుండపోతగా వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. యువకులు నృత్యాలతో సందడి చేయగా, మహిళలు మంగళహారతులతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. వర్షంలోనూ భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.
గ్రామ సర్పంచ్ దుర్పతి బాయి (సుధాకర్) గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దీంతో శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తయింది. అనంతరం సంప్రదాయ పద్ధతిలో గణనాథుడిని గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే అవినాష్, వార్డు సభ్యులు ఆకాష్, ముత్యాన్న, సాగర, సవిత, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

- విద్యార్థులకు ఎస్సై విజయ్ సూచనలు
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచన
- అత్యవసర సమయంలో 100కు సమాచారం ఇవ్వాలని వెల్లడి



**కొమురంభీమ్/బెజ్జూరు, సెప్టెంబర్ 20, (ప్రజావాణి)**బెజ్జూరు:మండలం సలుగుపల్లి గ్రామ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు బెజ్జూరు ఎస్సై విజయ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, సారాయి, గుడుంబా, గుట్కా వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బైక్ నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బలరామ జయంతి వేడుకలు



**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజావాణి)** బలరామ జయంతిని పురస్కరించుకుని రాయికల్ మండలంలోని ఆలూరు, అల్లీపూర్,సింగరావుపేట గ్రామాల్లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం బలరామ జయంతి, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు జెండాను ఎగురవేసి బలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల శంకర్, మండల అధ్యక్షులు బొడ్గం శైలేందర్ రెడ్డి, గ్రామశాఖ కమిటీ సభ్యులు, ఆలూరు సర్పంచ్ నల్లాల స్వామి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రైతు నాయకులు నర్సారెడ్డి, గొడ్డండ్ల రాజగోపాల్, గొడ్డండ్ల అశోక్, గొల్లపెల్లి తిరుపతి, గొల్లపెల్లి గంగాధర్, ఓరుగంటి రాజు, దోమకొండ గణేష్, పుప్పాల రాజారెడ్డి, మూడపెల్లి వేణు, అర్పెల్లి శంకర్, కోరెపు రమేష్, జోగి కిషోర్, కొడిమ్యాల మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో కోల్పోయిన కుటుంబానికి బీమా భరోసా

- పెనుకుల కొమురయ్య కుటుంబానికి రూ.10.86 లక్షల బీమా ప్రయోజనం



**ఓదెల, సెప్టెంబర్ 20:**ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి బీమా సంస్థ ఆర్థిక భరోసాను అందించింది. ఓదెల మండలం నాంసంపల్లె గ్రామానికి చెందిన పెనుకుల కొమురయ్య 2022 సంవత్సరంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.21,803 ప్రీమియంతో బీమా పాలసీ తీసుకున్నారు. ఈ పాలసీని ఓజ్జా శ్రీనివాస్, భిక్కు నాయక్‌ల ద్వారా పొందారు.
ఇటీవల పెనుకుల కొమురయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, పాలసీ నిబంధనల ప్రకారం ప్రమాద బీమా క్లెయిమ్‌ను పరిష్కరించారు. ఇందులో భాగంగా ఆయన భార్య, నామినీ భాగ్యకు రూ.6,84,000 విలువైన బీమా క్లెయిమ్ చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈడీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అదేవిధంగా పాలసీ నిబంధనల ప్రకారం 134 నెలల పాటు నెలకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.4,02,000 పెన్షన్ ప్రయోజనం కుటుంబానికి అందనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీంతో కుటుంబానికి మొత్తం రూ.10,86,000 మేర బీమా ప్రయోజనం లభించనుంది.
ఈ సందర్భంగా ఈడీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అనుకోని ప్రమాదాలు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భాల్లో బీమా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవిష్యత్తు ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బీమా ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం రాకేష్, డీఎం శివకుమార్, డీవోలు గుండేటి మధు, కర్రే కుమారస్వామి, ఓజ్జే శ్రీనివాస్, సుమలత, ఎండీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే సేల్స్ ఆఫీసర్లు రవీందర్ రెడ్డి, అనగంటి శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్, వెంకటస్వామి, చిన్నస్వామి, పూర్ణచందర్, నర్సయ్య, రాజు, మూడోతుల శ్రీనివాస్, మూడోతుల సదయ్య, సూర్యనారాయణ, మల్లేశం, ఎగ్జిక్యూటివ్స్ మహేందర్, ప్రశాంత్, సాయి, హరీష్, మారుతి, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.పెనుకుల కొమురయ్య కుటుంబానికి బీమా ప్రయోజనం అందడంతో కుటుంబ సభ్యులు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శక్తి మహిళా గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా గణపతి హోమం పూజ

- ఆరోవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులు





**జమ్మికుంట సెప్టెంబర్ 20 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఆరో వార్డు ఏడవ వార్డు శ్రీ శక్తి మహిళా గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని ఈరోజు ఉదయం 6:30 ప్రత్యేక గణపతి హోమం పూజ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోని ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులు యాద ధనంజయ్ విజయలక్ష్మి ఆడెపు కిరణ్ కావ్య శ్రీ వరి కొప్పుల సోమేశ్ నిర్మల సబ్బని రాజు సంధ్య నరసింగ మూర్తి పద్మ అయిత భాస్కర్ జ్యోతి మన్నెమ్మ సమ్మయ్య తదితరులు ఆరో వార్డు మహిళల దంపతులు ఏడో వార్డు మహిళ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొనడం ఈ గణపతి హోమం పూజ మన అయ్యగారు బ్రహ్మశ్రీ గొశీడవర్తి శ్రీనివాస శర్మ ప్రత్యేక పూజ నిర్వహించారు

# కొత్తగూడ ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ గా ప్రసాదరావు




**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా జి. ప్రసాదరావు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఆదివారం రోజున స్వీకరించారు. ప్రస్తుతం గూడూరు ఎఫ్ఆర్ఓ గా కొనసాగుతున్న ప్రసాదరావు కు కొత్తగూడ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల టేకు కల్ప వివాదం నేపథ్యంలో కొత్తగూడలో పనిచేసిన అటవీశాఖ అధికారులను సస్పెండ్ కావడంతో, జి. ప్రసాద రావు ను ఇన్‌చార్జ్ ఎఫ్ ఆర్ ఓ గా నియమించారు.

# తెలంగాణ ఉత్తమ పట్టు రైతుగా రాగుల రాజుకు రాష్ట్రస్థాయి అవార్డు



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 20:**సిద్దిపేట జిల్లాకు చెందిన పట్టు రైతు రాగుల రాజుకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. నంగునూరు మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన రాగుల రాజు తెలంగాణ ఉత్తమ పట్టు రైతుగా అవార్డు అందుకున్నారు. బెంగళూరులో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ చేతుల మీదుగా రాగుల రాజు అవార్డును అందుకున్నారు.కేంద్ర పట్టు బోర్డు 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టు పరిశ్రమ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఈ సందర్భంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం తరఫున ఉత్తమ పట్టు రైతుగా రాగుల రాజును ఎంపిక చేశారు. పట్టు సాగులో ఆయన చూపుతున్న ఆసక్తి, కృషి, నాణ్యతకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది.రాగుల రాజు సిద్దిపేట జిల్లాలో పట్టు సాగును ప్రోత్సహిస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ పట్టు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, జాయింట్ డైరెక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడం పట్ల ముంద్రాయి గ్రామస్థులు, నంగునూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాగుల రాజును పలువురు అభినందించారు.రైతు కృషికి దక్కిన ఈ గుర్తింపు సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. పట్టు సాగును చేపట్టే ఇతర రైతులకు ఇది ప్రోత్సాహంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు

# తెలంగాణ చిహ్నాల రూపకర్తగా గుర్తించాలని యామ రాజు వినతి”



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 20:** తెలంగాణ ఉద్యమ సమయంలో తాను రూపొందించిన ప్రతిపాదిత తెలంగాణ చిహ్నాలను పునః పరిశీలించి, వాటి రూపకర్తగా తనను గుర్తించాలని పాలమాకుల ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు యామ రాజు కోరారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యామ రాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా తాను రూపొందించిన ప్రతిపాదిత తెలంగాణ చిహ్నాల ఫైల్‌ను ఆధారాలతో హర్షవర్ధన్ రెడ్డికి అందజేశారు. గతంలో తెలంగాణ చిహ్నాలకు సంబంధించి తాను చేసిన ప్రాతినిధ్యాలనూ వివరించారు. తెలంగాణ చిహ్నాల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పునః పరిశీలనకు కృషి చేయాలని యామ రాజు కోరారు. అలాగే తనను చిహ్నాల రూపకర్తగా గుర్తించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. యామ రాజు అభ్యర్థనపై హర్షవర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు యామ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీజేఏసీ రాష్ట్ర నాయకులు నాగులవంచ చంద్రశేఖర్ రావు, బత్తి రాజు శశి యాదవ్, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంప గోవర్ధన్ రెడ్డి, మధు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆనంద రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఉపాధ్యాయ నాయకులు బోడ ప్రవీణ్, బండి నరసింహులు, మెతుకు పరమేశ్వర్ రెడ్డితో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ చిహ్నాల రూపకల్పనకు సంబంధించిన తన వాదనపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని యామ రాజు కోరడం ఈ సమావేశంలో ప్రధాన అంశంగా నిలిచింది.

# ఇన్స్పైర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా గణపతి హోమం..

- ఆధ్యాత్మిక శోభతో మురిసిన చెన్నారావుపేట గ్రామం!



**చెన్నారావుపేట సెప్టెంబర్ 20 ప్రజావాణి** మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభ ఉప్పొంగింది. స్థానిక ఇన్స్పైర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ మహాగణపతి హోమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. విఘ్న వినాశకుడైన ఆ లంబోదరుని దివ్య అనుగ్రహంతో చెన్నారావుపేట గ్రామం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖశాంతులు, అష్టైశ్వర్యాల తో తులతూగాలని ఆకాంక్షిస్తూ యూత్ సభ్యులు ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని తలపెట్టారు వేద పండితుల మంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాల నడుమ హోమ గుండం నుంచి ఎగసిపడిన హవిస్సులతో ప్రాంగణమంతా ధార్మిక పరిమళాలు,వెల్లివిరిశా యి. ఈ సందర్భంగా ఇన్స్పైర్ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ... కేవలం సామాజిక సేవకే పరిమితం కాకుండా, మన సనాతన ధర్మాన్ని, సాంస్కృతిక మూలాలను కాపాడుకోవడంలో తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది. నేటి యువతలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ, వారిని సన్మార్గంలో నడిపించాలనే సంకల్పంతోనే ఈ పవిత్ర గణపతి హోమాన్ని నిర్వహించాం అని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో యూత్ సభ్యులు తమ కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. హోమానంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ యూత్ సభ్యులు వల్ల భరత్, శరత్, అనిల్, వేణు, దిలీప్, శ్రీకాంత్, వినయ్ లతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# తుమ్మనపల్లి లో ఫించన్ వెరిఫికేషన్.





**హుజురాబాద్ రూరల్ సెప్టెంబర్ :20 ( ప్రజావాణి )**హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో సర్టిఫికేట్స్ స్పెషల్ ఆఫీసర్ సార్ సాయి కుమార్ గారు వెరిఫికేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ అన్నాడి మాధవి-రవీందర్ రెడ్డి గారు,ఉప సర్పంచ్ కాశీరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు మరియు గ్రామ కారోబార్ పొద్దుటూరి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# జనగామలో ఘనంగా జల్సా- ఎ- సీరత్- ఉన్- నబీ సభ





**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజావాణి):**జమియతుల్ ఉలమా జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం జనగామలోని గాయత్రి గార్డెన్స్‌లో జల్సా-ఎ-సీరత్-ఉన్-నబీ, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమియతుల్ ఉలమా జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ హఫీజ్ ఖాస్మీ సాహెబ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జమియతుల్ ఉలమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ సాహెబ్, కరీంనగర్ జమియతుల్ ఉలమా అధ్యక్షులు ముఫ్తీ ముహమ్మద్ యూనస్ ఖాస్మీ సాహెబ్, వరంగల్ జమియతుల్ ఉలమా ప్రధాన కార్యదర్శి ముఫ్తీ జకరియా అహ్మద్ ఖాస్మీ సాహెబ్, హాఫిజ్ రిజ్వాన్ సాహెబ్ తదితరులు హాజరయ్యారు. అలాగే జమియతుల్ ఉలమా జనగామ జిల్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్ రహ్మాన్ సబీలీ సాహెబ్, ఉపాధ్యక్షులు అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్, ఖాజా ముజ్తాహిద్ ఉద్దీన్, మౌలానా షాకిర్ ఖాస్మీ సాహెబ్, మౌలానా ఫసీహుల్ ఇస్లాం సాహెబ్, మౌలానా అమానుల్లా సాహెబ్, మౌలానా రషీద్ సాహెబ్ తదితర ఉలమాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలమాలు మాట్లాడుతూ – ప్రవక్త మహమ్మద్ చూపిన సత్యమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా, చెడు, తప్పుడు పనులకు దూరంగా ఉంటూ అందరితో మంచిగా మెలగాలని సూచించారు. ప్రతి ముస్లిం ఐదు పూటల నమాజును క్రమం తప్పకుండా ఆచరిస్తూ, ప్రవక్త జీవితం మరియు బోధనలను తెలుసుకొని వాటిని తమ జీవితాల్లో అమలు చేయాలన్నారు. ప్రస్తుత కాలంలో యువత మరియు విద్యార్థుల్లో సీరత్ గురించి అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం జమియతుల్ ఉలమా జనగామ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇస్లామిక్ క్విజ్‌లో ప్రతిభ కనబరిచిన 270 మంది విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.5,000, రెండవ బహుమతిగా రూ.3,000, మూడవ బహుమతిగా రూ.2,000 చొప్పున అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముస్లిం పెద్దలు, ఉలమాలు, విద్యార్థులు, మహిళలు, తల్లిదండ్రులు, యువత మరియు వివిధ వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# ప్రజావాణి వార్తకు అధికారుల స్పందన, ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ గోడ

- ప్రజల భద్రతపై విద్యుత్ శాఖ చర్యలు
- అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**హుజూర్నగర్,సెప్టెంబర్ 21 (ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా,హుజూర్నగర్ నియోజకవర్గం,నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం ప్రధాన రహదారి పక్కన రక్షణ లేకుండా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లపై ప్రజావాణిలో ప్రచురితమైన వార్తకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తాజాగా ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు.ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు, ప్రయాణికులు, పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందంటూ ప్రజావాణిలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కల్పించేలా ప్రహరీ గోడ నిర్మించారు. ఈ చర్యతో రామాపురం ప్రధాన రహదారి మీదుగా నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు వార్డు ప్రజలు, రైతులు, స్థానికులకు భద్రతపై కొంత భరోసా ఏర్పడింది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ‘ప్రజావాణి’కి కృతజ్ఞతలు



ప్రజావాణి
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
RNI NO:TGTEL/25/A5443

తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజావాణి పత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యపై స్పందించి తక్షణమే రక్షణ గోడ నిర్మించిన





విద్యుత్ శాఖ అధికారులకు మున్సిపాలిటీ పరిధిలోని రైతులు, వార్డు ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఇలాంటి సమస్యలపై అధికారులు ఇదే విధంగా స్పందిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

# గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా, నిర్వహించేందుకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు

- ఊరేగింపు సమయంలో హై టెన్షన్ వైర్లకు తగలకుండా పోలీసు వారు ఇచ్చిన నిర్ణత రూట్ లో మాత్రమే విగ్రహాలను తీసుకురావాలి.
- డీజే లకు అనుమతి లేదు.
- మైక్ ల అనుమతి కోసం ఏటూరునాగారం,ఖాళా నందు ములుగు సబ్ డివిజన్ వారు ములుగు డిఎస్పీ నందు అనుమతి పొందగలరు.
- తాగి వాహనాలు నడపరాదు.
- జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ములుగు జిల్లాలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ కె. సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, విగ్రహాల ఊరేగింపులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో చెరువులు, వాగులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా భక్త మండలి వారు, ఈత రాని వారు నీటిలోకి వెళ్లవద్దని సూచించారు. చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకువచ్చే తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నిమజ్జనం కోసం వచ్చే వాహనాలను నిర్దేశించిన మార్గాల్లోనే నడపాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఊరేగింపు సమయంలో డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల విషయంలో నిబంధనలు పాటించాలని, బాణాసంచా కాల్చరాదు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ హైటెన్షన్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలకు విగ్రహాలు లేదా ఇతర వస్తువులు తగలకుండా పోలీసులు నిర్ధారించి అనుమతించబడిన దారిలో మాత్రమే తీసుకురావాలని సూచించారు. గణేశ్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజలు పోలీసులకు సహకరిస్తే నిమజ్జన కార్యక్రమాలను మరింత ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు. ములుగు జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేశ్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించగలమని, ములుగు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# గూడూరుమండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు ఏజెన్సీ కి అందించాలి
- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) డిమాండ్

**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అప్పరాజుపల్లి దామరవంచ జగన్ నాయకులగూడెం గ్రామపంచాయతీల పరిధి వివిధ గ్రామాల రైతులు కూలీల సమక్షంలో, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో, కామ్రేడ్ వీరన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ షుగర్ అనేది, అఖిలభారత రైతు సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ పడిగే శ్రీను జిల్లా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాల వలన కరువు తీవ్రత పెరిగిందని, జూన్ నుండి నేటి వరకు పడాల్సిన సాధారణ వర్షపాతం కంటే 22.5% తక్కువగా పడిందని సాధారణ వర్షపాతం కంటే ఆగస్టు





నెలలో 37%, సెప్టెంబర్ నెలలో 77% తక్కువగా పడిందని, జూన్ నుండి నేటి వరకు రాష్ట్రంలో 626 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 485 మిల్లీమీటర్లు మాత్రమే కురిసిందని వారు అన్నారు. జిల్లాలో 40 శాతం వరకు లోటు వర్షపాతం నమోదు అయిందని, రాష్ట్రంలో మొత్తం 621 మండలాలకు గాను, 376 మండలాలు కరువు బారిన పడ్డాయని వ్యాఖ్యానించారు. భూగర్భ జలాలు తగ్గిపోయి బావుల లో, బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటయని అన్నారు. గత సంవత్సరం కంటే వరి సాగు 12 లక్షల ఎకరాలు తగ్గిందని, పత్తి ఇతర మెట్ట పంటలు పూత ఖాతా దశకు వస్తున్న ఈ సెప్టెంబర్ నెలలో మరీ తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల భూమిలో తేమ తగ్గి పైర్ల ఎదుగుదల కూడా ఆగిపోతుందనీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే వరితో సహా వేసిన పంటలన్నీ ఎండిపోతాయని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడూరు మండలాన్ని అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ జోగా రణధీర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ పడిగే శ్రీను, కామ్రేడ్ వాంకుడోత్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజ్యం పోయే.. రాక్షస పాలన వచ్చే...!

- మోటకొండూరులో మాజీ మంత్రి హరీశ్ రావు సింహ గర్జన.
- అధికార పార్టీ తీరుపై హరీష్ రావు ఫైర్.
- 22ఏ పేరుతో పేదల ఆస్తుల విలువ సున్నా..!
- ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా పోరాటం తప్పదు..!



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 20 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి , బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెట్టారని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరులో నిర్వహించిన పార్టీ చేరికల సభలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ హయాంలో రైతుల కళ్లల్లో ఆనందం చూస్తే..నేడు కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లు మిగిలాయని మోట కొండూరు సభలో మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. మోట కొండూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మల్లేశ్ యాదవ్ , పద్మారెడ్డి , శోభన్ రెడ్డిలతో పాటు వందలాది మంది కార్య కర్తలు హరీశ్ రావు సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్ రావు, కాంగ్రెస్ వైఫల్యాలను ఏకి పారేశారు. తెలంగాణలో రైతు పాలన పోయి రాక్షస పాలన నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటల కరెంట్ వచ్చింది. రాత్రిపూట కూడా బావుల కాడ కరెంట్ ఉండేది. ఇప్పుడు ఎన్ని గంటలు వస్తున్నది..? ఏడు , ఎనిమిది గంటలు వస్తున్నది. కొన్ని ప్రాంతాలలో పగలు ఆరు గంటలే వస్తున్నది. మోటార్లు ట్రిప్ అయితే వెనక మడికి నీళ్లు అందుతలేవు. కరెంట్ కోతలకు 'ఎల్ ని నో' కారణ మంటూ ప్రభుత్వం కుంటిసాకులు చెబు తోందని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ.. బొగ్గు లేదంటూ ప్లాంట్లలో ఉత్పత్తి నిలిపివేసి రైతుల కు కోతలు పెడుతున్నారని దుయ్యబట్టారు. కల్వకుర్తి, ఏఎంఆర్ ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుల మోటార్లు ఆన్ చేయకపోవడం వల్లే పంటలకు సాగునీరు అందడం లేదని ఆరో పించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. రేవంత్ రెడ్డి అసమర్థత తెచ్చిన కరువని ధ్వజ మెత్తారు. రైతుబంధు , రుణ మాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా విపత్తు లోనూ కేసీఆర్ రైతుబంధు ఆపలేదని..కానీ నేడు ఎకరానికి రూ. 15,000 ఇస్తామని చెప్పి వరుసగా మూడు పంటల రైతు బంధును ఎగ్గొట్టారని విమర్శించారు. ఆగస్టు 15 నాటికి సంపూర్ణ రుణ మాఫీ చేస్తామని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిపై ఒట్టేసి దేవుడినే మోసం చేశారని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోళ్లలో క్వింటాకు నాలుగు నుంచి ఐదు కిలోల తరుగు తీస్తూ రైతులను మిల్లర్ల చేతుల్లో దోపిడీకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

?ఆలేరు , మోటకొండూరు నుంచి రైతులు వచ్చి చెబుతూ..మా ఊరు ఊరే 22ఏ లో పెట్టారు..మా ఇండ్లు , మా భూములు 22ఏ లో పెట్టారని వచ్చారు. రాత్రికి రాత్రే విలువను సున్నా చేసి.. రోడ్డు మీద పడేస్తే మేం మాట్లాడొద్దా..? నువ్వు అక్రమ కేసులు పెట్టినా, జైల్లో వేస్తా అన్నా భయ పడేదిలేదు..ఉద్యమాల్లో లాఠీలు , జైళ్లు చూసి వచ్చినోళ్లం మేం. మోట కొండూరు ప్రాంతంలో పేదలు , రైతుల భూము లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి వాటి విలువను సున్నా చేశారని హరీశ్ రావు మండి పడ్డారు. బాధితుల పక్షాన నిలబడితే ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని..ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మోట కొండూరులో 24/7 పీహెచ్‌సీ మంజూరు చేసి భవనం కట్టిస్తే..నేటి కాంగ్రెస్ పాలనలో కనీసం డాక్టర్లు , సూదులు , మందులు లేక ప్రజలు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసరా పింఛన్ రూ. 4,000, మహిళలకు రూ. 2,500 మహాలక్ష్మి సాయం, 2 లక్షల ఉద్యోగాల హామీలు ఎటుపోయాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు అమలయ్యేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వబోమని..ప్రజా క్షేత్రంలో గట్టిగా పోరాడు తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , బ్యారేజ్ పార్లమెంటు ఇన్చార్జ్ క్యామ మల్లేష్ , కర్నే ప్రభాకర్ , భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి BRS టికెట్ సిరికొండ మధుసూదనాచారికే ఫిక్స్?

- మాజీ స్పీకర్ కు మళ్ళీ ఛాన్స్ ఇవ్వనున్న KCR
- అధికారిక ప్రకటనకు రంగం సిద్ధం



**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 20( మన ప్రజావాణి ):** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో BRS అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది.తెలంగాణ తొలి అసెంబ్లీ స్పీకర్, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి కి వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడానికి BRS అధినేత KCR గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.భూపాలపల్లి, చిట్యాల, మొగుళ్ళపల్లి, గోరికొత్తపల్లి,రేగొండ మండలంలోని, గ్రామాల్లో సిరికొండ అనుచరులు ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టారు. "అన్న వస్తున్నాడు" అంటూ సోషల్ మీడియాలో పోస్టర్లు వైరల్ అవుతున్నాయి.2014 లో భూపాలపల్లి నుండి గెలిచి స్పీకర్ గా చేసిన మధుసూదనాచారి, 2018, 2023 ఎన్నికల్లో ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదలలేదు. సింగరేణి కార్మికులు, BC ఓటర్లలో ఆయనకు బలమైన పట్టు ఉంది.దీంతో వచ్చే ఎన్నికల్లో గండ్ర సత్యనారాయణ రావు (కాంగ్రెస్) Vs సిరికొండ మధుసూదనాచారి (BRS) మధ్య మరోసారి హోరాహోరీ పోరు తప్పదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# వినాయక నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

- విగ్రహం దాత యాళ్ల ఉమా .శ్రీనివాస్ రెడ్డి దంపతులు
- వినాయకనగర్ యూత్
- వినాయక నగర్.లోఘనంగా నవరాత్రి ఉత్సవాలు




**జమ్మికుంట సెప్టెంబర్ 20 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 20వ వార్డులో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు శ్రీ సిద్ధి వినాయక ఆశీర్వాదాన్ని తీసుకున్నారు వినాక నగర్ కుటుంబ సభ్యులుకోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి గాంచిన ఆలయంలో ప్రతీ ఏటా గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వినాయక నగర్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్రీడాకారులు జిల్లాకు గౌరవం తీసుకురావాలి

- పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు




**మన ప్రజావాణి మందమర్రి:-**క్రీడాకారులు లక్ష్యంతో జట్టు కోసం ఆడి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ నెట్‌బాల్ అండర్-14, 17 బాలబాలికల సెలక్షన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు తనలోని ప్రతిభ, నైపుణ్యాలను పూర్తి స్థాయిలో ప్రదర్శించి, జిల్లా జట్టులో స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి యాకుబ్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలు పట్టణంలో నిర్వహించడం రెండవసారని, గత సంవత్సరం ఈ కృష్ణవేణి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో ఆడారని, ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం కోశాధికారి కనపర్తి రమేష్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో ఎంపిక కావడం అవకాశం మాత్రమే కాదని, ఒక బాధ్యత సైతమని తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మైదానంలో వారు చేసే ప్రతి ప్రయత్నం వారి కృషికి ప్రతిబింబంగా నిలుస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఆటతో పాటు మాట తీరు, ప్రవర్తన, నడవడిక, క్రమశిక్షణ విషయంలో సైతం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒక క్రీడాకారుడి ప్రవర్తనపై తల్లిదండ్రులు, గురువులు, కోచ్ లు, సంస్థల గౌరవ ప్రతిష్టలు ఆధారపడి ఉంటాయని తెలిపారు. విజయం సాధించినప్పుడు వినయంగా ఉండాలని, ఓటమి ఎదురైనప్పుడు నిరుత్సాహపడకుండా దానిని పాఠంగా తీసుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ రాంవేణు, పీడీ ఆకృతి, ప్రవీణ్, పీఈటీ లు అంకిల, సంతోష్ లు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చన పూజలు



**రాయికల్, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని గోసంగి వాడలో గోసంగి యువజన సంఘం, రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద ఆదివారం మహిళలచే సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ స్త్రీల సౌభాగ్యానికి చిహ్నం కుంకుమ అని, హిందూ ధర్మంలో కుంకుమ ధరించడం వల్ల దిష్టి దోషాలు తొలగిపోయి సుఖ సంతోషాలు చేకూరుతాయని వివరించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కలమడుగు తిరుపతి, నవదీప్, అల్లె పురుషోత్తం,రవికుమార్, భూమేష్,రమేష్,పవన్, శ్రీకాంత్, మల్లేష్, రాజు, శ్యామ్, రఘు, చిన్ననర్సయ్య, పెద్దనర్సయ్య, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కుల ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి

- అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్
- సంఘం జిల్లా మహా సభ విజయవంతం





**మన ప్రజావాణి మందమర్రి:-**యాదవ కుల బాంధవులందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉంటూ, యాదవ కుల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇందు గార్డెన్స్ ప్రాంగణంలో అఖిల భారత యాదవ జిల్లా మహాసభ నిర్వహించగా, ఆ కార్యక్రమానికి జిల్లాలోని 18 మండలాల యాదవ కుల సంఘం ప్రతినిధులతో కలిసి బండి సదానందం యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల నాయకులు మాట్లాడుతూ, యాదవులు కలిసిమెలిసి ఉండాలని, ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ, యాదవ కులంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా అందరం ఏకంగా సమస్యను ఎదుర్కొని, పరిష్కార మార్గాన్ని వెతకాలని సూచించారు. అనంతరం బండి సదానందం మాట్లాడుతూ, ఈ భూమ్మీద నాటి కాలం నుండి నేటి వరకు నీతి, నిజాయితీకి మారుపేరుగా యాదవ కులం ఉందన్నారు. శ్రీకృష్ణుడు పుట్టిన ఈ భూమిపై యాదవ కులానికి ఆదరణ పెంచాలని, ఈ కులంలో పుట్టినందుకు తాను చాలా సంతోషపడుతున్నానని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో రానున్న రోజుల్లో గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసి, కొద్ది రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న యాదవ కులస్తులందరినీ ఏకం చేసి, మంచిర్యాల గడ్డపై ఔరా అనే విధంగా భారీ బహిరంగ సభను చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అదేవిధంగా యంగ్ అండ్ డైనమిక్ నాయకుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆశీస్సులతో జిల్లా ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి సంసిద్ధమవుతున్నామన్నారు. యాదవ సంఘ భవనాల నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా ఎమ్మెల్యే, ఎంపీ లకు కుల సభ్యులందరి పక్షాన వినతి పత్రం ఇస్తామని, కుల సభ్యులందరూ సహాయ సహకారాలు అందించి, యాదవ కుల ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోటార్ కేబుల్స్ చోరీ..రైతులకు కష్టాలు

- పది మంది రైతుల పంటలకు నీటి ఇబ్బందులు



**చిలుకూరు, సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో విద్యుత్ మోటార్ల కేబుల్స్ చోరీకి గురైన ఘటన కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు పది మంది రైతులకు చెందిన మోటార్ల వద్ద నుంచి స్టార్టర్ల వరకు ఉన్న కేబుల్స్‌ను కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. శనివారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు కేబుల్స్ కనిపించకపోవడంతో విషయాన్ని గుర్తించారు.కేబుల్స్ చోరీ కావడంతో మోటార్లు పనిచేయక పంటలకు నీరందించలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా కేబుల్స్ చోరీలు జరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఘటనపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి, చోరీకి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కనీవినీ ఎరుగని రీతిలో కవితా పండుగ

- భద్రాచలంలో ద్వి శతాధిక కవి సమ్మేళనం
- పట్టణానికి చెందిన సీని యర్ జర్నలిస్ట్, కవి మట్టె రవీందర్ కు అక్షర కిరీటి బిరుదు




**మన ప్రజావాణి మందమర్రి:-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం చేరువలోని ఎటపాక పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం ద్వి శతాధిక కవి సమ్మేళన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్ పర్సన్ వి వరలక్ష్మి సారథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్వహణలో, శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ఈ బృహత్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కవుల నుండి అశేష ఆదరణ లభించగా, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 200 మంది కవులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ కవితా గానాలను ఆవిష్కరించడంతో భద్రాద్రి పుణ్యక్షేత్రం పులకించింది. సీనియర్ జర్నలిస్ట్, పట్టణ కవి మట్టె రవీందర్ కు సత్కారం ఈకార్యక్రమానికి జిల్లా నుండి ముగ్గురు కవులు పాల్గొనగా, వీరిలో పట్టణానికి కి చెందిన సీనియర్ పాత్రికేయులు, కవి మట్టె రవీందర్ ఉండటం విశేషం. కలంతో సమాజాన్ని తట్టి నడిపించే పాత్రికేయుల్లో ఒకరైన మట్టె రవీందర్ ఈ మహోన్నత వేదికపై మౌనం వీడనా..? అనే కవితను ఆలపించారు. ఇందుకు గాను శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహకులు ఆయనను అక్షర కిరీటి అనే బిరుదుతో సత్కరించి, ప్రత్యేక మెమొంటో, ప్రశంసా పత్రం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహూల్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు బి ఈశ్వరీ భూషణం, కళావేదిక అధికార ప్రతినిధి, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ వి వరలక్ష్మి సాయిరాం, జాతీయ ప్రణాళికా అధికారి డాక్టర్ పార్థసారథి, రాష్ట్ర కో-ఆర్డినేటర్ తోటమళ్ల సురేష్ బాబు, చారిత్రక కవులు శ్రీనాథుడి ముని మనవడు కావూరి శ్రీనివాస రావు, భద్రాచల ఆస్థాన కవి కంచెర్ల గోపన్న వంశీయులు కంచెర్ల శ్రీనివాస్, పలువురు కవులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం




**పెద్దవంగర సెప్టెంబర్ 20ప్రజావాణి. .**గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో ఆర్ సి తండా ఎక్స్ రోడ్డు వద్ద శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఉప సర్పంచ్ అనపురం వినోద్ కుమార్, పాల్గొని గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఏడ్ల సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తులసి వేణు,ఎదునూరి రామచంద్రు,రాము, సంపత్, రాయరాపు రాజు, మడిపేద్ది యాకయ్య, సాయి, కుక్కల వీరన్న, బిక్షం, రామ్మూర్తి, లక్ష్మణ్,సన్నీ, చెర్రీ, బబ్లు,తులసి రితిక్, రిషి, శ్రీయాన్స్ సోమయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఇండియన్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా మారపల్లి రాజేష్ ఎన్నిక

- జాతీయ చైర్మన్ అఖిలేష్ రెడ్డి తెలంగాణ అధ్యక్షులు బతుల శంకర్ రాష్ట్ర ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్




**జమ్మికుంట సెప్టెంబర్ 20 (ప్రజావాణి)**ఇండియన్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మారపల్లి రాజేష్ నియమితులయ్యారుమానవ హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం ఆర్టీఐపై ప్రజల్లో అవగాహన కల్పించడం తన ప్రధాన లక్ష్యమని రాజేష్ తెలిపారుఈ సందర్భంగా జాతీయ చైర్మన్ అఖిలేష్ రెడ్డి తెలంగాణ అధ్యక్షులు బతుల శంకర్ రాష్ట్ర ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారురాజేష్ నియామకంపై సంస్థ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కరీంనగర్ జిల్లాలో మానవ హక్కులు ఆర్టీఐ అవగాహన సామాజిక న్యాయం కోసం మరింత విస్తృతంగా పనిచేస్తామని తెలిపారు

# యాదగిరిపెల్లిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 20** మిర్యాలగూడ మండలం యాదగిరిపెల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఈరోజు గ్రామంలోని పలు గణేష్ మండపాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – BLR కుటుంబ సమేతంగా సందర్శించారు... ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి – BLR మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు...ఈ కార్యక్రమంలో సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో రేపు మంత్రి తుమ్మల పర్యటన: రూ. 4.63 కోట్లతో నిర్మించిన వంతెన ప్రారంభం



**ములకలపల్లి, సెప్టెంబర్ 20(మన సమగ్ర ప్రజావాణి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం (సెప్టెంబర్ 21) పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా తొలుత చాపరాలపల్లి వద్ద పాములేరుపై రూ. 463 లక్షల (రూ. 4.63 కోట్లు) వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ వంతెనను మంత్రి ప్రారంభించనున్నారు. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడనుంది. ముఖ్యంగా వర్షాకాలంలో పాములేరు వరద ప్రవాహం వల్ల ఏటా ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అనంతరం మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే ఆదినారాయణతో కలిసి సీతారామ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, పనుల దశలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వివరాలు తెలుసుకోనున్నారు. మంత్రి రాకను పురస్కరించుకుని అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు

# పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

- ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయం



**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**దాడి రియాన్షిక జన్మదినం సందర్భంగా ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసి, మానవత్వం చాటారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం రడగంబాల బస్తీలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ తాజ్ కుమార్తె వివాహానికి ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని వారి నివాసంలో సొసైటీ ఆధ్వర్యంలో 9 వేల రూపాయల నగదు, ఐదు లీటర్ల వంటనూనె ను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, ముందుగా దాడి రియాన్షిక కు జన్నదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి రడగంబాల బస్తీకి చెందిన మహమ్మద్ తాజ్ దంపతులు ఆటో డ్రైవర్ వృత్తి ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి ముగ్గురు సంతానం కాగా, వారి కుమార్తెకు ఇటీవల వివాహం నిశ్చయమైందని తెలిపారు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వెంటనే స్పందించి, బిర్లా ఓపస్ టిఎస్ఎం దాడి రాజు ను సంప్రదించి, తాజ్ కుటుంబ పరిస్థితిని వివరించడంతో స్పందించిన దాత దాడి రాజు తన కుమార్తె దాడి రియాన్షిక పుట్టినరోజు సందర్భంగా ఆ పేద కుటుంబానికి 9 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 5 కిలోల వంట నూనెను అందజేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బిర్లా ఓపస్ టిఎస్ఎం దాడి రాజు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రియాన్షిక కు, దాత దాడి రాజు కు, ఆయన కుటుంబ సభ్యులకు, ఏల్పుల కిరణ్, షారుక్, గణేష్, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు తాజ్ , ఆయన కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజు, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, సభ్యులు జావిద్ పాషా, నాగరాజు, వంశీ లు పాల్గొన్నారు.

# పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన శ్రీకారం చుట్టిన - మంత్రులు

**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం మదనాపురం వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దేవరకద్ర నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, కోర్టు నూతన భవనం, ఉకచెట్టు వాగుపై హై లెవల్ బ్రిడ్జి వంటి కీలక పనులు చేపడుతున్నామని చెప్పారు. కురుమూర్తి దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రూ.110 కోట్లతో ఘాట్ రోడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కర్వేన రిజర్వాయర్ పనులను పూర్తి చేసి 7--8 నెలల్లో నీటితో నింపేలా చర్యలు తీసుకుంటామని, దీనివల్ల ఈ ప్రాంతం మరింత సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. మదనాపురం, మూసాపేట, కౌకుంట్ల మండలాల్లో రూ.49 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ సముదాయాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేశామని, దసరాలోపు పనులకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు.



రాష్ట్రవ్యాప్తంగా నూవీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, గత ప్రభుత్వ అప్పుల భారంతో అభివృద్ధి పనులకు నిధులు సమీకరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో రూ.5 లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, పేద కుటుంబాలు గృహప్రవేశాలు చేసుకుంటున్న దృశ్యాలు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని



నిర్మూలించవచ్చనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సులు,సూపర్ మార్కెట్లు,పెట్రోల్ బంకులు వంటి అవకాశాలను కల్పిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..

**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** దేవరకొండ మండలం కొమ్ముతండాలోని భీమనపల్లి చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదివారం నిమజ్జన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వినాయక విగ్రహాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లు, రెస్క్యూ సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన చోట క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతంలో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి వచ్చే ప్రతి వినాయక విగ్రహాన్ని రిజిస్టర్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, విగ్రహాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నట్లు వెల్లడించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం



కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు నిమజ్జన ప్రాంతానికి వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనంలో పాల్గొనే నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖ సూచించే భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని



జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. గజ ఈతగాళ్లు, పోలీసు సిబ్బంది సూచనలను పాటిస్తూ ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పారిశుద్ధ్య తదితర శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డీఎస్పీ, శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి
- 1,60,000 రూపాయలతో ఏర్పాటుచేసిన అలవాల కొండయ్య- పుష్ప దంపతులు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి పాత బొడ్రాయి సెంటర్లోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అలవాల కొండయ్య- పుష్ప దంపతులు కుమారుడు అలవాల గోపీనాథ్ 1,60,000 రూపాయలు అన్నదాన కార్యక్రమానికి వితరణగా అందజేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇనుకుళ్ళ నాగసురారెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలు, క్రమశిక్షణగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ పాత బొడ్రాయి సెంటర్



యూత్ ను అభినందించారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో విలువైనదని కొనియాడారు. తన సొంత డబ్బుతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించిన అలవాల కొండయ్య-పుష్ప దంపతులు కుమారుడు గోపీనాథ్ అందించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాకులు తగిన చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.. స్థానిక పోలీస్ నియమ నిబంధనల లోబడి నిమజ్జనా కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్దన్ రావు, చల్లా బద్రారెడ్డి, మధిర శ్రీనివాస్ రెడ్డి, మందటి నరేష్, ఇనుకుల్ల బ్రహ్మ రెడ్డి,లింగం రాంబాబు, కొండపరెడ్డి రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ మండే రామలింగయ్య, మండే శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, దారగాని రామారావు,అలవాల వెంకట నరసయ్య, లింగం రంగారావు, రేకం వెంకటేశ్వర్లు,మండే చంద్రయ్య,యడ్ల భద్రయ్య, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరీదు వంశీకృష్ణ, ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు రేఖం హరీష్, మండే ఉదయ్ కిరణ్ మండే సతీష్, వత్సవాయి కోటి, వత్సవాయి కిరణ్, వత్సవాయి అనిల్,రేఖం నరేందర్, మండే వేణు, అలవాల ఉదయ్ నవీన్, అలవాల జయంత్, అలవాల విగ్నేష్, బాల గోపి, అలవాల అవినాష్, సతీష్ బాల సతీష్ బాల సాయి నిఖిల్, మండే కోటి రామేశ్వరరావు, వత్సవాయి కోటేశ్వరరావు, వినాయక విగ్రహ దాత గోనె గోపి-రాజ్ భార్గవి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక లలితా సహస్రనామ పారాయణం -- మహా హారతితో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య 7వ రోజుకు చేరుకున్నాయి. కత్తి కార్తిక గౌడ్ అక్కగారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సుమారు 250 మందికి పైగా మహిళలతో సామూహిక లలితా సహస్రనామ పారాయణం అనంతరం మహా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా హారతిలో పాల్గొన్నారు. అనంతరం అందే గ్రామ భజన సంగం సభ్యులు భక్తి గీతాలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అక్కగారు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం చిన్నారుల కోసం ఆటపాటలు,



సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం సంతోషంగా ఉందని అక్కగారు తెలిపారు.

# వరంగల్ విమానాశ్రయానికి "దొడ్డి కొమురయ్య విమానాశ్రయం"గా నామకరణం చేయాలి

● GMPS రాష్ట్ర కమిటీ డిమాండ్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజావాణి):**వరంగల్ మామునూరులో నిర్మించనున్న విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (+వీూూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.వరంగల్ విమానాశ్రయానికి పేరు సూచించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రజలను కోరిన నేపథ్యంలో, దొడ్డి కొమురయ్య పేరును పరిశీలించాలని +వీూూ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తోంది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ పూర్తయి, భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ చరిత్రలో చిరస్మరణీయమైన పేరు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన తొలి




అమరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచారు. ఆయన అమరత్వం తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాట చరిత్రకు ప్రతీకగా నిలిచింది. వరంగల్ ప్రాంతానికి చెందిన ఒక చారిత్రక వ్యక్తి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా తెలంగాణ చరిత్ర, రైతాంగ పోరాట వారసత్వం, సామాజిక న్యాయ విలువలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి, ఆ ఉద్యమానికి నాటి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ఉపయోగపడిందని అన్ని పార్టీల నేతలు అనేక సందర్భాల్లో చెప్పి ఉన్నారన్నారు.ప్రభుత్వం గతంలో కోటి మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి ఐలమ్మ పేరు పెట్టడం, ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయానికి సమ్మక్క-సారలమ్మ పేరు పెట్టడం అభినందనీయమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి, దొరతనానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపిన చైతన్యవంతమైన నేల అని, అలాంటి నేలకు మళ్లీ రాచరికపు రాజులు, రాణుల పేర్లు పెట్టాలని చర్చ చేయడం సరికాదన్నారు. విమానాశ్రయం కేవలం ప్రయాణ సౌకర్యానికి సంబంధించిన మౌలిక వసతి మాత్రమే కాకుండా, వరంగల్ చారిత్రక సామాజిక గుర్తింపును ప్రపంచానికి పరిచయం చేసే ఒక ముఖ్యమైన వేదికగా మారనున్నందున, దానికి పేరు పెట్టే విషయంలో తెలంగాణ ఉద్యమ, రైతాంగ, సామాజిక చరిత్రకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, దొడ్డి కొమురయ్య పేరును అంతిమ నిర్ణయంగా తీసుకోవాలని కమిటీ కోరింది.

# ఆపద సమయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

● ఆర్థిక సహాయం అందజేసినమాజీ ఎంపీటీసీ జీడీ దేవేందర్



**జమ్మికుంట సెప్టెంబర్ 20 ( ప్రజావాణి)** కరీంనగర్. జిల్లావీణవంక మండలం లోని వల్బపూర్ గ్రామానికి చెందిన నాలుబాల శ్రీనివాస్ కుమారుడు సంజయ్ (20) గత సంవత్సరం నుంచి క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవలమృతిచెందారుయువకుడి మృతితో కుటుంబంలోవిషాదఛాయలు అలుముకున్నాయి విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ జీడీ దేవేందర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారుసంజయ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి తన వంతుగా ఆర్థికసాయంఅందజేశారుబాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారుఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు జీడీ దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్థులు అభినందించారుఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జీడీ దేవేందర్ జీడీ వెంకట స్వామి చాడ రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వీరబోయిన శ్రీనివాస్ జీడీ మధు జీడీ రాజు తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు

# కనుకులగిద్దలో ఘనంగా మహా అన్నదానం....

**హుజురాబాద్ రూరల్, ( ప్రజావాణి )సెప్టెంబర్: 20** హుజురాబాద్ మండలం కనుకూలగిద్ద గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నదాతలు నెల్లుట్ల కనుకయ్య-- ధర్మవతి దంపతులు భక్తిశ్రద్ధలతో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, గ్రామస్థులకు దంపతులు స్వయంగా అన్నం, వంటకాలను వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. నెల్లూట్ల కనుకయ్య - దర్మవతి దంపతుల సేవాభావాన్ని కమిటీ సభ్యులు అభినందించారు. విఘ్నేశ్వరుని కృపతో దంపతుల కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. గ్రామస్థులు, భక్తులు అన్నదానంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.



# గణపతుల వద్ద..కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణలు

**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వాముల మండపాల వద్ద భక్తుల అన్నప్రసాద వితరణ పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదివారం పలు లంబోదరుల ప్రతిమల వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

హనుమాన్ టెంపుల్ గణపతి వద్ద..

హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన గణపతి ఆలయం వద్ద రిటైర్డ్ ఏఎస్ఐ పోలోజు మదనాచారి జయమ్మ దంపతులు ,వీరి కుమారుడు కోడలు కానిస్టేబుల్ రవికుమార్ జ్యోతి దంపతులు మదనాచారి తల్లిదండ్రులు స్వర్గీయ రామ బ్రహ్మాచారి భద్రమ్మల పేరున మహా ప్రసాద వితరణ చేశారు. సుమారు 500 మంది స్వామి వారి సన్నిధిలో అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

స్టూడెంట్ యూత్ వినాయకుని వద్ద..

స్టూడెంట్ యూత్ ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని వద్ద వార్డు సభ్యులు బైరు వెంకటేశ్వర్లు సావిత్ర దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా, సుమారు 500 మంది స్వీకరించారు.

కొత్తవాడ బొజ్జ గణపయ్య వద్ద..

గ్రామంలోని కొత్త వాడ లో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్య వద్ద స్థానిక వెజిటబుల్ బిజినెస్ దంపతులు గోపు చంద్రారెడ్డి కవిత ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 500




మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయగా భగవద్భక్తులు స్వీకరించారు.

ముత్యాలమ్మ టెంపుల్ గణపతి వద్ద..

శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం కళావేదిక వద్ద ముత్యాలమ్మ తల్లి యూత్ ఏర్పాటుచేసిన విగ్నేశ్వర స్వామి వద్ద మద్యబోయిన శ్రీనివాస్ సావిత్ర వీరి కుమారులు ప్రసాద్ లక్ష్మి దంపతులు స్వామివారి సన్నిధిలో అన్నదాన ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. 500 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

శివశక్తి యూత్ గణపతి వద్ద..

విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని శివశక్తి గణపతి



ఆలయం వద్ద మహాన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఇనుగుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంభం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి భగవత్ కృపకు పాత్రులయ్యారు.

బొడ్రాయి గణపతి వద్ద..

గ్రామంలోని బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ మహాగణపతి మండపం వద్ద చిర్రబోయిన బ్రదర్స్ కొమురయ్య యాదవ్,సతీష్ యాదవ్, చెడుపాక శ్రీను ఆధ్వర్యంలో మహాన్న ప్రసాద వితరణ నిర్వహించారు.భగవత్ భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆయా కార్యక్రమాలలో గ్రామ సర్పంచి వార్డు సభ్యులు గ్రామ ప్రముఖులు ఆలయ కమిటీల నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచులకు శిక్షణ గ్రామాభివృద్ధిపై దిశానిర్దేశ






**కొమ్మురం బీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్:** పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్‌లో సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ ఇన్‌చార్జ్ సుభాష్ ఎక్కర అరీఫ్ నేషనల్ ట్రైనర్లు దీదీ జ్యోత్స్న , రవీందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామస్థాయిలో స్థానిక పాలన, సర్పంచుల బాధ్యతలు, గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని శిక్షణలో వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు తాజామాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యకులు జిల్లా నాయకులు పాల్గొన్నారుద

# సాదిరెడ్డి పల్లి పాఠశాల ను నిర్వీర్యం చేయొద్దు

● గ్రామస్థుల నిరసనకు తుడుందెబ్బ మద్దతు

**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం సాధిరెడ్డి పల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులని అక్రమంగా, డిప్యూటేషన్ చేస్తూ పాఠశాలలోని విద్యార్థులకు విద్య అందకుండా చేసి పాఠశాలను మూసి వేయడం కోసం కుట్ర చేయడం సబబుకాదని, ఉపాధ్యాయుల తరలింపు ను నిలిపివేయాలని, ఆదివారం రోజున గ్రామస్థులు పాఠశాల ముందు నిరసన కార్యక్రమం ను చేపట్టారు. సాదిరెడ్డి పల్లి ఎన్ వై సి అధ్యక్షుడు ఈక శ్రీధర్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ అధికారులు పాఠశాలను పట్టించుకోకుండా ఉండటం తో పాటు, సరైన వసతి సౌకర్యాలు లేక ప్రస్తుతం ఉన్న విద్యార్థులు భయానక వాతావరణంలో బిక్కు బిక్కు మంటూ.. చదువులు కొనసాగిస్తున్నారని, ఈ పాఠశాలకు బిల్డింగ్ సాంక్షన్ అయి సంవత్సరం గడుస్తున్నా! ఇప్పటికి నిర్మాణం చేపట్టక పోవడం చాలా విచారంగా ఉందని, పాఠశాల ఆవరనము అంతా గడ్డి,




పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉందని, కనీసం ప్రహరీ గోడ కూడ లేక పోవడం బాధ కరంగా ఉందని, శానిటేషన్ కూడ చేయడం లేదని, వంట గది సైతం లేకపోవడం నిర్వాహనలేమికి నిలువుటద్దపు నిదర్శనంగా ఉందని అన్నారు. అదేవిధంగా తుడుందెబ్బ జిల్లా సమన్వయ కర్త ఆలూరి రాజు మాట్లాడుతూ... ఒకప్పుడు ఈ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండేవారని ఈ పాఠశాల ను అధికారులు నిర్లక్ష్యం చేయడం మూలంగానే, ఇలాంటి పరిస్థితి దాపురించిదని, ఈ పాఠశాలను విద్యార్థుల శాతం తక్కువ ఉందనే కుంటిసాకుతో పాఠశాలను మూసి వేసేందుకు ఉపాధ్యాయులను ఒకొక్కరిగా డిప్యూటేషన్ చేస్తున్న అధికారులారా? తక్షణమే ఈ తప్పుడు విధానమును మానుకోవాలని, ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్, ఐటీడి ఏ పీవోలు స్పందించి, పాఠశాల పునరుద్ధరణ పట్ల శ్రద్ధ చూపాలని, లేనియెడల దశల వారీగా ఆందోళనలు చేస్తామని? డిప్యూటేషన్ పై పంపిన ఉపాధ్యాయులను తిరిగి పాఠశాల కు రప్పించాలని, ఇట్టి విషయం లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవ చూపి పాఠశాలను కాపడాలని, తమ నియోజక వర్గం లోని ఈ పాఠశాలకు మంజూరి అయిన బిల్డింగ్ ల నిర్మాణం పనులను చేపట్టే దిశగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈక విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ పులషం పాపయ్య, ఆలూరి కిరణ్ కుమార్, ఆలూరి వంశీ పటేల్, వాసం నాగయ్య, ధనసరి సారంగ పాణి , బంగారు చరణ్, ఈగం యాకయ్య, ధనసరి సమ్మయ్య, వట్టం సారయ్య, లు పాల్గొన్నారు.

# రోప్ స్కిప్పింగ్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు..

● సత్తా చాటిన పిర్జాదిగూడకు చెందిన అభియ షారోన్..

**మేడిపల్లి సెప్టెంబర్ 20 ( మన ప్రజావాణి)** రోప్ స్కిప్పింగ్ క్రీడాకారులకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. నారపల్లిలోని రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి జంప్ రోప్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు మంచి భవిష్యత్తును అందిస్తాయన్నారు. తెలంగాణ క్రీడాకారులు భవిష్యత్‌లో ఏషియన్ గేమ్స్‌లో సత్తా చాటి దేశానికి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.కాగా




పీర్జాదిగూడ కు చెందిన చాబతుల విజయ్ బాబు, అనిత ల కుమార్తె రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ 6వ తరగతి చదువుతున్న చాబతుల అభియ షారోన్ అండర్ 11 లో



ఇంజురెన్స్‌లో గోల్డ్ మెడల్,రిలే స్పీడ్‌లో గోల్డ్ మెడల్,డబుల్ అండర్‌లో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటింది.విద్యార్థిని పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ శ్వేతా రెడ్డి, ప్రిన్సిపాల్ రూపా రెడ్డి, ఈవీ రమణ,స్పోర్ట్స్ ఇన్‌చార్జి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కారులో చిక్కుకుని నాలుగేళ్ల బాలిక ఊపిరిరాడక మృతి

**జూలూరుపాడు, సెప్టెంబర్ 20(సమగ్ర ప్రజావాణి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోభానగర్‌లో ఆదివారం తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లి కారులో చిక్కుకుపోవడంతో స్థానిక గ్రామ సర్పంచ్ గంగావత్ నవీన్ నాలుగేళ్ల కుమార్తె తన్వీ ప్రాణాలు కోల్పోయింది.

ఘటన వివరాలు:కుటుంబ సభ్యులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సర్పంచ్ నవీన్ ఇంటి వద్ద వివాహ వేడుక జరుగుతోంది. ఇంట్లో వారంతా పెళ్లి పనుల్లో బిజీగా ఉండగా, చిన్నారి తన్వీ ఇంటి ముందుకు వచ్చి ఆడుకుంటూ అక్కడ నిలిపి ఉంచిన కారులోకి వెళ్లింది. ఈ క్రమంలో చిన్నారి ఉన్న కారు లోపలి నుంచి అనుకోకుండా లాక్ అయిపోయింది.కొద్దిసేపటి తర్వాత చిన్నారి కనిపించకపోవడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. చివరికి కారులో స్పృహతప్పి పడివున్న తన్వీని గమనించి, వెంటనే బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కారులో ఊపిరాడకనే చిన్నారి మరణించి ఉంటుందని భావిస్తున్నారు.కంటికి రెప్పలా చూసుకోవాల్సిన చిన్నారి కళ్లముందే అనంత లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దారుణ ఘటనతో వినోభానగర్ గ్రామంలో తీవ్ర శోకసంద్రం అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ జరుపుతున్నారు.



# ఈ-చలాన్ పేరుతో వచ్చిన అనుమానాస్పద ఏపీకే ఫైల్‌ను క్లిక్ చేసిన వ్యక్తి బలైనట్లే?

● కొత్తగూడ మండల షేక్ అసిఫ్ 85 వేల రూపాయలు ఉష్కాకి



**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన షేక్ అసిఫ్ ఈ చలాన్ పేరుతో వచ్చిన అనుమానస్పద ఏపీకి ఫైల్ ను క్లిక్ చేయడంతో, 85 వేల రూపాయలు నష్టపోయినట్లు తెలిపారు. ఆర్టీవో ఈ చాలన్ పేరుతో వచ్చిన ఫైల్‌ను ఓపెన్ చేసిన అనంతరం తన ఖాతా నుంచి నగదు పోయినట్లు తెలుస్తోంది. ఇంతటితో ఆగని సైబర్ నేరగాళ్లు అసిఫ్ వాట్సాప్ ఖాతాను కూడా హ్యాక్ చేశారు. అందులోని కాంటాక్ట్ నంబర్లకు గుర్తుతెలియని మెసేజ్‌లు, లింకులు పంపుతున్నట్లు బాధితుడు తెలిపారు. దీంతో అసిఫ్ స్నేహితులు, బంధువులు, పరిచయస్తులు అప్రమత్తం గా ఉండాలని కోరుతున్నారు. తన నంబర్ నుంచి వచ్చే ఏ మెసేజ్‌కూ స్పందించవద్దని, ఎలాంటి లింక్ క్లిక్ చేయొద్దన్నారు. అనుమానాస్పదంగా ఉన్న ఎవరికీ డబ్బులు పంపొద్దన్నారు. నా పరిస్థితి మరెవరికీ రాకూడదు అంటూ.. అసిఫ్ ఆవేదనతో విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న కొత్తగూడ ఎస్సై రాజ్‌కుమార్ వెంటనే స్పందించి, బాధితుడి ఖాతాను హోల్డ్ చేయించి, సైబర్ కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డబ్బు లావాదేవీల వివరాలను పరిశీలిస్తూ తదుపరి చర్యలు వేగవంతముగా చేపడుతామని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

సోమవారం, సెప్టెంబర్ 21, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# ధూప దీప నైవేద్య అర్చకుడి కుటుంబానికి రూ.1,08,720 ఆర్థిక సాయం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ధూప దీప నైవేద్య అర్చకుడు సింహాచలం జగన్ ఇటీవల అకాల మరణం చెందగా. ఆయన మృతితో ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా, రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం పరామర్శించింది. సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.1,08,720 (లక్ష ఎనిమిది వేల ఏడు వందల ఇరవై రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ధూప దీప నైవేద్య సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ ఎన్ మహేంద్ర చార్య మాట్లాడుతూ..... అర్చక కుటుంబాలకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జగన్ అకాల మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి మాధవాచార్యులు, గుల్లకోట గ్రామ పురోహితులు ఆరుట్ల రంగాచార్యులు, ఇతర అర్చకులు పాల్గొని జగన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# గంగమ్మ ఒడికి బైలెల్లిన భగత్ సింగ్ యూత్ గణనాథుడు...

- భక్తుల ఉత్సాహాల నడుమ గణేష్ నిమజ్జన శోభాయాత్ర.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 20 మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని పోచమ్మ తల్లి దేవాలయం వద్ద కొలువైన సిద్ధి వినాయక స్వామి నిమజ్జన శోభాయాత్రను శ్రీ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వ హించారు. డప్పు చప్పుళ్ళు , గణపతి బప్పా మోరియా నినాదాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. యూత్ సభ్యులు , భక్తులు ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను నిర్వ హించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు బోట్ల విశ్వేశ్వర్ , సబ్బన్ సుభాష్ , పాశీకంటి శ్రీనివాస్ , బండ శ్రీనివాస్ , దయ్యాల సిద్ధులు , గాడి పెల్లి కృష్ణమూర్తి , నర సింహులు , శీల వెంకటేష్, పిడిశెట్టి తిరుపతి , ఆడెపు రాములు , సబ్బన్ లక్ష్మీ నారాయణ , శ్రీధర్ , కుడి కాల భాను ప్రసాద్ , బండ అశ్వత్ , సబ్బన్ నవీన్ , సునీల్ , కార్తీక్ , పాశీకంటి రోహన్ కుమార్ , రాకేష్, గణవర్ధన్ , భరత్ , నితిన్ , అఖిల్ , దీక్షిత్ , సాయి రిషబ్ , ఆడెపు సంధ్య , శ్వేత , నందిని , శ్వేత ,నందిని ,చిన్మయి , తన్వి , చైత్ర , జగదీష్ , లవ, కుశల్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి సేవలో అన్నదానం, భక్తులకు మహా ప్రసాదం

- గణేష్ కాలనీలో ఘనంగా అన్నదాన కార్యక్రమం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు,పండుగ సందడిగా మారిన కాలనీ



**నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 (ప్రజావాణి ):** గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణంలోని గణేష్ కాలనీలో భక్తిశ్రద్ధల మధ్య అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు, స్థానిక ప్రజలకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంతో గణేష్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు, గణేష్ కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అండర్ 14 రైఫిల్ షూటింగ్ ఉమ్మడి నల్గొండ స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించిన ఎస్సార్ ప్రైమ్ స్కూల్ విద్యార్థిని మఫాజ్





**కోదాడ 20,సెప్టెంబర్ ప్రజావాణి :** జోనల్ ఇంచార్జి స్నేహలత అండర్ 14 రైఫిల్ షూటింగ్ లో ఉమ్మడి నల్గొండ స్థాయిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎన్నికైన మఫాజ్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి విజయాలు మరెన్నో సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను పరిశీలించడం ఎంతో అవసరం అన్నారు ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్య తో పాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం మా ప్రత్యేకత అని చెప్పారు. అన్ని రంగాలలో ముందడుగు వేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, అందరూ అభినందించారు.

# రాయపోల్ మండల కేంద్రంలోని ఘనంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు...



**రాయపోల్, సెప్టెంబరు 20(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా మండల కేంద్రంలోని వినాయక చవితి సందర్భంగా ఆదివారం వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందూరు శేఖర్ వెన్నెల , గౌరీ గారి స్వామి, మేఘన ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు, గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు , గ్రామస్తులు, యువకులు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు...

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

- బీఆర్ఎస్ యువ నాయకులు ధీరజ్ రెడ్డి

**అందోల్, సెప్టెంబర్ 20: కన్సన్పల్లి మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** విఘ్నాలను తొలగించే ఆది దేవుడు శ్రీ గణేశుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని బీఆర్ఎస్ యువ నాయకులు ధీరజ్ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అందోల్ మండలం కన్సన్పల్లి దుర్గాభవానీ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోమన్నగారి నిఖిత--ధీరజ్ రెడ్డి దంపతులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ధీరజ్ రెడ్డి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవాభావాన్ని



పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం, తీర్థప్రసాదాలను స్వీకరించారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు శేరి మాణిక్ రెడ్డి, సీహెచ్. వెంకటేశం, మన్నె యాదాగౌడ్, వార్డు సభ్యులు మాధవ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, వీరేశం, ప్రదీప్ రెడ్డి, పోచయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమటిపల్లిలో ఫిజియోథెరపీ అవగాహన శిబిరం

- గ్రామస్తుల నుంచి అనూష స్పందన

**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కొమటిపల్లి గ్రామంలో జూబ్లీహిల్స్, హైదరాబాద్కు చెందిన శ్రీ రాఘవాస్ ఫిజియోథెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ మరియు సమగ్ర ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. దీనికి తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చొల్లేటి కిరణ్,రాష్ట్ర నాయకులు పడకంటి అనురాగ్ సహకారం అందించారు. శిబిరానికిఅనూహ్యమైన స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు శిబిరానికి హాజరై నిపుణుల నుంచి సూచనలు పొందారు. శిబిరంలో ప్రత్యేకంగా సమగ్ర ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, రోజువారీ అలవాట్లలో అవసరమైన మార్పులు, శారీరక వ్యాయామం పై ప్రాథమిక సూచనలు అందించారు. శిబిరానికి హాజరైన పలువురు గ్రామస్థులు తమ నొప్పులు మరియు శారీరక సమస్యలపై విలువైన సూచనలు పొందినందుకు శ్రీ రాఘవాస్ ఫిజియోథెరపీ క్లినిక్ బృందానికి హృదయపూర్వక



కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. శ్రీ రాఘవాస్ ఫిజియోథెరపీ క్లినిక్ తరఫున మాట్లాడుతూ, గ్రామీణ మరియు అవసరమైన వర్గాల ప్రజలకు ఫిజియోథెరపీ, నొప్పి నిర్వహణ, ఆరోగ్యకరమైన




జీవనశైలి మరియు నివారణాత్మక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ భిక్షపతి,ఆలయ చైర్మన్ షేర్ శ్రీనివాస్,పోడకంటి వెంకటేశ్వర్లు,స్వామి,సతీష్,రావుల మల్లేశం,కూరెల్లి సతీష్,పాత తండా సర్పంచ్ నరేష్ గారు,నీలం యాకయ్యతదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్త పెత్తనంపై గ్రామస్తుల ఆగ్రహం

- మహిళా సర్పంచ్ పాలనలో భర్త జోక్యంపై అభ్యంతరం.. అధికారుల జోక్యానికి డిమాండ్
- పంది, కోతి కాటు బాధితుల వైద్య ఖర్చులపై సమగ్ర విచారణకు విజ్ఞప్తి
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేం దుకు గ్రామస్తుల సన్నాహాలు

**హనుమకొండ (ప్రజావాణి ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఆత్మకూర్ లో ఒక గ్రామం పాలనలో మహిళా సర్పంచ్ పాత్రను పక్కనపెట్టి ఆమె భర్త పెత్తనం చెలాయిస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధి స్వతంత్రంగా విధులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సర్పంచ్ భర్త జోక్యంతో గ్రామ పాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

గ్రామ పాలనలో భర్త జోక్యంపై అభ్యంతరం

గ్రామపంచాయతీ పాలనలో ఎన్నికైన సర్పంచ్‌దే ప్రధాన బాధ్యత, నిర్ణయాధికారం ఉండాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మహిళా సర్పంచ్ అధికారాలను, విధులను గౌరవిస్తూ ఆమె స్వతంత్రంగా పాలన కొనసాగించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై




ఉందన్నారు. సర్పంచ్ భర్త జోక్యంపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పంది, కోతి కాటు బాధితుల వైద్య ఖర్చులపై ప్రశ్నలు

గ్రామంలో పంది, కోతి కాటుకు గురైన బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించి తగిన సహాయం అందిందా? లేదా? అనే అంశంపై గ్రామస్తులు స్పష్టత కోరుతున్నారు. గ్రామానికి చెందిన పంది కాటుకు గురైన ఘటనలో వైద్య ఖర్చుల విషయంలో బాధితుడికి అందిన సహాయం, తీసుకున్న చర్యలపై అధికారులు వివరాలు వెల్లడించాలని కోరుతున్నారు. అలాగే కోతి కాటుకు గురైన వ్యక్తికి సంబంధించిన వైద్య ఖర్చులు, చికిత్సకు అందిన సహాయంపై కూడా సమగ్రంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పంది, కోతి కాటు బాధితులకు వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలిచి, వైద్య ఖర్చుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు

గ్రామపంచాయతీ పాలనలో జోక్యం, కాటు బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు గ్రామస్తులు సన్నద్ధమవుతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మహిళా సర్పంచ్ స్వతంత్రంగా పాలనా బాధ్యతలు నిర్వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల విచారణతో వాస్తవాలు వెలుగులోకి రావాలని, బాధితులకు తగిన సహాయం అందాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ ప్రిలిమినరీ పరీక్షకు విశేష స్పందన

- జిల్లా వ్యాప్తంగా 2,250 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరు -- స్క్రీనింగ్ ద్వారా 500 మంది అభ్యర్థుల ఎంపిక ..

**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రానున్న ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహించిన ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షకు 2,250 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థుల్లో 500 మందిని ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఉచిత శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఎంతో బాధ్యతగా తీసుకుని క్రమశిక్షణతో శిక్షణకు హాజరై, పట్టుదలతో చదివి, శారీరక దృఢత్వంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.



శిక్షణ సమయంలో అభ్యర్థులకు ప్రిలిమినరీ పరీక్షతో పాటు సబ్జెక్ట్ నిపుణులతో బోధన, పరీక్షల విధానం, మోడల్ టెస్టులు, సందేహాల నివృత్తి, శారీరక దారుఢ్యానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపికైన 500 మంది అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు.

# శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో "ఇరుముడి" సినిమా ప్రదర్శన

- దాత లద్నూరు గ్రామ ఉప సర్పంచ్ శివ కుమార్ కుటుంబం

**మద్దూరు సెప్టెంబర్ 20, ప్రజా వాణి,** మండలంలోని లద్నూరు గ్రామ వివేకానంద విగ్రహం వద్ద శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఇరుముడి సినిమా ప్రదర్శన నిర్వహించారు. ఈ సినిమాను గ్రామ ఉప సర్పంచ్ శివ కుమార్ కుటుంబం ద్వార గ్రామస్థులకు చూపించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కుటుంబానికి గణపతి ఆశీస్సులు ఎల్లవేళల అండగా ఉండాలని గ్రామస్థులు కోరుకున్నారు. గణపతి మండపం వద్ద అయ్యప్ప భక్తి శ్రద్ధలతో కూడిన సినిమాను ప్రదర్శించే అదృష్టం మా కుటుంబానికి దక్కినందుకు సంతోషంగా ఉందన్నారు.



# గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంటపల్లి

- మహా అన్నదాన కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న
- సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి



**సెప్టెంబర్ 20 ప్రజావాణిన్యూస్/సంగెం** సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సప్తమి రోజు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుంట పెల్లి గ్రామ సర్పంచ్ పెంతల సువర్ణ ఉప సర్పంచ్ ఎన్నుపోతుల గోవర్ధన్, గోపతి సారంగపాణి కుంటపల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ రాజు సంగెం మాజీ ఎంపీటీసీ సొసైటీ డైరెక్టర్ సంగెం గ్రామ మాజీ సర్పంచ్ గుండేటి బాబు,సంగెం నిర్మల మెడికల్ స్టోర్ ఇప్పకాయల మనోహర్, గోపతి సుధాకర్ గణపతికి 5 కేజీల లడ్డు బహూకరించిన జక్కచేరాలు గొర్ల కాపరి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి రాజు జక్క సుభాష్,సంగెం సొసైటీ మాజీ డైరెక్టర్ కోడూరి సదయ్య, సంగెం ప్రభంజన పత్రిక రిపోర్టరు,మెట్టుపల్లి ఏరియా పాల్గొన్నారు సందర్భంగా గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరము మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానము చేశారు ఈ కార్యక్రమంలో గణపతి యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు నాయకులు కుంటపల్లి గ్రామ మహిళలు,సంగెం గ్రామ మహిళలుభక్తిశ్రద్ధలతోతదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా సోలిపేట



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం మక్కారాజుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా అందించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సోలిపేట సతీష్ రెడ్డి గారు వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీను,మాజీ ఎంపీటీసీ బాల్ నర్సిములు,గ్రామ అధ్యక్షులు స్వామి,నాయకులు శివ రాజు,నల్ల ఆంజనేయులు,జునేదు, మహేష్,రాజు ,శ్రీనివాస్,ఊరడి యాదగిరి,నవీన్ ,భాను ప్రసాద్,స్వామి,శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలాస నియోజక వర్గంలో స్తానిక ఎన్నికలకు ముందే అదికార పార్టీ గెలుపు కోసము కొత్త ఎత్తులు?

- స్థానిక సంస్థలు ఎన్నికల్లో అధికార పార్టీలో కొత్త ఎత్తులు ?
- రానున్న స్తానిక ఎన్నికల్లో వైసిపి పార్టీ నుంచి. పోటీ చేసే అభ్యర్థుల్లో ఆశలు , భయాలు తో పోటీ కు రాకుండా ముందుస్తు చర్యలు
- వరసలు కట్టి ఎందుకు బావా పోటీ..మీకు అవసర మైనా సహాయము తాము అందిస్తాము
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు స్తానిక ఎన్నికల్లో పోటీ చేసే వారికి పోటీకి దూరంగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నారు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్రంలోనే అత్యంత చైతన్యవంతమైన పలాస నియోజక వర్గంలో రానున్న స్తానిక ఎన్నికల్లో కూటమి సర్కారు అధికారము కోసము కొత్త వ్యూహంలో ముందుకు వెళు తున్నారని ఇక్కడ రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పలాస నియోజక వర్గంలో స్తానిక సంస్థల్లో పోటీకి అభ్యర్థులను ఎవరు అని తెలుసుకొని అధికార పార్టీ సరికొత్త ప్రయత్నాలతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నాను.పలాస నియోజకవర్గంలో మెజారిటీ సర్పంచులు అలాగే ఎంపీటీసీలు ఎంపిపి లు , జెడ్పీటీసీ కూడా వైసిపి పార్టీ కు చెందిన వారే అనీ చెప్పక తప్పదు. కూటమి సర్కార్ పాలన రెండేళ్ళ దాటుతున్నా వైసిపి పార్టీ నుంచి కూటమి సర్కారు వైపు ఎవరిని దారి మళ్లించే లేక పోయారనీ చెప్పాక తప్పదు. అయితే ఇక్కడ పలాస నియోజకవర్గం లో మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు కోటరీ బీటలు వారలేదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పలాస నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశము జరిగింది డాక్టర్ అప్పలరాజు అభిమానము చెక్కు చెదర లేదా

ఈ సమావేశానికి వజ్రపు కొత్తూరు మండలం మందస మండలం అలాగే పలాస రూల్ తొ పాటు మున్సిపాలిటీ నుంచి పెద్ద ఎత్తున అప్పలరాజు అభిమానులు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కు చెందిన ప్రధాన నాయకులూ పాల్గొన్నారు.

జిల్లా పార్ట్ నేతలు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన ప్రసాదరావు అలాగే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అలాగే సీనియర్ వైసీపీ నేత ధర్మాన కృష్ణా దాస్లు పాల్గొని మాజి మంత్రి డాక్టర్ అప్పలరాజు గెలుపు కోసము తామంతా సహకారము చేస్తామని అప్పలరాజు మనోధర్ అని ఇచ్చారు..అయితే రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపు కత్తి మీద సాము ల ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# అనుమతి లేకుండా డీజే నిర్వహించిన ఇద్దరిపై కేసు నమోదు

- ద్వారక గ్రామపంచాయతీ ఆవరణలో అధిక శబ్దంతో డీజే నిర్వహణ



**దండేపల్లి, సెప్టెంబర్ 20 (సక్రమ ప్రజావాణి):** అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజే నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దండేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ద్వారక గ్రామపంచాయతీ ఆవరణలో టాటా ఏస్ వాహనంలో అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్‌తో డీజే నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆవుల వంశీ, నాసం వినయ్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు దండేపల్లి ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజేలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సైరాజ వర్ధన్ హెచ్చరించారు.

# 77వ కేంద్ర సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ






**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 20 : ప్రజా వాణి** కర్ణాటక రాజధాని బెంగళూరులోని డా.బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన కేంద్ర సిల్క్ బోర్డు 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ , కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృతస్థాయిలో పెంచి, ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టు రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# కోదాడలో మెగా జాబ్ మేళా ఘన విజయం..

- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు..



**కోదాడ, సెప్టెంబర్ 20/ ప్రజావాణి** స్థానిక సి.సి. రెడ్డి కాన్వెంట్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా అద్భుతంగా విజయవంతం కావడం పట్ల కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రతి ఒక్కరికీ ఆమె పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ మెగా జాబ్ మేళా విజయవంతం కావడంలో పార్టీ శ్రేణుల పాత్ర మరవరానిదన్నారు. జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ మరియు వార్డు స్థాయి అధ్యక్షులు, ఆయా కమిటీల బాధ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అలాగే పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా, యూత్, ఎన్.ఎస్.యు.ఐ కమిటీల బాధ్యులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, శ్రేయోభిలాషులు మరియు మిత్రులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేశారని, వారందరికీ తన తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా తవణంపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి జన్మదిన వేడుకలు




**తవణంపల్లి, సెప్టెంబర్ 20 ప్రజావాణి:** తవణంపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర చౌదరి 53వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తవణంపల్లి నుంచి జి.గొల్లపల్లి వరకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో 53 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్‌రావు, అబ్బర్వర్ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.సునీల్ కుమార్ చౌదరి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే అర్దగిరి చైర్మన్ రఘు, పాలకమండలి సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు భీమినేని చిట్టిబాబు, కోదండయ్య, బాబురావు, పెనుమూరు మండల పార్టీ అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, యాదమరి పార్టీ అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దామరంచపల్లిలో మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా..



**గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 20(ప్రజావాణి):** గోరికొత్తపల్లి మండలం దామరంచపల్లి గ్రామంలో హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ గుడి వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

# విధులు సక్రమంగా నిర్వహిస్తే సమాజంలో మంచి గుర్తింపు

- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పలువురికి ఘన సన్మానం



**దండేపల్లి, సెప్టెంబర్ 20 (సక్రమ ప్రజావాణి):** ఉద్యోగు లైనా, ప్రజా నాయకులైనా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజల నమ్మకంతో పని చేసినప్పుడు సమాజం లో మంచి గుర్తింపు లభిస్తుందని మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు జాబ్ సుగుణాకర్ పేర్కొన్నారు. ఇటీవల నెల్కి వెంకటపూర్ సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్యాల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న అప్పల మనోహర్, నిర్మల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైన ఇప్ప లావణ్య, ఇటీవల ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ

# ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ ప్రధాన కార్యదర్శిగా విశ్వదేవ్ రావు



**హైదరాబాద్, కూకట్పల్లి, సెప్టెంబర్ 20:( ప్రజావాణి )** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (IFWJ) జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన విశ్వదేవ్ రావును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ TWJF ప్రధాన కార్యదర్శి ఏ. గోవిందరావు అభినందించారు. ఈ సందర్భంగా వారు విశ్వదేవ్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# మంచాల శ్రీ చండీశ్వర గణేష్ ఉత్సవ కమిటీ,

- కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం








**మంచాల, సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని మంచాల గ్రామంలో శ్రీ చండీశ్వర గణేష్ ఉత్సవ కమిటీ, కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నప్రసాద దాతలు శ్రీ కొనల వసంత--శ్రీశైలం కురుమ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథుడి దర్శనానికి వచ్చిన భక్తులు, గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు క్రమబద్ధంగా భోజనం వడ్డిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. అన్నదానానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ సంతృప్తికరంగా భోజనం అందేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మహా అన్నదాన కార్యక్రమంతో కురుమ సంఘం ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉదయం నుంచే శ్రమించిన శ్రీ చండీశ్వర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను గ్రామస్థులు అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన సున్నం శివాజీకి ఘన నివాళి,...

- సర్పంచ్ వరస.మంగమ్మ





**బూర్గంపాడు (ప్రజావాణి), సెప్టెంబర్ 20:** బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలో గల సున్నం శివాజీ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న ఉప్పుసాక గ్రామపంచాయతీ సర్పంచ్ వరస. మంగమ్మ మృతదేహాన్ని సందర్శించి, శివాజీకి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శివాజీ మృతి పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శివాజీ మృతి ఎంతో బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, సి పి ఐ మండల కార్యదర్శి సపకం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఉప్పు సాక గ్రామ శాఖ అధ్యక్షులు కందుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సినియార్ నాయకులు వరస లక్ష్మయ్య, వార్డు సభ్యులు కొరస వెంకటేష్, అజ్మీరా బాబురావు,బొల్లి రామకృష్ణ, సోదే జయంతి,మడకం అరుణ, ధరావత్ జానకి మరియు గ్రామ యువత పాల్గొన్నారు

## బొట్ల చిలుకమ్మ మృతికి నివాళి అర్పించిన కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు



**జనగామ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** జనగామ పట్టణ కేంద్రంలోని 30వ వార్డు మాజీ కౌన్సిలర్, టీపీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి బొట్ల శ్రీనివాస్ తల్లి బొట్ల చిలుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సంతాపంగా ఆదివారం కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా చిలుకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ సంతాప సభ కార్యక్రమంలో జనగామ డీసీసీ ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ అల్వాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, జిల్లా కమిటీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శులు కళ్యాణం సమ్మయ్య, రామగళ్ళ కృష్ణ, దండు శ్రీనివాస్, చిన్న, మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు పరశురాములు, జిల్లా సహాయ కార్యదర్శి హెడేల్లి క్రాంతి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## డీజే మోతలు వద్దు... భక్తి మార్గంలో వినాయక నిమజ్జనం ముద్దు

- భిక్కనూర్ ఎస్సై అనిల్ కుమార్
- ఘనంగా స్నేహ పబ్లిక్ స్కూల్ లో వినాయక నిమజ్జనం



**భిక్కనూర్ సెప్టెంబర్ 20 (ప్రజావాణి):** భిక్కనూర్ పట్టణ కేంద్రంలో గల స్థానిక స్నేహ పబ్లిక్ స్కూల్ నందు వినాయక నిమజ్జన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ కుమార్ హాజరై వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత వినాయక పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని మరియు అధిక శబ్దంతో నడిచే డీజే లకు దూరంగా ఉంటూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కార్యక్రమాలు చేయకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన అన్నారు మరియు పాఠశాల కరస్పాండెంట్ ఎండి సలీం మాట్లాడుతూ స్నేహ పబ్లిక్ స్కూల్ నందు వినాయక పండగను పురస్కరించుకొని ఏడు రోజులు విద్యార్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన



వినాయక నిమర్జనం కార్యక్రమానికి విచ్చేసిన భిక్నూర్ ఎస్సై అనిల్ కుమార్ మరియు భిక్నూర్ వార్డ్ మెంబర్స్ కర్రోళ్ల రాజు, గజ్జే వేణు శాల్వాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు మరియు భిక్కనూరు పట్టణ ప్రజా ప్రతినిధులు మరియు ప్రవీణ్ కుమార్ లింగాల మోహన్ గౌడ్ న్యాయవాది నాగరాజు రవి ఉపాధ్యాయ బృందం భి క్కనూరు ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- ఏడో రోజు పూజల్లో పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- దాత కొండ బిక్షపతి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార వితరణ
- కాలనీ పెద్దలు, భక్తులతో సందడిగా సాగిన వేడుకలు





**హసన్‌పర్తి, మన ప్రజావాణి:** గాంధీనగర్ యువజనుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పాపిశెట్టి శ్రీధర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత నిర్వహించిన అల్పాహార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నాగాంధీనగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

ఏడో రోజు పూజల్లో పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్
భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
దాత కొండ బిక్షపతి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార వితరణ
కాలనీ పెద్దలు, భక్తులతో సందడిగా సాగిన వేడుకలు
హసన్‌పర్తి, మన ప్రజావాణి:
గాంధీనగర్ యువజనుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పాపిశెట్టి శ్రీధర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత నిర్వహించిన అల్పాహార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ అల్పాహార కార్యక్రమానికి కొండ బిక్షపతి దాతగా వ్యవహరించారు. భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.
కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువజనులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.రు.ఈ అల్పాహార కార్యక్రమానికి కొండ బిక్షపతి దాతగా వ్యవహరించారు. భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.
కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువజనులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## దసరా సెలవులు, వినాయక నిమజ్జనం వేళ పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### ములుగు జిల్లా పోలీసులు

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20**
రానున్న దసరా సెలవులు మరియు వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు జిల్లా పోలీస్ శాఖ పలు కీలక సూచనలు, భద్రతా మార్గదర్శకాలను జారీ చేసింది. పండుగ సంబరాలు విషాదాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.గతంలో జరిగిన కొన్ని దురదృష్టకర సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా నీటి వనరుల వద్ద ప్రమాదాలు జరగకుండాకింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది:

**ముఖ్య సూచనలు భద్రతా నియమాలు**
నీటి వనరులకు పిల్లలను దూరంగా ఉంచాలి:
సెలవుల వేళ పిల్లలు సరదాగా ఈత కోసమని లేదా ఆటల కోసమని చెరువులు, కుంటలు, వాగులు, కాల్వలు, బావుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలి. ఈత వచ్చినా సరే, తెలియని లోతు మరియు బురద వల్ల ప్రాణాపాయం పొంచి ఉంటుంది.

**పొలాలు, వాగుల వద్ద పని నిమిత్తం వెళ్లేటప్పుడు:**
వ్యవసాయ పొలాల వద్దకు లేదా బట్టలు ఉతకడానికి/ఆరేయడానికి వాగులు, చెరువుల వద్దకు వెళ్లే సమయంలో వెంట ఉండే చిన్నపిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పెద్దల సమక్షం లేకుండా వారిని నీటి ఒడ్డున వదిలివేయకూడదు.

**వినాయక నిమజ్జనం వద్ద ప్రత్యేక జాగ్రత్తలు**
గణేష్ నిమజ్జన శోభాయాత్రలు, ఊరేగింపుల్లో పిల్లలను తీసుకెళ్లేటప్పుడు వారిని ఒంటరిగా వదలరాదు. రద్దీలో పిల్లలు తప్పిపోకుండా వారి జేబులో తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు రాసిన చీటీని ఉంచాలి. పిల్లలను నిమజ్జన వేదికలు, చెరువు గట్లపైకి, లోతైన నీటి ప్రాంతాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దు. నిమజ్జనం చేసేటప్పుడు కేవలం నిర్వాహకులు, నియమించబడిన వాలంటీర్లు మాత్రమే క్రేన్లు లేదా ప్రత్యేక పద్ధతుల ద్వారా నిమజ్జనం పూర్తి చేయాలి.

**ఉత్సాహంతో నీటిలోకి దిగే యువకులు, బాలురను పెద్దలు వెంటనే వారించాలి.**
విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అప్రమత్తత నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజేలు, పెద్ద వాహనాలపై వెళ్లేవారు రోడ్లపై వేలాడే విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలి. చిన్నారులు ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలను తాకకుండా చూడాలి.

అత్యవసర సమాచారం
చెరువులు, కుంటల వద్ద ఎవరైనా పిల్లలు ఒంటరిగా కనిపించినా లేదా ప్రమాదకర పరిస్థితులు తలెత్తినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి."పండుగ ఆనందాలు ప్రతి ఇంటా వెల్లివిరియాలి. చిన్న అజాగ్రత్త కూడా కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగల్చకుండా ప్రతి తల్లిదండ్రులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి." జిల్లా పోలీస్ యంత్రాంగం, ములుగు.

## నీటి కుంటలో పడి చనిపోయిన అక్క చెల్లెల మృతదేహాలకు నివాళులు అర్పించిన

- ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20**
ములుగు మండలం కాశీందేవిపేట గ్రామానికి చెందిన అహ్మద్ పాషా పొలం పనుల్లో ఉండగా వారి ఇద్దరు కుమార్తెలు సమ్యాన్, ఆసియా ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి చనిపోయారు వారి మృతదేహాలు పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ వారి మృతదేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి మంత్రి సీతక్క అండగా ఉంటారని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ప్రమాద ఘటన తెలుసుకున్న మంత్రి సీతక్క ఇద్దరు పిల్లలను కోల్పోయిన అహ్మద్ పాషా తో ఫోన్లో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పి ఓదార్చారువారి వెంట ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్,నాయకులు లక్కీ, అజ్జు,గూడెపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు

- ఊరేగింపు సమయంలో హై టెన్షన్ వైర్లకు తగలకుండా పోలీసు వారు ఇచ్చిన నిర్ణత రూట్ లో మాత్రమే విగ్రహాలను తీసుకురావాలి
- డీజే లకు అనుమతి లేదు
- మైక్ ల అనుమతి కోసం ఏటూరునాగారం ఎ ఎస్ పి నందు ములుగు సబ్ డివిజన్ వారు ములుగు డిఎస్పి నందు అనుమతి పొందగలరు
- తాగి వాహనాలు నడపరాదు
- జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20**
ములుగు జిల్లాలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ కె. సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ తెలిపారు.నిమజ్జన కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, విగ్రహాల ఊరేగింపులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో చెరువులు, వాగులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా భక్త మండలి వారు,ఈత రాని వారు నీటిలోకి వెళ్లవద్దని సూచించారు. చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకువచ్చే తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.నిమజ్జనం కోసం వచ్చే వాహనాలను నిర్దేశించిన మార్గాల్లోనే నడపాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఊరేగింపు సమయంలో డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల విషయంలో నిబంధనలు పాటించాలని, బాణాసంచా కాల్చరాదు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు అదేవిధంగా విద్యుత్ హైటెన్షన్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలకు విగ్రహాలు లేదా ఇతర వస్తువులు తగలకుండా పోలీసులు నిర్ధారించి అనుమతించబడిన దారిలో మాత్రమే తీసుకురావాలని సూచించారు.గణేశ్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజలు పోలీసులకు సహకరిస్తే నిమజ్జన కార్యక్రమాలను మరింత ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు.ములుగు జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేశ్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించగలమని, ములుగు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# దుర్యోధనుడి కోసం స్పెషల్? ఆలయం- ఇప్పటికీ రారాజు కోసం పన్ను వసూలు- ఎక్కడో తెలుసా?



మన దేశంలో దేవుళ్లకు ఆలయాలు నిర్మించడం తెలిసిందే! అయితే ఓ చోట పరమ దుర్మార్గుడైన దుర్యోధనునికి కూడా ఆలయం కట్టి పూజలు జరుపుతారని తెలుసా! కేరళంలో వెలసిన దుర్యోధనుని ఆలయం గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

## దుర్యోధనునికి ఆలయం?

భారతీయులకు పంచమవేదం మహాభారతం. మహాభారతంలో పంచ పాండవులు నాయకులైతే కౌరవులు ప్రతి నాయకులు. అందునా దుర్యోధనుడు అమిత దుర్మార్గుడు. పాండవులపై ద్వేషం పెంచుకుని వారిపై ఎన్నో దారుణాలకు పాల్పడ్డాడు. రారాజు కావాలనే కాంక్షతో పాండవులతో సంధికి అంగీకరించడానికి కయ్యానికి కాలు దువ్వాడు. అయితే ఘోరాలు చేసినప్పటికీ దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరపడం ఆశ్చర్యం కలిగించే విషయమే అయినా ఇది వాస్తవం. కేరళంలో దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరపడం మాత్రమే కాదు దుర్యోధనుని పేరిట పన్ను కూడా వసూలు చేస్తారంట! ఇంతకూ ఈ ఆలయం ఎందుకు కట్టారు? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

## ఎవరీ దుర్యోధనుడు?

ధృతరాష్ట్రుని పెద్ద కుమారుడు, కౌరవులతో పెద్దవాడు దుర్యోధనుడు. చిన్ననాటి నుంచి పాండవుల పట్ల ద్వేషం, అసూయ పెంచుకుని ఎన్నోసార్లు వారికి ఆపద తలపెట్టాడు. అయితే దుర్యోధనునిలో కొన్ని మంచి గుణాలు కూడా ఉన్నాయి. కులవ్యవస్థ పట్ల నిరసన, కర్ణునితో స్నేహ బంధానికి ప్రాధాన్యం ఇవ్వడం అతడిలోని సుగుణాలు. అయితే ఏ కారణం చేత కేరళీయులు దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరుపుతున్నారో చూద్దాం.

## దుర్యోధనుని ఆలయం ఎక్కడుంది?

కేరళంలోని పొరువాళి పెరువిరుత్తి మల్నాడు ఆలయం దుర్యోధనుని కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆలయం. ఈ ఆలయ స్థల పురాణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దాహార్తితో నీటి కోసం వెతికిన దుర్యోధనుడు పాండవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు దుర్యోధనుడు వారిని వెతుకుతూ కేరళంలోని కొండల ప్రాంతానికి చేరుకున్నాడు. ఆకలి దప్పికలతో అలిసిన దుర్యోధనుడు ఆ ప్రాంతాన్ని పరిపాలించే పాలకుడు, పురోహితుడైన మలనాడ్ అప్పోప్పన్ నివాసంలో నీటి కోసం ప్రయత్నించగా, ఒక వృద్ధురాలు దుర్యోధనునికి కల్లు ఇచ్చి అతడి దాహాన్ని తీర్చింది.గ్రామస్థుల సంక్షేమం కోసం దుర్యోధనుని ప్రార్ధనదుర్యోధనుని రాచరికం, అతడు ధరించిన విలువైన వస్త్రాలు, ఆభరణాలు చూసి ఆ వృద్ధురాలు అతడు గొప్ప రాజుగా గుర్తించింది. అంత గొప్ప రాజు తక్కువ కులానికి చెందిన తాను ఇచ్చిన కల్లు తాగడం గొప్ప విశేషంగా భావించింది. అతడి ఔదార్యానికి పరిపరివిధాలా కృతజ్ఞతలు తెలిపింది. అసలు కుల వ్యవస్థ మీద నమ్మకం లేని దుర్యోధనుడు ఆ వృద్ధురాలి భక్తికి చలించిపోయాడు. అక్కడ సమీపంలో ఉన్న ఓ కొండ శిఖరంపై కూర్చుని ఆ గ్రామస్థులకు మేలు జరగాలని శివుడ్ని ప్రార్థించాడంట! అంతేకాదు ఆ గ్రామస్థులకు విశాలమైన భూములను కూడా దానం చేశాడంట! అందుకు కృతజ్ఞతగా గ్రామస్థులు దుర్యోధనునికి ఆలయాన్ని కట్టి పూజలు జరపసాగారు.

## ఆలయ విశేషాలు

కేరళంలోని పొరువాళి పెరువిరుత్తి మల్నాడు ఆలయం దుర్యోధనుడు తపస్సు చేసిన ప్రదేశంలోనే నిర్మించడం జరిగింది. ఇక్కడ ఆలయ ఆస్తి పన్నులు కూడా దుర్యోధనుని పేరిట చెల్లించడం విశేషం. ఇది దుర్యోధనుని పట్ల గ్రామస్థులకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

## విగ్రహం లేని ఆలయం

దుర్యోధనుని కోసం నిర్మించిన ఈ ఆలయానికి ఎలాంటి గోపురం ఉండదు. అంతేకాదు ఇక్కడ దుర్యోధనుని విగ్రహం కూడా ఉండదు. ఒక మండపం మాత్రం ఉంటుంది. ఈ మండపంలో ఒక ఎత్తైన వేదిక మాత్రమే ఉంటుంది. ఈ వేదికను 'అలతార' అంటారు. ఈ మండపంలోనే నిలబడి భక్తులు దుర్యోధనుని గురించి ప్రార్థనలు చేస్తారు. ఇలాంటి విశిష్టమైన ఆలయాన్ని మనం కూడా ఒకసారి దర్శిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిరుమల యాత్ర సంపూర్ణం కావాలా?- తిరుచానూరులోని ఆ ఆలయాన్ని తప్పక దర్శించాల్సిందే!- ఎందుకో తెలుసా?



హిమాలయాల్లో కొలువైన కాసర్ దేవి– నాసా శాస్త్రవేత్తలకు కూడా అంతుచిక్కని ఆ ఆలయ రహస్యం ఏమిటి?

హిమాలయ సానువుల్లో ప్రకృతి సౌందర్యం నడుమ ప్రశాంతమైన వాతావరణంలో వెలసిన ఆలయం కాసర దేవి ఆలయం. ఆధ్యాత్మికతకు, శాస్త్రీయ రహస్యాలు నిలయమైన ఈ ఆలయం అత్యంత శక్తిమంతమైన అయస్కాంత క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

కాసర దేవి ఆలయం ఎక్కడుంది?

ఉత్తరాఖండ్?లోని కుమావ్ ప్రాంతంలో అల్మోరా నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో సముద్రమట్టానికి 6,942 అడుగుల ఎత్తులో కాసర దేవి ఆలయం వెలసి ఉంది. ఈ ఆలయంలో ప్రధాన దేవత దుర్గాదేవి స్వరూపంగా భావించే కాసర దేవి.

ఆలయ చరిత్రఈ ఆలయ నిర్మాణం క్రీస్తుశకం 2వ శతాబ్దంకు చెందినదని, అంటే సుమారు 2వేల సంవత్సరాల కన్నా పురాతనమైనదని చారిత్రక ఆధారాలున్నాయి. దట్టమైన పైన్ వృక్షాలు, హిమాలయ పర్వతాల సోయగాల నడుమ ఈ ప్రాంతం అత్యంత ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగి ఉంటుంది.

అయస్కాంత క్షేత్రం

కాసర దేవి ఆలయం ఆధ్యాత్మికతకు, శాస్త్రీయ రహస్యాలు నిలయమైనది. ఈ భూమిపై ఉన్న అత్యంత శక్తిమంతమైన అయస్కాంత క్షేత్రాల్లో ఒకటిగా కాసర దేవి ఆలయం విరాజిల్లుతోంది. ఈ ఆలయ పరిసరాల్లో అద్భుతమైన విశ్వశక్తి ఉందని విశ్వసిస్తారు. కేవలం విశ్వాసమే కాదు ఇది శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవం.

మహానుభావులు నడయాడిన పవిత్ర ప్రదేశం

కాసర దేవి ఆలయ పరిసరాల్లో నెలకొన్ని ఉన్న విశ్వశక్తి ఎందరో మహానుభావులను, ధ్యానపరులను, యోగులను, మేధావులను, కళాకారులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇక్కడి విశ్వశక్తికి ఆకర్షితులైన స్వామి వివేకానంద, విశ్వకవి రవీంద్రుడు వంటివారు ఇక్కడ ధ్యానం చేసుకుని గొప్ప ప్రశాంతతను అనుభూతి చెందారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించే వారికి కాసర దేవి ఆలయం ఒక దివ్య ప్రదేశం అనడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

మంత్రముగ్ధుల్ని చేసే ప్రకృతి సోయగం

హిమాలయాలకు సమీపంలో ఉన్న ఈ ఆలయం చుట్టూ మంచు శిఖరాలతో, అద్భుతమైన ప్రకృతి సౌందర్యంతో ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. అందమైన ఉత్తరాఖండ్?లో ఎన్నో మనోహరమైన సరస్సులు, ఆలయాలున్నాయి. వాటిల్లో ఒకటి ఈ కాసర దేవి ఆలయం. ఎంతో శక్తిమంతమైన ఈ ఆలయాన్ని సందర్శించడానికి సెలబ్రెటీల సహా దేశ విదేశాల నుంచి అనేకమంది వస్తారు. ఇక్కడ ధ్యానం చేసుకుని ప్రశాంతత పొందుతారు.

ఆలయ విశేషాలు

కాసర దేవి ఆలయంలో కాసర దేవి ప్రధాన దేవత. దేవభూమిగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రదేశంలో అమ్మవారు సాక్షాత్తు స్వయంగా వెలిశారని భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం కార్తిక పూర్ణిమ సందర్భంగా కాసర్ జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు లక్షలాది మంది ప్రజలు వస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ జాతర ప్రసిద్ధి చెందింది.

మానసిక ఒత్తిడి మాయం

భౌగోళిక పరిశోధనల ప్రకారం ఈ ప్రాంతంలోని అయస్కాంత క్షేత్రం మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతుందని భక్తుల విశ్వాసం. ప్రకృతి ఒడిలో ధ్యానం చేయడం వలన కలిగే అనుభూతి వర్ణనాతీతం! యోగ సాధన, ఆధ్యాత్మిక అన్వేషణలో ఉన్నవారికి ఈ ప్రదేశం సరికొత్త ఆధ్యాత్మిక ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది.వెనుతిరిగిన నాసా!ఈ ప్రాంతంలోని అయస్కాంత శక్తి ఆనవాళ్లు కనుగొనాలని నాసా శాస్త్రవేత్తలు రంగంలోకి దిగారు. కానీ ఎన్ని పరిశోధనలు చేసినా ఇక్కడ నెలకొన్న విశ్వశక్తి ఉనికిని గుర్తించ లేక వెనుదిరిగారు. కేవలం అమ్మవారి అనుగ్రహం వల్లనే ఇక్కడ అపరిమితమైన శక్తి ఉందని ఆధ్యాత్మిక వేత్తలు భక్తి పారవశ్యంతో చెబుతారు. ఈ ప్రదేశంలో కనీసం 5 నిమిషాలు ధ్యానం చేసినా సరే మన మనసు అనంతమైన ఆధ్యాత్మిక ప్రశాంతతతో నిండుతుంది. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం కాసర దేవి ఆలయం. మనం కూడా కాసర దేవి ఆలయాన్ని సందర్శించి ధ్యానం చేద్దాం! ఆధ్యాత్మిక అనుభూతిని పొందుదాం.

# కూర్మయంత్రంతో ప్రసిద్ధి చెందిన సూర్యక్షేత్రం తెలుగు నేలపై ఉన్న ఈ ఆలయ విశేషాలు మీకు తెలుసా?

తెలుగు రాష్ట్రాల్లో అరుదుగా కనిపించే సూర్య దేవాలయాలు. ఈ భానుని ఆలయంలో ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామి పాదాలను స్పృశించే సూర్య కిరణాలు. ఆలయ మధ్యభాగంలో వెలసి ఉన్న కూర్మయంత్రం మరో ప్రత్యేకత!ఆదివారం సూర్యవారం

ఆదివారం ఈ దేవుని కొలిస్తే పట్టిందల్లా బంగారమే! ప్రతిరోజు మనం ఏదో ఒక దేవుని ప్రార్థిస్తూ ఉంటాము. సోమవారం శివుడు, మంగళవారం ఆంజనేయ స్వామి, బుధవారం వినాయకుడు, గురువారం రోజు సాయిబాబా, శుక్రవారం లక్ష్మీదేవిని, శనివారం వేంకటేశ్వర స్వామిని అంటూ ఇలా ప్రతిరోజు దేవుళ్లను ఆరాధిస్తూ ఉంటాము. మరి ఆదివారం ఏ దేవుడి పూజిస్తారో చాలా మందికి తెలియదు. అలాంటి వారు ఆదివారం రోజున సూర్య భగవానుని పూజిస్తే వారు పట్టిందల్లా బంగారమే అంటున్నారు ఈ సూర్య ఆలయ అర్చకులు. ఇంతకు ఈ అరుదైన సూర్య దేవాలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో చూద్దాం.సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎక్కడుంది?తెలుగు రాష్ట్రాల్లో సూర్య భగవానుని ప్రధాన దేవాలయాలు అరుదుగా కనిపిస్తాయి. అలాంటి అరుదైన సూర్య క్షేత్రాల్లో ఒకటిగా కర్నూలు జిల్లా నందికొట్కూరు లోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ వారి పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది.చారిత్రక నేపథ్యం

ఈ అరుదైన సూర్య దేవాలయం 13 వ శతాబ్దం కాలంలో సిరిసింగరాయుడు అనే రాజు నిర్మించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన ఈ ఆలయాన్ని దర్శించి సూర్య భగవానుని పూజిస్తే అనారోగ్య సమస్యలు తొలగుతాయని విశ్వాసం. స్థానిక చరిత్ర, స్థలపురాణం ప్రకారం, సుమారు 13వ శతాబ్దంలో చోళవంశానికి చెందిన సిరిసింగరాయలు అనే రాజు ఈ ప్రాంతానికి వేటకు వచ్చిన సమయంలో చెట్టు నీడన విశ్రాంతి తీసుకుంటుండగా సూర్యభగవానుడు స్వప్నంలో దర్శనమిచ్చి, తనకు అక్కడ ఆలయం నిర్మించమని ఆదేశించాడని చెబుతారు. ఆ దైవాజ్ఞను అనుసరించి సూర్యనారాయణ స్వామికి అరణ్యంలో ఈ ఆలయం నిర్మించారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.అలరించే అరుదైన దృశ్యం



ఈ క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. మకర సంక్రాంతి నుంచి వచ్చే ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయ భానుని కిరణాలు స్వామి వారి పాదాలను తాకేలా ఆలయ నిర్మాణం ఉండటం ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత!కూర్మయంత్రం -- ఆలయ విశిష్టత

ఆలయ మధ్యభాగంలో కూర్మయంత్రం ఉండటం మరో ప్రత్యేకత. ఇక్కడ సూర్యారాధన చేయడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయని అర్చకులు, భక్తుల విశ్వాసం. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరుకున్న ప్పటికీ, భక్తుల కృషితో ఆలయ జీర్ణోద్ధరణ జరిగి, తిరిగి పునర్వైభవాన్ని సంతరించుకుంది.ఆలయ విశేషాలు – మూలవిరాట్టు దర్శనం

గర్భాలయంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామివారు కుడిచేతిలో తెల్లని పద్మాన్ని ధరించి, ఎడమచేతితో అభయముద్రలో భక్తులకు దర్శనమిస్తారు.పూజోత్సవాలు

నందికొట్కూరు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రతి రోజూ నాలుగు కాలాల్లో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో జరుగుతాయి. ప్రతి ఆదివారం రోజు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక ఈ ఆలయంలో రథసప్తమి ప్రధాన పండుగ.రథసప్తమి ఉత్సవం

ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుంటాం. ఈ రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాదు ఈ సందర్భంగా ఆలయంలో సూర్య భగవాన్ హోమాలు, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు, అన్నదానం, రథోత్సవం వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి పరిసర ప్రాంతాలు, జిల్లాల నుంచి అనేక మంది భక్తులు తరలి వచ్చి ఉత్సవాల్లో పాల్గొని సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుటారు.ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్!

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్! అని శాస్త్రం చెబుతోంది. ఆరోగ్యానికి సూర్యభగవానుడు అధిపతి అని మన సంప్రదాయం చెబుతుంది. సూర్య నమస్కారాలు మన భారతీయ యోగ సంప్రదాయంలో ప్రాధాన్యమైన సాధనగా ఉన్నాయి.ప్రత్యక్ష దైవంప్రతిరోజూ తూర్పున ఉదయించే సూర్యుడు మానవాళికి కనిపించే ప్రత్యక్ష దైవం. ఈ ప్రత్యక్ష దైవం చీకటి ఎంత ఉన్నా వెలుగు తప్పక వస్తుందని, కాలం ఎంత కఠినమైనా ముందుకు సాగాలనే ఒక గొప్ప సందేశాన్ని అందిస్తాడు.ఎలా చేరుకోవాలి?కర్నూలు నుంచి ఆత్మకూరు వెళ్లే మార్గంలో సుమారు 35 కి.మీ. దూరంలో నందికొట్కూరు ఉంటుంది. ఈ పట్టణంలోనే శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వెలసి ఉంది. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన ఆలయం నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం. మనం కూడా నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం. ఓం శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# యాపిల్ చరిత్రలో సరికొత్త అధ్యాయం: అంచనాలను మించి మార్కెట్లోకి తొలి ఫోల్డబుల్ 'ఐఫోన్ డ్యూయో'



తలుపులు మూసినా దోమలు వస్తున్నాయా? – అసలు కారణం మీ ఇంట్లోనే ఉందట!

తలుపులు మూసినా, కిటికీలకు మెష్?లు పెట్టినా దోమలు ఎక్కడి నుంచి వస్తున్నాయో అర్థం కాదు. ఇక సాయంత్రం అయ్యిందంటే చాలు.. ఇంట్లో వాటి దండయాత్ర మొదలవుతుంది. నిజానికి దోమలను బయట ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదని, ఇంటి ఆవరణలో పగిలిన కొబ్బరి చిప్పలు, కప్పుల్లో నిల్వ ఉండే నీరు, పూల కుండీ కింద ప్లేట్, పాత టైరు, మూతలేని నీటి ట్యాంకు, ఇవన్నీ దోమలకు ఆశ్రయాలే అంటున్నారు నిపుణులు.

ఎందెందు వెతికినా :పూల కుండీల కింద ప్లేట్లలో రెండు, మూడు రోజుల పాటు నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెడతాయంటున్నారు నిపుణులు.

ఓవర్?హెడ్? ట్యాంకులు, సింటెక్?లలో మూత సరిగా లేకపోతే దోమలకు కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నిలిచిపోయే వర్షపు నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఫ్రిజ్? వెనుక ట్రేలో నీరు నిల్వ ఉంటే, అందులో దోమలు గుడ్లు పెట్టేందుకు ఆస్కారం ఉందని తెలియజేస్తున్నారు.

కూలర్లలో నీరు తరచూ మార్చకపోతే దోమలు పెరిగే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు.

పక్షులు, పెంపుడు జంతువులకు పెట్టే నీటి పాత్రల్లో కూడా ఉంటాయని చెబుతున్నారు.

'ఏవండోయ్ శ్రీవారూ! వినండోయ్ శ్రీమతిగారూ!' – ఈ సింపుల్ టిప్స్?తో మరింత అనుబంధం!ప్రాణాలు తోడేస్తాయి :డెంగీ : అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, ప్లేట్?లెట్స్ తగ్గడంగున్యా : తీవ్రమైన కీళ్ల నొప్పులుమలేరియా : జ్వరం, వణుకు, బలహీనతఏం చేద్దాం :నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ట్యాంకులకు మూతలు తప్పనిసరి.

పూల కుండీలలోని నీటిని తరచూ మార్చాలి.

పాత టైర్లు, ఖాళీ డబ్బాలు తొలగించాలి.

కిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

చిన్నారులు, వృద్ధులు దోమ తెరలు ఉపయోగించాలిసాయంత్రం పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించాలి.దోమల నియంత్రణకు మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రతి కుటుంబం తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలి. నీరు నిల్వ లేకుండా చూడడం అత్యంత ముఖ్యం. వారానికో రోజు ఇంటి చుట్టూ పరిశీలించి నీరు నిల్వ మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలి. ఇంటి పైకప్పు, వెనుక భాగం, బాల్కనీ, పూల కుండీల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమల ఉత్పత్తికి ప్రత్యేకించి వర్షాకాలం ఎంతో అనుకూలం. ఈ సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి. దోమల నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలి.– డాక్టర్ నిర్మలా గ్లోరి, ప్రధాన వైద్యాధికారిణి, విజయవాడ నగరపాలక సంస్థఇది మీకు తెలుసా? :నిల్వనీటిలో దోమ గుడ్డు పెట్టిన తరువాత లార్వా, ప్యూపా దశలు దాటి రోజుల వ్యవధిలోనే దోమగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.పాత్ర అడుగున తడిగా ఉన్న మురికి, సన్నని నీటి పొరలోనూ దోమ గుడ్లు ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

డెంగీ వ్యాధిని వ్యాపింపజేసే ఎడిస్? దోమ ఎక్కువగా ఇంటి పరిసరాల్లోని స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే పెరుగుతుందని తెలియజేస్తున్నారు.

చీఉజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.



సాధారణంగా భారీ బడ్జెట్‌లతో తీసిన సినిమాలు తరచుగా బాక్సాఫీస్ వద్ద విఫలమవుతాయి. దీనికి ఉదాహరణ ఇటీవల విడుదలైన 'టాక్సిక్' సినిమా తీవ్ర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమైంది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన ఈ మూవీ నిరాశపరిచింది. ఆకట్టుకునే కథాంశాలున్న తక్కువ బడ్జెట్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుంది. 5 చిత్రాలలో నటించి, రూ. 1000 కోట్లు వసూలు చేసిన నటి గురించి మీకు తెలుసా? ఆమె మరెవరో కాదు మమితా బైజు. ఆమె ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటున్నాయి. ఆమె నటించిన విడుదలైన చిత్రాలు అభిమానుల నుండి మంచి స్పందనను అందుకుంటున్నాయిమమితా బైజు 2017లో విడుదలైన 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో సినీ పరిశ్రమలో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె మలయాళంలో అనేక చిత్రాలలో నటించినప్పటికీ, 'ప్రేమలు' చిత్రమే ఆమెకు మలయాళం దాటి ఇతర భాషలలోనూ మంచి పేరు తెచ్చిపెట్టింది. 'రెబెల్' సినిమా మమితకు తమిళ చిత్రసీమలో ప్రవేశం కల్పించినప్పటికీ, 'డ్యూడ్' ఆమెకు అద్భుతమైన అరంగేట్రాన్ని అందించింది. ధనుష్ నటించిన 'కర' చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఆ సినిమా తర్వాత, ఆమె విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రంలో నటించింది. ఆ తర్వాత, మమిత బైజు 'విశ్వనాథ్ అండ్ సన్స్' , 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. బాక్సాఫీస్ వసూళ్ల పరంగా, మమిత నటించిన 'ప్రేమలు' రూ. 130 కోట్లు సంపాదించింది. 'డ్యూడ్' రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. విజయ్ నటించిన 'జననాయకన్' రూ. 300 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్లు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. నివిన్ పౌలీ నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' రూ. 300 కోట్లు వసూలు చేసి మలయాళంలో రికార్డు సృష్టించింది.దీంతో మమితా బైజు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన నటిగా గుర్తింపు పొందారు. ఆమె నటించిన చిత్రాలను అభిమానులు కనీస గ్యారెంటీగా ఆదరించారు. ఒక యువ నటిగా మమితా కేవలం మలయాళంలోనే కాకుండా తమిళంలో కూడా బిజీగా ఉండటం గమనార్హం.

## వరుసగా వెయ్యి కోట్ల కలెక్షన్స్..



## ఇంగ్లీష్ "రామాయణం"లో కీలక మార్పులు

భారతీయ సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న అద్భుత దృశ్యకావ్యం 'రామాయణం' నుంచి తాజా అప్ డేట్ వచ్చేసింది. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ ఇప్పటికే సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ఏకంగా 100 కోట్ల డిజిటల్ వ్యూస్ సాధించి ఆల్‌టైమ్ రికార్డులను బ్రేక్ చేసింది.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'రామాయణం' సినిమాను భారతీయ ఇంకా అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ఒక భారీ దృశ్యకావ్యంగా తెరకెక్కిస్తున్నారు. అయితే, అన్ని మార్కెట్లలోనూ ఈ చిత్రం ఒకేలా ఉండదని తెలుస్తోంది. 'రామాయణం' ఇంగ్లీష్ వెర్షన్ నిడివి, హిందీ వెర్షన్‌తో పోలిస్తే దాదాపు 30 నిమిషాలు తక్కువగా ఉంటుంది. హిందీ వెర్షన్‌తో పోలిస్తే అంతర్జాతీయ వెర్షన్ నిడివి 30 నిమిషాలు తక్కువగా ఉండనుంది. అలాగే, గ్లోబల్ ఆడియెన్స్ కోసం 'రామాయణం'లో కీలక మార్పులు చేస్తున్నారు! గ్లోబల్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని పాటలను పూర్తిగా తొలగించారు.అంతర్జాతీయ వెర్షన్ నిడివిని మరింత కుదించి, విదేశీ థియేటర్ ప్రేక్షకులకు తగినట్లుగా సినిమాలోని కొన్ని భాగాలను ట్రిమ్ చేయనున్నారు. దాంతో భారతీయ భాషల వెర్షన్ల కంటే పూర్తిగా భిన్నంగా ఉండనుంది. ప్రపంచ థియేటర్ ప్రేక్షకులకు మరింత దగ్గరైన ఫార్మాట్‌లో సినిమాను వారి ముందుకు తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాను అంతర్జాతీయ మార్కెట్ల కోసం ప్రత్యేకంగా లోకలైజ్ చేస్తున్నారు. కేవలం సాధారణ డబ్బింగ్‌పై ఆధారపడకుండా, నటీనటుల హావభావాలు చెక్కుచెదరకుండా టెక్నాలజీని ఉపయోగించి ఇంగ్లీష్, స్పానిష్, జపనీస్ భాషల్లోకి అనువదిస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు. హిందీ సినిమాను కేవలం ఇంగ్లీషులోకి డబ్బింగ్ చేసి వదలకుండా, ప్రపంచ ఆడియెన్స్ కు తగినట్లుగా గ్లోబల్ వెర్షన్‌ను తీర్చిదిద్దుతున్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. మొదటి భాగం 2026 నవంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు





## వరంగల్ ఎయిర్ పోర్టుకు పేర్లు చెప్పిన సందీప్ రెడ్డి వంగా..

వరంగల్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయడం అనేది ఆ ప్రాంత వాసుల దశాబ్దాల కల. అయితే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ఎయిర్ పోర్టుకు ఏ పేరు పెట్టాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా పలు సూచనలు కోరారు. ఈ క్రమంలోనే తాజాగా తమ దశాబ్దల కల నెరవేరిన సందర్భంగా వరంగల్ ప్రాంతానికి చెందిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సొంత పట్టణానికి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సందీప్ రెడ్డి రెండు పేర్లను సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రుద్రమ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (=xూా), కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (ఖxూా) వంటి చారిత్రక పేర్లను సూచిస్తూ సందీప్ రెడ్డి వంగా వరుస ట్వీట్స్ చేశారు.ఆయన సూచనకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి 'దట్స్ ది స్పిరిట్..' అంటూ ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. సీఎం స్పందన పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ తను ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందిస్తున్న "స్పిరిట్" సినిమాలో దట్స్ ది స్పిరిట్ అనే డైలాగ్ ను రాశానని, అదే మాట సీఎం రేవంత్ రెడ్డి గారి దగ్గర నుంచి రావడం ఆనందంగా ఉందని సందీప్ రెడ్డి వంగా పేర్కొన్నారు. సందీప్ రెడ్డి వంగా, సీఎం రేవంత్ రెడ్డి మధ్య సోషల్ మీడియా ద్వారా జరిగిన ఈ సంభాషణ నెటిజన్స్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది.

దీప్ రెడ్డి సినిమాల విషయానికి వస్తే.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూపొందిస్తున్న లేటేస్ట్ మూవీ స్పిరిట్. భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్న ఈ మూవీలో త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తుంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.

## నాని పాత్రకు జడలు పెట్టడానికి కారణం అదే





న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.శ్రీకాంత్ గారు.. ఈ కథకు స్ఫూర్తి ఏమిటి?-ఈ కథకు నిజ జీవిత సంఘటన, కొన్ని పాత్రలు, అలాగే ఫిక్షన్.. ఈ మూడు ఉన్నాయి.-మా అమ్మగారు ఆడపిల్ల పుడితే బాగుంటుందని భావించారు. కానీ పుట్టలేదు. నాకే జడలు వేసి, గౌన్ వేసి పెంచారు. నా రెండో క్లాస్ వరకు నాకు జడలు ఉండేవి. జడలు అక్కడి నుంచి తీసుకున్నాను. దీని వెనుక కూడా చాలా ఎమోషన్ ఉంటుంది.-- ఇందులో ఉండే రెవల్యూషన్, ఆ పాత్రలను నేను పుట్టి పెరిగిన గోదావరిఖని ప్రాంతం నుంచి స్ఫూర్తి పొందినవి. ఆదిలాబాద్, గోదావరిఖని ప్రాంతాల మధ్యలో జరిగిన సంఘటనలు తీసుకున్నాను. నేను సికింద్రాబాద్ రైల్వే క్వార్టర్స్‌లో ఉన్నాను. ఆ పక్కన ఉండే బస్తీలో జరిగే కథలాగా డిజైన్ చేశాను. మా ఊర్లో నేను చూసిన సంఘటనలన్నీ మళ్లీ ఇక్కడ నాకు కనెక్ట్ అయ్యాయి.-'దసరా'ని ఒక మంచి డ్రామాగా చేయాలనేది నా ఉద్దేశం. కాకపోతే ప్రమోషనల్ కంటెంట్ చూసి అదొక 'కేజీఎఫ్'లా చాలా మాస్‌గా ఉంటుందని అనుకున్నారు. థియేటర్‌లోకి వెళ్లి చూసిన తర్వాత ప్యూర్ డ్రామా ఉంది. ఆ విషయంలో కొంచెం డిసప్పాయింట్ అయ్యారని నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. కాకపోతే రెండు రోజుల తర్వాత దానికి ట్యూన్ అయిపోయారు. సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యింది. రికార్డ్స్ వచ్చాయి.-కాకపోతే అప్పుడు ఆడియన్స్ కోరుకునేది తీస్తే అది కమర్షియల్‌గా హై ఫీల్ అవుతారు కదా అని అనిపించి, అలా నాని గారి దగ్గరికి వెళ్లి ఈ ఆలోచన చెప్పాను. ఆడియన్స్ కోరుకునేది ఇవ్వాలని ఉద్దేశంతో ఇప్పుడు 'ప్యారడైజ్' తీసుకొస్తున్నాం.



## నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా

టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్

## ఆ హీరోయిన్ నాకు నటనలో పోటీగా ఉండేది.. ఆమెలో ఫైర్ ఉంటుంది.. హీరో శ్రీకాంత్



టాలీవుడ్ హీరో శ్రీకాంత్ మేక తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రేమకు నిర్వచనం అడిగినప్పుడు, ఆయన ఒకరికొకరు అండర్‌స్టాండింగ్, నమ్మకమే ముఖ్యమని చెప్పారు. తన భార్య ఊహతో ప్రేమ వివాహం గురించి మాట్లాడుతూ, ఆమె అందం, హీరోయిన్ హోదా, సంపద వంటి వాటికి ఆకర్షితుడిని కాలేదని స్పష్టం చేశారు. కట్నం లేదా ఆస్తుల గురించి తాను ఆలోచించలేదని, తన భార్య మెంటాలిటీ, సాఫ్ట్ నేచర్ నచ్చే తాను ఆమెను ప్రేమించానని అన్నారు. ఊహతో కలిసి నాలుగు సినిమాల్లో నటించడం వల్ల ఆమెను మరింత దగ్గరగా అర్థం చేసుకోగలిగానని తెలిపారు. శ్రీకాంత్ తన వంటల సరదాల గురించి కూడా ముచ్చటించారు. ఇంట్లో వంటగదిలోకి వెళ్లడం అరుదుగా ఉన్నప్పటికీ, స్నేహితులతో కలిసి కర్ణాటకలోని తన స్వస్థలం గంగావతిలో ఉన్న ఇంట్లో వంట కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అప్పుడప్పుడు తన భార్య ఊహకు ఫోన్ చేసి పప్పుచారు, చికెన్ వంటి వంటకాల రెసిపీలు అడిగి చేసుకుంటానని వెల్లడించారు. వంటలో చేసిన ఒక విఫల ప్రయోగాన్ని గుర్తు చేసుకుంటూ, చికెన్‌లో వైన్ బదులు బకాడీ రమ్ వేయడం వల్ల వంట పాడుచేసుకున్నానని నవ్వుతూ చెప్పారు. ఆ వంట కంపు కంపుగా మారి, ఇంటి నిండా ఆ వాసన వచ్చేసిందని, అదొక చేదు అనుభవమని పేర్కొన్నారు.తనకు ఇష్టమైన దర్శకుల గురించి మాట్లాడుతూ, కె. రాఘవేంద్ర రావు, ఈ.వి.వి., ఎస్.వి. కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, విశ్వనాథ్ వంటి దిగ్గజ దర్శకుల పేర్లను ప్రస్తావించారు. వీరందరూ ఇష్టమే అయినా,

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com